RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :156 ‖ హైదరాబాద్ ‖ బుధవారం,జూలై 16, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



# దూకుడు పెంచిన బీజేపీ

- స్థానిక సంస్థల ఎన్నికలపై వర్క్ షాపు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలిచేలా వ్యూహ రచన
- ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే, ముగ్గురు ప్రధాన కార్యదర్శులతో కమిటీ ప్రకటించే అవకాశం

హైదరాబాద్:

స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ దూకుడ పెంచింది. ఈ మేరకు ఘట్‌కేసర్ సమీపంలోని పీపీఆర్ కన్వెన్షన్‌లో వర్క్ షాపు నిర్వహించింది. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన రాంచందర్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ బన్సల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వర్క్‌షాపుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, పదాధికారులు, జిల్లా అధ్యక్షులు హాజరయ్యారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలిచేలా వ్యూహ రచన చేస్తున్నారు. ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్యే, ముగ్గురు ప్రధాన కార్యదర్శులతో కమిటీ ప్రకటించే అవకాశం ఉంది.



## ఏదో ఒకటి చేయాల్సిందే

- సోషల్ మీడియా అభ్యంతరకర పోస్టులపై సుప్రీం
- సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోంది
- యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారు

## ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

- దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయి
- కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని
- ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయి
- ఐకార్ బయోలజిక్స్‌కొత్త యూనిట్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిశంకుస్థాపన



హైదరాబాద్

ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం) ఐకార్ బయోలజిక్స్‌కొత్త యూనిట్‌కి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ - మిగతా3లో



## సీఎంల భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదు

- కేంద్రానికి తెలంగాణ లేఖ.. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం
- కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం
- బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవు
- చట్టాలు, ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తవన
- గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితం
- ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుంది



## ఆమెది ఆత్మహత్య కాదు.. భాజపా వ్యవస్థ చేసిన హత్య

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విఫలమైంది
- 'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుక వినిపించింది

## తెలంగాణకు కేంద్రం అన్యాయం చేయదు



- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్
- రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలి
- బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలి
- బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయి
- రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదు

కరీంనగర్

తెలంగాణకు కేంద్రప్రభుత్వం అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. ఇవాళ(మంగళవారం) కరీంనర్‌లో - మిగతా3లో



## భూమిపైకి శుభాంశు శుక్లా

- అంతరిక్షంలో భారత కీర్తిపతాకను సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయునిగా చెరిగిపోని రికార్డును తన పేరిట లిఖించుకున్న శుభాంశు..
- వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించేందుకు స్పేస్ ఎక్స్ అధికారులు ఏర్పాట్లు
- ఐఎస్ఎస్‌లోని ఏడుగురు సహచర వ్యోమగాములు శుభాంశు బృందానికి ఘనంగా వీడ్కోలు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు షాక్



- రోహిత్ వేముల ఆత్మహత్మపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు
- బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- క్షమాపణలు చెప్పని పక్షంలో క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. 25 లక్షలకు పరువు నష్ట దావా వేస్తానని హెచ్చరిక

హైదరాబాద్

తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు షాక్ తగిలింది. రోహిత్ వేముల ఆత్మహత్మపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గానూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు లీగల్ నోటీసులు పంపించారు. బేషరతుగా మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.క్షమాపణలు చెప్పని - మిగతా3లో



## వారి ఆదేశాలతోనే ఉగ్రదాడి..

- 'పహల్గామ్'పై సంచలన నివేదిక
- పాకిస్తాన్‌కు చెందిన రాజకీయ నేతలు, సైనిక అధికారుల ఆదేశాల మేరకే జరిగింది
- పాక్ ఐఎస్ఐ, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ)చేసిన కుట్ర

# సంపాదకీయం

## కార్పొరేట్ల యుద్ధ లాభాలు

ఏడాదిన్నరకు పైగానే గాజాపై ఇజ్రాయిల్ విరుచుకుపడుతున్నది. ఇప్పటివరకు 85 వేల టన్నుల బాంబులతో ఆ ప్రాంతాన్ని శిథిలాల కుప్పగా మార్చింది. 18 నెలల కాలంలో గాజాపై ఇజ్రాయిల్ జారవిడిచిన బాంబులు హిరోషిమాపై వేసిన అణుబాంబు శక్తి కంటే ఆరు రెట్లు ఎక్కువ. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 56 వేల మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని గాజా హెల్త్ మినిస్ట్రీ ప్రకటించింది. లక్షలాది మందికి క్షతగాత్రులయ్యారు. గాజా జనాభాలో సగం మంది నిర్వాసితులయ్యారు. వెస్ట్ బ్యాంక్‌లో కూడా వెయ్యి మంది పాలస్తీనియన్లు మరణించారు. అక్రమ సెటిల్ మెంట్ కార్యకలాపాలు, హింస పెరిగాయి. ఈ చర్యలను ఇప్పటికే ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ (ఐసీజే) ఆక్షేపించింది. దీన్ని జెనోసైడ్‌గా నిర్ధారించేందుకు అన్ని ఆధారాలున్నాయని చెప్పింది. అయితే ఈ మరణ మృదంగానికి, యుద్ధం దీర్ఘకాలం కొనసాగడానికి కారణాలను చెబుతూ 'ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్' పేరిట యూఎన్ స్పెషల్ రిపోర్టర్ ఫ్రాన్సెస్కా అల్బనీస్ యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు నివేదిక సమర్పించింది. లాభాల కోసం కార్పొరేట్ కంపెనీలు చేసే దురాగతాలను మరోసారి ప్రపంచానికి తెలియజేసింది. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబీఎం వంటి ప్రసిద్ధ కంపెనీలు తమ ప్రయోజనాల కోసం గాజాలో జెనోసైడ్ కొనసాగేలా మద్దతుగా నిలుస్తున్నాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ సంస్థలు జెనోసైడ్, ఆక్యుపేషన్‌లో పాల్గొంటూ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంది. గాజా సంఘర్షణలో 48కి పైగా కార్పొరేట్ సంస్థలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొంటున్నట్లు 'ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్' నివేదిక తెలిపింది. ఇందులో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబీఎం, పాలంటిర్ టెక్నాలజీస్, లాక్‌హీడ్ మార్టిన్, ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయిల్ ఏరోస్పేస్ ఇండిస్టీస్ వంటి సంస్థలు ఉండడం గమనార్హం. ఈ నివేదిక ప్రకారం 2023 నుంచి టెల్ అవీవ్ స్టాక్ ఎక్స్‌చేంజ్ 213 శాతం పెరిగి, 225.7 బిలియన్ డాలర్ల మార్కెట్ లాభాలను సాధించింది. క్లౌడ్ కంప్యూటింగ్, ఏఐకు డిమాండ్ పెరగడంతో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు లాభాలు పొందుతున్నాయి. 2023 నుండి ఇజ్రాయిల్ సైనిక వ్యయం 65శాతం పెరిగి 46.5 బిలియన్ డాలర్లకు చేరడంతో ఆయుధ సంస్థలు సైతం లాభాల్లో నడుస్తున్నాయి. ఇజ్రాయిల్ సైన్యం గాజాలో నిఘా, టార్గెటింగ్ కోసం మైక్రోసాఫ్ట్ అజూర్ క్లౌడ్ సేవలను వినియోగిస్తున్నది. 2023 అక్టోబర్ నుండి 2024 మార్చి వరకు, అజూర్ ఏఐ సేవల వినియోగం 64 రెట్లు, స్టోరేజ్ సేవలు 60 శాతం పెరిగినట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తున్నది. దీంతో 2025 మొదటి త్రైమాసికంలో మైక్రోసాఫ్ట్ 70 బిలియన్ డాలర్ల ఆదాయంతో 18 శాతం లాభాల పెరుగుదలను నమోదు చేసిందని ఫ్రాన్సెస్కా అల్బనీస్ నివేదిక పేర్కొంది. ఇజ్రాయిల్ ప్రభుత్వానికి క్లౌడ్ సేవలు అందిస్తున్న గూగుల్ క్లౌడ్ 2024 చివరి త్రైమాసికంలో 12 బిలియన్ డాలర్ల ఆదాయంతో 30 శాతం పెరుగుదలను,

అమెజాన్ వెబ్ సర్వీసెస్ 28 బిలియన్ డాలర్ల ఆదాయంతో 19 శాతం పెరుగుదలను సాధించాయని నివేదికలో పొందుపరిచింది. పాలంటీర్ టెక్నాలజీస్, ఐబీఎం వంటి కంపెనీలు సైతం వివిధ సేవలు అందిస్తూ లాభాలను ఆర్జిస్తున్నట్లు తెలుస్తున్నది. ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండిస్టీస్ యుద్ధం కోసం ఇజ్రాయిల్‌కు డ్రోన్లు, ఆయుధాలను సరఫరా చేస్తూ గణనీయమైన లాభాలు ఆర్జిస్తున్నాయి. యుద్ధం ప్రారంభమైన తర్వాత ఎల్బిట్ సిస్టమ్స్ లాభాలు 18.7 శాతం పెరిగాయి. ఎఫ్-35 ఫైటర్ జెట్లను సరఫరా చేసే లాక్‌హీడ్ మార్టిన్ సైతం లాభాల్లో ఉన్నది. గాజా, వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్ ఇళ్లు, మసీదులు, ఇతర మౌలిక సదుపాయాలను కూల్చి వేయడానికి క్యాటర్ పిల్లర్, వోల్వో వంటి కంపెనీలు భారీ యంత్రాలను సరఫరా చేస్తున్నాయి. బ్లాక్‌రాక్, వాన్‌గార్డ్ వంటి సంస్థలు.. మైక్రోసాఫ్ట్, అమెజాన్, పాలంటిర్, లాక్‌హీడ్ మార్టిన్‌లలో పెట్టుబడులు పెడుతూ ఈ విధ్వంసంలో పరోక్షంగా పాల్గొంటు న్నాయి. ఈ నివేదికను ఇజ్రాయిల్, అమెరికా తిరస్కరించాయి. ఫ్రాన్సెస్కా అల్బనీస్‌ను తొలగించాలని యూఎస్ సెక్రెటరీ జనరల్‌ను కోరాయి. అయితే ఇజ్రాయిల్‌తో వ్యాపార సంబంధాలను నిలిపి వేయాలని కార్పొరేట్ కంపెనీలకు ఫ్రాన్సెస్కా అల్బనీస్ సూచించారు. బీడీఎస్ (బైకాట్, డివెస్ట్ మెంట్, శాంక్షన్స్) ద్వారా ఒత్తిడి తెచ్చేందుకు ఆయా కార్పొరేట్ కంపెనీల ఉత్పత్తులను బహిష్కరిం చాలని ఆమె పిలుపునిచ్చారు.

# పాముకాటు పట్ల అవగాహన అవసరం

పాములు క్రెటేషియస్ కాలం అనగా 150 మిలియన్ సంవత్సరాల పూర్వం బల్లుల నుండి పరిణామం చెందినట్లు భావిస్తారు. సర్పాలకు సంబంధించిన విజ్ఞానాన్ని 'సర్పెంటాలజీ' లేదా 'ఒఫియాలజీ' అంటారు. ప్రతి సంవత్సరం జూలై 16న ప్రపంచ పాముల దినోత్సవం జరుపుకుంటారు. భారత దేశంలో, హిందువులు పాముల్ని నాగ దేవతలుగా పుజిస్తారు. పాములు లేదా సర్పాలు పొడవుగా, పొలుసులు కలిగి, కాళ్లులేని, భూచరాలైన సరీసృపాలు. ఇంతవరకు పాములలో 2,900 జాతులను గుర్తించారు. ఇవి అంటార్కిటికాలో మినహా ప్రపంచ మంతటా విస్తరించి ఉన్నాయి. ఇందులో చాలా వరకు విషపూరితం కావు. మొత్తం ఇరవై కుటుంబాలలో మూడింటికి చెందినవి మాత్రమే హానికరమైనవి. పాములకు చెవులు ఉ ండవు. భారతదేశంలో అనేక రకాల పాములు ఉన్నా వాటిలో విషపూరిత మయినవి కొన్ని మాత్రమే. ముఖ్యంగా నాగుపాము, రక్త పింజరి, కట్లపాము, రాచనాగులలో విషం ఎక్కువగా ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా 'ప్రతి సంవత్సరం 50 లక్షల మంది పాము కాటుకు గురవుతున్నారు. భారత దేశంలో ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది పాటుకాటుకు గురవుతున్నారు. 50వేల మంది మనుషులు పాము కాటు మూలంగా చనిపోతున్నారని అంచనా. ప్రపంచంలో ఒక్క ఐర్లాండ్ దేశంలో మాత్రమే పాములు లేవు. మిగిలిన అన్ని ప్రాంతాల్లో 3 వేల జాతుల పాములున్నాయి. మన దేశంలో ఉన్న 250 జాతులలో 52 విష సర్పాలు. అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వంటి దేశాల్లో పాము కాటు మరణాలు పదుల సంఖ్యల్లో ఉంటున్నాయి. అతి పొడవైన పాము...అనకొండ, దక్షిణ అమెరికాలోని అనకొండ పొడవు రమారమి 5.5 మీటర్లు. (18 అడుగులు). అతి చిన్న పాము త్రెడ్ పాము...పొడవు 11 సె.మీ. (4.4 అంగుళాలు). వెస్ట్ ఇండీస్ లో కనబడుతుంది. అతి పొడుగాటి కోరలు గల పాము గబూన్ వైపర్... వీటి కోరలు 5 సె.మీ. (2 అంగుళాలు) కంటే ఎక్కువ. అత్యధిక వేగంతో ప్రాకే పాము... ఇది గంటకు 19 కి.మీ. (12 మైళు ్ళ) వేగంతో ప్రయాణిస్తుంది. పాములు పూర్తిగా మాంసాహారులు. ఈ పరభక్షకాలు ఎక్కువగా బల్లులు, చిన్న పాములు, జంతువులు, పక్షులు, గుడ్లు, చేపలు, కీటకాలు భుజిస్తాయి. కొన్ని దేశాలలో పాముల్ని ఆహారంగా తింటారు. పాము కాటు వేయటం ద్వారా తన కోరలతో ఏర్పరచిన గాయాన్ని పాముకాటు అంటారు. పాముకాటు విషపూరిత మైనది. అయితే పాము జాతుల యొక్క అధిక భాగం విషపూరితం కానివి ఉన్నాయి.




సాధారణంగా ఇవి విషంతో కంటే అదుముట ద్వారా వేటాడిన ఆహారాన్ని చంపుతాయి, విష పూరిత పాములు అంటార్కిటికా మినహా ప్రతి ఖండంలోను కనబడతాయి. పాములు తరచుగా వేట పద్ధతిగా వాటి ఆహారాన్ని కరుస్తాయి, కానీ ఇతర ప్రాణుల నుంచి రక్షించుకునేందుకు తమను వేటాడే వాటిని కూడా కరుస్తాయి. అన్ని పాముకాట్ల యొక్క అత్యంత సాధారణ లక్షణాలు అధిక భయం, కలవరం, మానసిక అస్థిరత్వం, ఈ లక్షణాలు వికారం, వాంతులు, అతిసారం, తల తిరుగుట, మూర్ఛ, గుండె వేగంగా కొట్టుకోవడం, చల్లని, తడి గల చర్మం వంటి వాటికి కారణం కావచ్చు. పాము కాటుకు గురైన రోగికి ముందు ధైర్యం చెప్పాలి. విషసర్పం కాటుకు గురైనప్పుడు నోటివెంట నురుగు, చూపు రెండు దృశ్యాలు కనిపించడం, తలనొప్పి, తల తిరుగుడు వం టి లక్షణాలు కనిపిస్తాయి.

వీటిని ప్రి పెరాల్టిక్, పెరాల్టిక్ లక్షణాలుగా విభజిస్తారు. ఈ లక్షణాలు కనిపిస్తే రోగికి యాంటీ వెనమ్ డోసు ఇవ్వాలి. చాలా ప్రాంతాల్లో పాము కాటు విషానికి సరైన విరుగుడు చికిత్స అందుబాటులో లేకే బాధితులు పెరుగుతున్నారు. వ్యక్తిని ప్రశాంతంగా ఉంచాలి. తీవ్రమైన ఒత్తిడి చర్యల వలన రక్త ప్రవాహం పెరుగుతుంది, వ్యక్తి దెబ్బతినే ప్రమాదం ఉంది. గాయపడిన వ్యక్తి భయాందోళనలకు, కలవర పాటుకు గురి కాకుండా సానుకూలంగా ధైర్యం చెప్పాలి. రవాణా ఏర్పాట్ల కోసం, సమీపం లోని ఆసుపత్రి అత్యవసర గది కోసం "కాల్ ఫర్ హెల్ప్"కు ఫోన్ చేయాలి. సాధారణంగా అన్ని ప్రాంతాల ఆసుపత్రులలో తరచుగా పాము విషానికి విరుగుడు మందు ఉంటుంది. గుండె, శరీరం యొక్క ఇతర అవయవాలకు పాముకాటుకు గురైన అంగం నుండి రక్త సరఫరాను తగ్గించేందుకు పాముకాటుకు గురైన అవయవము గుండె స్థాయికి క్రింద ప్రయోజనాత్మక స్థానంలో ఉంచేందుకు కచ్చితంగా ప్రయత్నించాలి. అమెరికన్ మెడికల్ అసోసియేషన్, అమెరికన్ రెడ్ క్రాస్ సహా అనేక సంస్థలు పాముకాటును సబ్బు, నీటితో శుభ్రం చేయ వచ్చునని సిఫార్సు చేశాయి. పాముకాటుకు గురైన వ్యక్తికి తినేందుకు లేదా తాగేందుకు ఏమీ ఇవ్వకూడదు. ముఖ్యంగా వినిమయ మద్యం ముఖ్యమైనది. ఇది ఉద్రేకాన్ని పెంచి విషాన్ని రక్తనాళాలలో వేగంగా కలిసేలా చేస్తుంది. ప్రత్యేకంగా వైద్యుని ఆధ్వర్యంలో మినహా ఉత్ప్రేరకాలు లేదా నొప్పి మందులు ఇవ్వకూడదు. కాటుకు గురైన అవయవమును బిగుతుగా చేసి వాపుకు గురి చేయగల వస్తువులను లేదా దుస్తులను తొలగించాలి (వలయాలు, కంకణాలు, గడియారాలు, పాదరక్షలు, మొదలైనవి). సాధ్యమైనంత వరకు వ్యక్తిని మాట్లాడకుండా నిశ్శబ్దంగా ప్రశాంతంగా ఉంచండి. కరచిన చోట కోయ కూడదు. పాము కరచిన చోట ఉ న్న గాయంపై ఒక సిరంజిని ఉంచి వాక్యూం పద్ధతి ద్వారా ఆ గాయం నుంచి రక్తాన్ని పీల్చేలా చేసి విషాన్ని తొలగించు కోవాలి.. పాము కరచిన వెంటనే సిరంజి ద్వారా విషాన్ని తొలగించి నట్లయితే గండం గట్టేక్కినట్లే.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# అల్బనీస్‌పై ఆంక్షలు అహంకారపూరితం

పాలస్తీనా భూభాగాల్లో మానవ హక్కుల ఉల్లంఘనలను దర్యాప్తు చేయడానికి ఐక్యరాజ్యసమితి నియమించిన ప్రత్యేక రిపోర్టర్, స్వతంత్ర నిపుణురాలు ఫ్రాన్సెస్కా అల్బనీస్‌పై అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో ప్రెసిడెన్షియల్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం ఆంక్షలు విధించడం అప్రజాస్వామికం. యునైటెడ్ స్టేట్స్, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా రాజకీయ, ఆర్థిక యుద్ధప్రచారం నిర్వహిస్తున్నారన్న నెపంతో ఆమెపై ఆంక్షలు విధించడం ఏ రకంగానూ సమంజసం కాదు. ప్రజాస్వామ్యం గురించి అనునిత్యం నీతులు వల్లించే అమెరికా సాక్ష్యాత్తు ఐక్యరాజ్యసమితి స్వతంత్ర నిపుణురాలిపై ఈ రకంగా ఆంక్షలు విధించి విషమ పరిస్థితులకు గురిచేయడం కడు గర్హనీయం. ఒక రకంగా అంతర్జాతీయ సంస్థల ఉ ద్దేశాలను, లక్ష్యాలను అమెరికా ధ్వంసంచేస్తూ అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తూనే ఉంది అని చెప్పవచ్చు. ఐక్యరాజ్యసమితి కౌన్సిల్‌లోని దేశాలు ఆయుధ నిషేధం విధించాలని, ఇజ్రాయెల్‌తో వాణిజ్య, ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని ఫ్రాన్సెస్కా అల్బనీస్ పిలుపునిచ్చారు. గాజా లో ఇజ్రాయెల్ ప్రవర్తనను జాతి నిర్మూలన చర్యలు, అంతర్జాతీయ చట్ట ఉల్లంఘనలుగా ఆమె అభివర్ణించారు. వృత్తి ఆర్థిక వ్యవస్థ నుండి జాతి విధ్వంసం వరకు అంటూ ఫ్రాన్సెస్కా అల్బనీస్ నివేదికను ప్రచురించారు. 'ఆయుధ తయారీదారుల నుండి ఆర్థిక సంస్థల వరకు 48 మంది కార్పొరేట్ వ్యక్తులను ఇజ్రాయెల్ ప్రభుత్వంతో వారి సహకారం ఆధారంగా లాభాన్ని ఆర్జించారు' అని ఆమె నివేదికలో ఆరోపించారు. దీనిని సహించని అమెరికా అన్యాయంగా ఆమెపై ఆంక్షలు విధించి తన దమననీతిని బట్టబయలు చేసుకోవడం విడ్డూరంగా ఉంది. ఐక్యరాజ్యసమితి వ్యవస్థలో ఫ్రాన్సెస్కా అల్బనీస్‌ని పదవినుండి తొలగించాలని లక్ష్యంగా పెట్టుకున్న అమెరికా ఒత్తిడి ప్రచారం చిట్టచివరికి విఫలమైన తర్వాత ఈ రకమైన ఆంక్షలు ముందుకువచ్చాయ ని స్పష్టంగా అర్థమవుతుంది. ఆమెపై ఇలా అన్యాయంగా ఆంక్షలు విధించడం అంతర్జాతీయ మానవ హక్కుల వ్యవస్థను మరింతగా బలహీనపరుస్తుంది. స్పెషల్ రిపోర్టర్లపై ఈ రకమైన ఏకపక్ష ఆంక్షలను అమెరికా విధించడం ఏమాత్రం సమంజసం కాదు. ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఇప్పుడు ఆస్తుల ఫ్రీజింగ్, ప్రయాణ ఆంక్షలను ఎదుర్కొనడం బాధాకరం. 'ఈ ఆంక్షలు నన్ను తిరగకుండా నిరోధించవచ్చు. సాధారణంగా నాతో నిమగ్నమయ్యే వ్యక్తులపై ఈ ఆంక్షలు ప్రభావాన్ని చూపిస్తాయి. అమెరికా నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవ హక్కుల పరిరక్షకులకు ప్రమాదకరమైన సంకేతంగా నిలిచింది' అని ఫ్రాన్సెస్కా అల్బనీస్ పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. అమెరికా తనపై ఆంక్షలు విధించడాన్ని ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఖండించి ఈ ఆంక్షల చర్యను 'అపరాధ భావన'గా అభివర్ణించారు. 'శక్తివంతులు శక్తి లేని వారి కోసం మాట్లాడే వారిని శిక్షించడం బలానికి సంకేతం కాదు. అది అపరాధానికి సంకేతం. తనపై అమెరికా విధించిన ఆంక్షలను మాఫియా తరహా బెదిరింపులను తలపిస్తున్నాయి. విమర్శకులను శిక్షించే ప్రయత్నంలో భాగంగానే అమెరికా ఈ తరహా ఆంక్షలు విధిస్తూనే ఉంది అని అవగతం అవుతుంది. ప్రపంచ సమస్యలపై నివేదించడానికి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి నియమించిన నిపుణులలో ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఒకరుగా ఉన్నారు. మానవ హక్కుల మండలి ప్రత్యేక విధానాలు అని పిలువబడే దాని కింద ప్రత్యేక రిపోర్టర్లను నియమిస్తారు. కౌన్సిల్ ఆదేశాన్ని నెరవేర్చడంలో స్పెషల్ రిపోర్టర్లు ఒక ముఖ్యమైన పాత్రని పోషిస్తున్నారు. వారు ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల సమస్యలను పర్యవేక్షించడానికి, నివేదించడానికి నియమించబడిన స్వతంత్ర నిపుణులుగా కొనసాగుతారు. వారు జెనీవాలోని కౌన్సిల్‌కు, అలాగే న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి క్రమం తప్పకుండా నివేదిస్తారు. ఈ నిపుణులు వారి వ్యక్తిగత హోదాలో పనిచేస్తారు. ఫ్రాన్సెస్కా అల్బనీస్ ఒక అంతర్జాతీయ మానవ హక్కుల న్యాయవాది. ఆమె జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది స్టడీ ఆఫ్ ఇంటర్నేషనల్ మైగ్రేషన్‌లో అనుబంధ స్కాలర్, మధ్యప్రాచ్యంలో నిపుణురాలు. ఆమె ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో మానవ హక్కులపై ఐక్యరాజ్యసమితి ప్రత్యేక నిపుణురాలుగా కొనసాగుతున్నారు. 2023 అక్టోబర్‌లో గాజాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఆమె ఇజ్రాయెల్ యుద్ధ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ శాంతికోసం కృషి చేస్తూనే ఉ న్నారు. గాజా ప్రాంతంలో పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ నిరాటకంగా కొనసాగిస్తున్న యుద్ధాన్ని 'జాతిహత్య'గా ఫ్రాన్సెస్కా అల్బనీస్ అభివర్ణించారు. ఇజ్రాయెల్ నిరాటకంగా కొనసాగిస్తున్న యుద్ధోన్మాదాన్ని 'ఆధునిక చరిత్రలో అత్యంత క్రూరమైన మారణహోమాలలో ఒకటి' అని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిని ఉద్దేశించి ఆమె పేర్కొనడం గమనార్హం. అంతర్జాతీయ సంస్థలు నియమించిన వ్యక్తులపై దాడులు, ఆంక్షలు, బెదిరింపులను నియంత్రించాల్సిన అవసరం తప్పకుండా ఉంది. శాంతి కోసం కృషి చేస్తున్న ఫ్రాన్సెస్కా అల్బనీస్‌పై ఆంక్షలు విధించడం పట్ల ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అవుతూనే ఉంది. ఆంక్షలు ప్రమాదకరమైన ప్రమాణాలను నెలకొల్పుతాయని ఐక్యరాజ్య సమితి నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రత్యేక రిపోర్టర్, స్వతంత్ర నిపుణురాలు ఫ్రాన్సిస్కా అల్బనీస్‌పై అమెరికా ఆంక్షలను వెనక్కి తీసుకోవాలని ఐక్యరాజ్యసమితిసహా అనేక సంస్థలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి.

అంతిమంగా ఫ్రాన్సిస్కా అల్బనీస్‌పై తక్షణమే ఆంక్షలను ఎత్తివేయాల్సిన అవసరం తప్పకుండా ఉంది. ఈ దిశగా ప్రగతిశీల ప్రజాస్వామ్యశక్తులు ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

# భవిష్యత్తు తరాలను శాసించనున్న కృత్రిమ మేధ


డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఒక ఎలక్ట్రానిక్ ఉపకరణం మానవున్ని అనుకరించడం, నేర్చుకోవడం, నిర్ణయాలను తీసుకోవడం లాంటి విధులను నిర్వహించడాన్ని "కృత్రిమ మేధ (ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్స్ లేదా ఏఐ)" చెప్పవచ్చు. నేడు ఏఐ రంగం ఒక టెక్నాలజీ అభివృద్ధే కాదని, రానున్న తరాలకు అది ఓ విప్లవంగా మానవ జీవితాలను ప్రభావితం చేయనుందని తెలుసుకోవాలి. గత కొన్ని దశాబ్దాలుగా ఏఐ ప్రారంభ స్థాయి నుంచి నేడు భాషలను తర్జుమా చేయడం, ముఖాలను గుర్తించడం, వేసి ముద్రలకు పసిగట్టడం, వాహనాలను ఆటోమెటిక్‌గా నడపడం, రోగాలను నిర్ధారణ చేయడం, చికిత్సతో పాటు రోబోటిక్ సర్జరీలు చేయడం లాంటి పనులను చేసే స్థాయికి అభివృద్ధి చెందింది. 2021లో ఏఐ ప్రాధాన్యాన్ని గుర్తించిన ఏ. ఐ. హార్ట్ అను శాస్త్రజ్ఞుడు ప్రతి ఏట 16 జూలై రోజున "ఏఐ ప్రశంస దినోత్సవం" నిర్వహించికోవాలని ప్రపంచ మానవాళికా సందేశం ఇవ్వడంతో అది ఒక సాంప్రదాయంగా ప్రపంచ దేశాలు జరుపుకోవడం కొనసాగుతున్నది. మానవాళి జీవనశైలిలా ఏఐ ఒక విడదీయరాని సంబంధాన్ని ఏర్పరుచుకున్నది. నేడు వైద్యరంగంలో వ్యాధి నిర్ధారణ, చికిత్స, సర్జరీ లాంటి ప్రయోజనాలను కలిగి ఉన్నది. రవాణా రంగంలో ట్రాఫిక్ నియంత్రణ, ఆటోమెటిక్ వాహనాల రూపకల్పన లాంటివని జరుగుతున్నాయి. విద్యారంగంలో నూతన ఆకర్షణీయ బోధనా పద్ధతులు, ట్యూటర్ విధులను ఏఐ సుసాధ్యం చేస్తున్నది. వినియోగదారుల సేవల్లో చాట్‌బూట్, వర్చువల్ ఏజెంట్స్ లాంటి విధులు నిర్వహించడంలో ఏఐ సఫలం అవుతున్నది. పర్యావరణ పరిరక్షణలో వాతావరణ నమూనాలు, శక్తి నియంత్రణ లాంటి పలు విధులను ఏఐ నిర్వహిస్తున్నది. వీటితో పాటు వినోదం, బ్యాంకింగ్, టెలీకమ్యూనికేషన్స్, ఏటి, ఆటోమొబైల్స్, గృహ విధులు లాంటి అనేక ప్రయోజనాలను ఏఐ కలిగి ఉన్నదని మన అనుభవం చెబుతున్నది. ఏఐ రంగం వరంగానే కాకుండా శాపంగా పలు నష్టాలను కూడా చూపుతోంది. పలు అనైతిక సమస్యలు, వ్యక్తిగత డాటా దుర్వినియోగాలు, ఉద్యోగాల్లో కోతలు, ఇతర పలు లోపాలను కలిగి ఉండడంతో కొంత జాగ్రత్త వహించాల్సి వస్తున్నది.

భారత్‌లో ఏఐ రంగం వేగంగా వినియోగపడుతూ, పలు విజయాలను నమోదు చేసుకున్నప్పటికీ ఇతర అభివృద్ధి చెందిన దేశాల టెక్నాలజీలతో పోల్చితే కొంత మందగమనం జరుగుతున్నట్లు అర్థం అవుతున్నది. ఏఐ విసురుతున్న పలు సవాళ్లను అధిగమిస్తూ రానున్న రోజుల్లో ఈ రంగంలో భారత్ పటిష్టమైన అడుగులు వేయాలని కోరుకుందాం. ఏఐ ప్రశంస దినం వేదికగా ఏఐ అనువర్తనాలను వివరించడం, చర్చలు నిర్వహించడం, ఏఐ ప్రాజెక్టులను ప్రదర్శించడం, ఏఐ పరిశోధకులను గుర్తించి ప్రశంసించడం, నైతికతను కాపాడడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. ఏఐ విప్లవం చూపిన బాటలో నడుస్తూ, ఏఐ టూల్స్‌ను మానవాళి శ్రేయస్సుకు వాడుకోవడం, భారతంలో మరో తరం ఏఐ విప్లవానికి నాంది పలకడం లాంటివి జరగాలని కోరుకుందాం, మానవుడి మేధస్సుకా ఏఐ సరి సమానం కాదని కూడా నమ్ముదాం.

# మధుర గాత్రానికి ప్రతిరూపం

తెలుగు సినీ సంగీతానికి ఒక నిత్యపుష్పంగా వికసించిన గాయకుడు విస్తంరాజు రామకృష్ణ దాసు, తెలుగు ప్రేక్షకులకు "వి. రామకృష్ణ"గా సుపరిచితుడు. మధురమైన స్వరానికి, సున్నితమైన భావాలకు నూరిత గాత్రానికి ఆయన మారు పేరయ్యారు. మూడు దశాబ్దాలకు పైగా శ్రోతలను తీయటి పాటలతో అలరించి, వేలాది గాన మణులను తెలుగు సంగీత ఖజానాకు అందించారు. ఆయన గాత్రం చల్లని వానలో తడిచిన తొలి చినుకుల లా ఉండేది. ప్రతి పాటా ఓ ఆత్మీయ అనుభూతి, ఒక స్వర యాత్ర. 1947 ఆగస్టు 20న విజయ నగరం జిల్లాలో జన్మించిన రామకృష్ణ చిన్నతనం నుంచే సంగీతంపై అపారమైన మక్కువను పెంచుకున్నారు. శాస్త్రీయ సంగీతంలో శిక్షణ తీసుకొని, ఆ శిక్షణను అనుభూతిగా మార్చిన అరుదైన గాయకుల్లో ఆయన ఒకరు. సంగీతాన్ని ఆత్మగా భావించిన ఆయన, కేవలం కళా ప్రదర్శనకే కాకుండా, భావ ప్రకటనకు సాధనంగా గానం చేశారు. 1960ల చివరలో సినీ రంగ ప్రవేశం చేసి, తక్కువ కాలంలోనే తన మృదువైన గాత్రంతో సంగీత దర్శకుల మన్ననలు పొందారు. కె.వి.మహదేవన్, రాజన్ నాగేంద్ర, చక్రవర్తి, కోటి వంటి దిగ్గజాలచే అవకాశం పొందిన రామకృష్ణ, అనేక హిట్ చిత్రాల్లో పాడి తెలుగు పాటల పటాన్ని ఆహ్లాదభరితంగా మలచారు. రామకృష్ణ గానం సౌందర్యాన్ని మాత్రమే కాదు, సాహిత్యపు సారాన్ని కూడా ప్రతిబింబించేది. ఆయన పాడిన "చూపులేచి చినుకై తగిలే వేళ" అనే పాటలో ప్రేమలోని సంశయాలను, అమాయకపు ఆకర్షణను ఎంతో మృదువుగా మలిచారు. "ఓ ఊర్వశి కావ్యమూర్తి" అనే పాటలో శృంగార రసానికి కవిత్వపు వర్ణనను గాత్రంలో ప్రతిబింబిస్తూ, శ్రోతలను మైమర పించారు. "కలలే పలుకుతుంటే" అనే పాటలో కలలలోనూ ఊహలలోనూ మాట్లాడే అనురాగాన్ని ఆయన గొంతు స్పష్టంగా పలికించింది. "ఈ కాలమే ఈ పాత నవల" పాటలో కాలప్రవాహాన్ని, భావ వికాసాన్ని, జీవిత పరిమళాన్ని గానరూపంలో ఆవిష్కరించారు. "నిన్ను చూసాక నాకేమైనా అయ్యింది" అనే పాటలో ప్రేమ అనేది ఎప్పుడూ ఊహలకే పరిమితమవుతుందో అనే మనోభావాన్ని, ఎంతో అంతర్ముఖతతో వెలికితీశారు. ఆయన ఆలపించిన పాటల్లో భావం, భాష, బంధం అన్నీ సమపాళ్లలో మిళితమై ఉండేవి. ఘంటసాల ప్రభావం ఉ న్నా, ఆ ప్రభావాన్ని అధిగమించి, తనదైన గానశైలితో రామకృష్ణ వినూత్న ప్రతిభను చూపించారు. ఆయన గొంతులో ఉన్న మృదుత్వం, మధ్య శ్రు తిలోని మెలకువ, తక్కువ గమకాలతో ఎక్కువ భావాన్ని పలికించే శక్తి ఆయన గానానికి ప్రత్యేకతను కలిగించింది. "చిత్రమైన భావాలు" వంటి తక్కువగా ప్రసిద్ధి చెందిన పాటలు కూడా ఆయన గాత్రంలోని లోతును, తేజస్సును వెల్లడించాయి. భక్తి గీతాలలోనూ ఆయనకున్న పట్టు అసాధారణం. "హర హర శంకర", "శివ శివ శివ భోజనానంద" వంటి గీతాలు ఆధ్యాత్మికతను శ్రోత గుండెల్లో నాటే స్వరంగా మారాయి. రామకృష్ణ గాత్రంలో భక్తిరసం ఓ వేదగానంలా ప్రతిధ్వనించింది. గంభీరత, శాంతి, నిబద్ధతతో కూడిన స్వరం ఆలయ గర్భగుడిలో వినిపించే శాంతస్వరంలా ఉండేది. తాతామనవడు, భక్తతుకారాం, శారద, కృష్ణవేణి, అల్లూరి సీతారామరాజు, ముత్యాల ముగ్గు, అందాల రాముడు, భక్త కన్నప్ప, దాన వీర శూర కర్ణ, మహాకవి క్షేత్రయ్య, అమర దీపం, శ్రీమద్ విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర, శ్రీషిర్డీ సాయిబాబా మహత్యం, బలిపీఠం, గుణవంతుడు, కరుణా మయుడు లాంటి చిత్రాల్లో ఆయన పాడిన పాటలు నిత్య జ్ఞాపకాలే. ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్ బాబు, కృష్ణ, మురళీమోహన్ లాంటి అగ్రతారల చిత్రాల్లో ఆయన గొంతు తమ పాత్రలకు జీవం పోసింది. ముఖ్యంగా శోభన్ బాబు పాత్రల పట్ల ఆయన గానం ఎంతో అనురాగాన్ని కలిగించేది. ఆ పాత్రల్లోని భావోద్వేగాలను ఆయన స్వరం ఆకర్షణీయంగా వెలికితీసింది. "దేవుడే ఇచ్చాడు వీధి", "ఎంతటి రసికుడివో", "వసంత సమీర" వంటి పాటలు ఆ పాత్రల ఆత్మను మనకు వినిపించినట్లు అనిపిస్తాయి. అతని పాటలు మాత్రమే కాదు, జీవిత ప్రవర్తన కూడా గంభీరంగా ఉండేది. మితభాషి, వినయ వంతుడు అయిన రామకృష్ణ తన గాన సాధనను విలాసంగా కాక, భక్తిగా కొనసాగించారు. అనేక పురస్కారాలు, సన్మానాలు అందుకున్నా, ఎప్పటికీ వినమ్రంగా ఉండటం ఆయన వ్యక్తిత్వ విశేషం. 2015 జూలై 16న అనారోగ్యంతో ఈ గాన మధుర స్వరం మూగబోయింది. కానీ ఆయన ఆలపించిన పాటలు తెలుగు సంగీత చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోయాయి. గళపరంగా ఆయన మన మధ్య లేకపోయినా, గాత్రంగా మాత్రం ప్రతీ మనసులో ఒక తీయని ఆలాపనగా వినిపిస్తూనే ఉంటారు. వి. రామకృష్ణ ఒక గాయకుడు మాత్రమే కాదు ఒక స్వరం. ఆ స్వరం మౌనంగా పలికిన భావాలకు శబ్దం ఇచ్చింది. ఆ గాత్రం తీయని అనుభూతికి రూపం ఇచ్చింది. తెలుగు గాన పరంపరలో ఆయన స్థానం శాశ్వతం. ఆయన పాటలు పల్లకిలో కూర్చుని, భావాల పయనంలో తీసుకెళ్లే లాంటి ప్రయాణం. ఆయన్ని మరచి పోవడం సాధ్యం కాదు %-% ఎందుకంటే ఆయన గానం మనల్ని తడిపించిన వర్షం, మన హృదయాన్ని తాకిన తంతి.

## శ్రీ పరాభవ నామ సంవత్సర పండగలను ఖరారు చేసిన తెలంగాణా విద్వత్సభ



హైదరాబాద్,జూలై 15(వుదయం పతినిధి): రాబోయే పరాభవ నామ సంవత్సరంలో ( 2026 -2027 ) వచ్చే పండగల జాబితాను తెలంగాణా విద్వత్సభ నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు కు అందచేసింది. పండగల విషయాల్లో ఏవిధమైన సంశయాలు, సందేహాలు లేకుండా ఉండేందుకై గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణా విద్వత్సభ ఆధ్వర్యంలో సిద్ధాంతులందరూ ప్రతి సంవత్సరం చర్చించి పండగల తేదీలను నిర్ణయించి ప్రభుత్వానికి సమర్పిస్తున్నారు. ఇదేవిధంగా రాబోయే పరాభవ నామ సంవత్సర పండగలను దాదాపు వందమంది సిద్ధాంతులు జూలై 13 న పుష్పగిరి జగద్గురు సంస్థానంలో నిర్వహించిన విద్వత్సభ సమావేశంలో ఖరారు చేశారు. ఈ పండగల జాబితాను తెలంగాణా విద్వత్సభ కార్యదర్శి దివ్యజ్ఞాన సిద్ధాంతి ఆధ్వర్యంలో కోశాధికారి ఎం. వెంకటరమణ శర్మ, సంయుక్త కార్యదర్శి కమలాకర శర్మ, సమన్వయకర్త భీం సేన్ మూర్తి, బ్రాహ్మణ్ ఎక్సలెన్స్ సెంటర్ చైర్మన్ విజయ్ ఒద్దిరాజు లు సి.ఎస్. రామకృష్ణ రావు కు అందచేశారు.

## రాష్ట్రంలో గురుకులాల సమస్యలు పరిష్కారం చేయాలి

- సమయాన్ని శాస్త్రీయంగా మార్చాలి
- నాణ్యమైన భోజనాన్ని అందించి
- సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురుకులాల కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేత



హైదరాబాద్,జూలై 15(వుదయం పతినిధి): తెలంగాణ రాష్ట్రంలో గురుకులాల సమస్యలను పరిష్కారం చేసి విద్యార్థుల సంక్షేమానికి నిధులు ఇవ్వాలని,సీజనల్ వ్యాధులు సోకకుండా చర్యలు తీసుకోవాలని, గురుకులాల విద్యాసంస్థల సమయాన్ని శాస్త్రీయంగా మార్పు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ సక్రునాయక్, మహాత్మా జ్యోతిభాపూలే గురుకులాల డిప్యూటీ సెక్రటరీ చక్రవర్తి, ట్రైబల్ గురుకులాల కార్యదర్శి సీతా లక్ష్మీ, ఐఎఎస్ గారికి వినతిపత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం నుండి అద్దె భవనాల్లో నడుస్తున్న విద్యాసంస్థలలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని టాయిలెట్స్ సరిపడ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదని అన్నారు. అధికారులు నిధులు లేవనే పేరుతో నాణ్యమైన భోజనం కూడా అందించే చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.

అశాస్త్రీయమైన సమయపాలన వల్లన విద్యార్థులు ఉదయం 8:00 గంటలకే తయారు కావడం, కాలకృత్యాలు తీర్చుకుని ,విద్యాసంస్థలకు హాజరు కావడం అనేది వీలుకాకుండా ఉంది. అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలలో 700పైగా విద్యార్థులు ఉంటున్న దగ్గర అనేక ఇబ్బందులు ఏదురవుతున్నాయని టీచర్లు క్వార్టర్స్ ఒక్క దగ్గర, విద్య సంస్థలు మరొక దగ్గర ఉన్నాయని అందుకే గురుకులాల సమయపాలన విద్యార్థులకు శాస్త్రీయమైన పద్ధతిలో మార్పు చేయాలని కోరారు.ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కారం చేస్తామని అధికారులు ఎస్ఎఫ్ఐ బృందానికి తెలిపారు.వినతిపత్రాలు అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.రమేష్ ,లెనిన్ గువేరా, జిల్లా నాయకులు కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ ను ఘనంగా సన్మానించిన టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు





పెద్దపల్లి జిల్లా: జూలై 15, (వుదయం) ప్రతినిధి: సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల విద్యార్థినిలు ఇటివలే ప్రకటించిన పదవ తరగతి మరియు ఇంటర్ ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినందుకు ప్రభుత్వం హైదరాబాద్ ప్రజాభవన్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రిన్సిపాల్ గిరిజ 5 లక్షల చెక్కును అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం గర్రెపల్లి గురుకుల పాఠశాల ప్రెషర్స్ డే కార్యక్రమానికి తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు హాజరై ప్రిన్సిపాల్ ను మర్యాద పూర్వకంగా కలిసి సావిత్రిబాయిపూలే చిత్రపటం ఉన్న టి జి పి ఏ మెమెంటో తో సత్కారం చేసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా ఇంచార్జీ సిలుముల సంజీవ్, జిల్లా నాయకులు కె ఎల్ మూర్తి, గుండేటి శ్రీనివాస్, పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాల పేరెంట్స్ కమిటి సోషల్ మీడియా ఇంచార్జీ లంక దాసరి భాస్కర్, గర్రెపల్లి పేరెంట్ కిన్నెర సతీశ్ లు పాల్గొన్నారు.

## ధర్మపురి ఎక్సైజ్ పరిధిలో వాహనాల వేలం

-ఎక్సైజ్ సీఐ టి.మహేందర్ సింగ్



ధర్మపురి,జులై 15 (వు దయం విలేకరి): ధర్మపురి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులో పట్టుబడిన వాహనాలను జగిత్యాల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సుపరిండెంట్ ఆదేశాల మేరకు 16 న బుధవారం ధర్మపురి ఎక్సైజ్ స్టేషన్ నందు ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ టి.మహేందర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను 16న బుధవారం వేలం నిర్వహిస్తున్నామని వేలంలో పాల్గొనే వ్యక్తులు వాహన ధరలో 50శాతం చెల్లించి వేలం లో పాల్గొనాలని సూచించారు. వేలం లో వాహనం పొందిన వారు వాహనానికి సంబంధించిన టాక్స్ లను చలానా రూపంలో అదేరోజు చెల్లించాలని సూచించారు.

## ఎనుమాముల మార్కెట్లో పత్తికి రికార్డు

జనగామ, జూలై 15(వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లాలోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్లో మంగళవారం పత్తికి గతంలో ఎప్పుడూ లేని రికార్డు ధర నమోదైంది. గత 6 నెలల కాలంలో చూడని విధంగా, పత్తికి క్వింటాల్కు రూ. 7, 700 ధర పలికింది. ఈ ధర రూ. 7, 505గా ఉండగా, ఒక్క రోజులోనే రూ. 195 పెరగడం రైతులను ఆనందానికి గురి చేసింది. పత్తికి అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్ కారణంగా మార్కెట్ ధరల్లో ఈ విధమైన హెచ్చుతగ్గులు సంభవిస్తున్నాయని అధికారులు తెలిపారు.

## సర్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బి జె పి అధ్యక్షుడికి ఘన సన్మానం



కోదాడ టౌన్ జూలై 15(వుదయం) 2014 నుంచి భారతదేశ ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ విద్య వైద్య రక్షణ ఆర్థిక సాంకేతిక రంగాలలో రికార్డు స్థాయిలో అభివృద్ధి దశకు చేరి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామ చందర్ రావు స్పష్టం చేశారు. కోదాడ శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసంగించారు.... కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన తాను సొంత ప్రాంతం మమకారంతో బాధ్యత చేపట్టిన తొలి పర్యటన ఇదేనని పేర్కొన్నారు... ఇక్కడి జ్ఞాపకాలు తనకెప్పుడూ మధురస్మృతులేనన్నారు.. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పది సంవత్సరాల కాలంలో రహదారుల విస్తరణ శర వేగంగా జరిగిందని రాష్ట్రంలో 13 జాతీయ రహదారులు వందల కోట్లతో నిర్మాణం జరిగిందన్నారు.. ఇక రైల్వే వ్యవస్థరోల్ మోడల్ గా రూపాంతరం చెందిందని 4 వందేమాతరం రైళ్లు నడుస్తున్నాయన్నారు.... కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇతర దేశాల ఎదుటచేయి చాచాల్సిన దుస్థితి ఉండేదని అయితే ఇప్పుడు బిజెపి పాలనలో మనమే పేద దేశాలకు అన్ని రంగాలలో సహాయం చేస్తున్నామన్నారు.. 56 దేశాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత మన దేశానికి దక్కుతుందన్నారు.. ప్రపంచ దేశాలలో మన దేశ ప్రతిష్ట పతాక స్థాయిలో ఉందని నాలుగుముస్లిం దేశాలలో మన ప్రధాని మోడీ అత్యున్నత పురస్కారం పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.. కరోనా సమయంలో దేశంలోని 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ను సరఫరా చేయడమే కాక ప్రపంచంలోని 150 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ ని పంపిణీ చేసిన చరిత్ర మనకుందన్నారు.. స్వదేశీ పరిజ్ఞానంతో విమానాలు సబ్మెరిన్లు ఆయుధ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవటమే కాక ఇతర దేశాలకు సరఫరా చేసే స్థాయికి మన దేశం ఎరిగిందంటే అందుకు బిజెపి ప్రభుత్వమే కారణమన్నారు.. ప్రపంచంలో నాలుగవ ఆర్థిక పరిపుష్టి గల దేశంగా ఎదిగింది అన్నారు. బిజెపి నేతృత్వంలో.. 2047 కల్లా భారతదేశ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు... విద్యార్థి దశ నుంచి ఇప్పటివరకు తమ పార్టీ ఏ బాధ్యత అప్పగించినప్పటికీ నిబద్ధతగా పనిచేశానని.. నమ్మిన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లటమే నాయకత్వ లక్షణం అన్నారు... దూకుడుగా వ్యవహరించటం అంటే బూతులు మాట్లాడడం

వివాదాలు సృష్టించటం. దాడులు చేయటం కాదని రాజకీయ నేతలు ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని.. పార్టీ తమకుఅదే నేర్పిందన్నారు.. ప్రతిపక్షాల నేతలు ప్రత్యర్థులే కానీ శత్రువుల కారని వ్యక్తిగత దూషణ సరికాదన్నారు... రాష్ట్రంలో తమ పార్టీ ఇప్పటికే రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే స్థాయికి ఎదిగిందని స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటుతామన్నారు.. ఎన్నికలలో ధన ప్రవాహం నిలువరించబడితేనే ప్రజాస్వామ్యం పరిరవిల్లుతుందని.. ఈ అంశంపై ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు.. సమాజంలో జరుగుతున్న అంశాలలో సామాజిక మాధ్యమాల దుష్ప్రభావంతో ఏది వాస్తవమో తెలుసుకునే పరిస్థితి లేదని.. సామాజిక మాధ్యమాలు స్వీయ నియంత్రణ పాటించి వాస్తవాలను ప్రజలకు స్పష్టీకరించాలని హితవు పలికారు.. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు పాండురంగారావు తో పాటు పలు అసోసియేషన్ల బాధ్యులు రామచంద్రరావును పూలమాలలో శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సమ్మేళనంలో డాక్టర్ జాస్తి సుబ్బారావు బిజెపి నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు చల్లా శ్రీలత రెడ్డి అక్కిరాజు యశ్వంత్ వెంకటరామయ్య జుట్టు కుండ సత్యనారాయణ. నూనె సులోచన కనగాల నారాయణ నాగాచారి డాక్టర్ రంగాచారి డాక్టర్ రాఘవరావు బొలిశెట్టి కృష్ణయ్య. కిట్టు. న్యాయవాది ఎస్ ఆర్ కె మూర్తి మేకల వెంకట్రావు నీల సత్యనారాయణ. పందిరి నాగిరెడ్డి ఏం సైదేశ్వర రావు.. చెన్నకేశవరావు బిజెపి నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు తుంగతుర్తి శేషగిరిరావు . సింగయ్య. సుబ్రహ్మణ్య శర్మ. నాగయ్య సంగమేశ్వర ప్రసాద్ విద్యాసాగర్ రావు కొమరగిరి రంగారావు కొండపల్లి వాసు మహంకాళి పండు.. నాగయ్య. సంఘ నాయకులు పాల్గొన్నారు

## పనిచేస్తున్న పాఠశాలకు ఎల్ఈడి టీవీ బహుకరణ



జన్నారం, జూలై 15(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని ధర్మారం పాఠశాలకు ఆ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న జాదవ్ కృష్ణవేణి ఎల్ఈడి టీవీ ని అందజేశారు.జాదవ్ కృష్ణవేణి మనోజ్ ల కుమార్తె శ్రీకృతి పుట్టినరోజు మంగళవారం రోజున జరుపుకుంటున్న సందర్భంగా పాఠశాల విద్యార్థుల కోసం ఎల్ ఈ డి టీవీ ని ప్రధానోపాధ్యాయులు ఎంబడి సత్తన్న కు బహుకరించారు.ఈ సందర్భంగా ఆ దంపతులకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేసి చిన్నారి కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాత్పడి నర్సయ్య, సాదుల నర్సయ్య, మేతరి నాగన్న , వాలంటీర్లు బట్టారి కృష్ణవేణి,పావని,అటెండర్ నారాయణ పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి విరమణ సహజం

సంగారెడ్డి, జూలై 15(వుదయం ప్రతినిధి): ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన ఎస్ఐలు మల్లయ్య, షేక్ షాబుద్దీన్ లను ఎస్పీ కార్యాలయంలో మంగళవారం సన్మానించారు. ఎస్పీ మాట్లాడుతూ వీరిద్దరూ పోలీస్ శాఖలో విశేష సేవలు అందించినట్టు చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవరావు, ఎవో కళ్యాణి పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయు ధర్నా

ఆందోల్, జూలై 15(వుదయం ప్రతినిధి): సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాతీయ మాట్లాడుతూ. సిగాచీ యజమాన్యాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. జిల్లా కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నారాయణఖేడ్, జూలై 15(వుదయం ప్రతినిధి):మొగుడంపల్లి మండలంలోని విట్టు నాయక్ తండా నుండి బీఆర్ఎస్ కు చెందిన 10 మంది నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల అధ్యక్షుడు మహమ్మద్ మాక్సుధ్ వీరికి కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం అందరం కలిసికట్టుగా పని చేయాలని, అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వుదయం కథనానికి స్పందన

హసన్ పర్తి, జులై 16(వుదయం ప్రతి నిధి) : హనుమకొండ లోని 100 ఫీట్ల రోడ్డు గోపాల్పూర్ క్రాస్ రోడ్ వద్ద ఇటీవల గుంతల మయంగా మారిన రోడ్డుకు అధికారులు స్పందించి శాశ్వత మరమ్మత్తులు చేశారు. ప్రతిరోజు నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై వాహనదారులు ఇబ్బందులు పడుతున్న వైనంపై ' రహదారిపై గుంతలు ఇలా.. పయనం ఎలా..' శీర్షికనా ఈనెల 3 న వుదయం లో ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు.

తారు రోడ్డుపై పోరా తొలగించి, సిసి రోడ్డు వేశారు. సమస్య పరిష్కార చర్యలు చేపట్టడంతో వాహనదారుల ఇబ్బందులు తొలిగాయి.

## వన మహోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం

బాన్సువాడ, జూలై 15(వుదయం ప్రతినిధి):వన మహోత్సవం సందర్భంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళవారం యస్ఆర్ యన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల రాజు, సబ్ కలెక్టర్ కిరణ్మయి, సబ్ డిఎఫ్ వో సునీత, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, ఎజాస్, యండి. దావూద్, నార్ల ఉదయ్, ప్రిన్సిపల్ గంగాధర్ తదితరులు కూడా భాగస్వామ్యం అయ్యారు.

## ఆర్మూర్‌లో ముగ్గురికి సెల్ ఫోన్ల అందజేత

బోధన్, జూలై 15(వుదయం ప్రతినిధి): ఆర్మూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో పోయిన మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి బాధితులకు మూడు మొబైల్ ఫోన్ లను అప్పగించినట్లు ఎస్ హెచ్ వో సత్యనారాయణ తెలిపారు. సెల్ ఫోన్ పోతే పీఎస్ లో ఫిర్యాదు చేసి, సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు.

## డిగ్రీ పూర్తిచేసిన బిసి యువత కు ఉచిత కోచింగ్

గద్వాల జూలై 15 (వుదయం ప్రతినిధి)గద్వాల్ జిల్లాలోని డిగ్రీ పూర్తి చేసిన బీసీ నిరుద్యోగ యువతకు గ్రూప్ -I, II, III & IV , ఆర్ ఆర్ బి, ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్ సర్వీసులకు టీజీ బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత కోచింగ్ కల్పించనున్నట్లు టీజీ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే 5 నెలలు కోచింగ్ ఇవ్వబడుతుంది, కావున అర్హత గల బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబిసి అభ్యర్థులు ఆన్లైన్ వెబ్సైట్ www.tgbcstudycircle.chg.gov.in నందు ఈ నెల 16 నుండి ఆగస్టు 11వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని, శిక్షణ తరగతులు ఆగస్టు 25 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. కోచింగ్ సమయంలో నెలకు 1000 రూపాయలు స్టైఫెండ్ ఇవ్వబడునని అన్నారు. అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ. 1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతం వారికి రూ.2.00 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉండాలని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఎంపిక కావాలని ఆయన కోరారు. ఇతర వివరములకు ఫోన్ నెంబర్ 08546 – 293022, 9985434941 లేదా మొదటి రైల్వే గేట్, టి.టి.ఎన్ బిల్డింగ్, బి. సి స్టడీ సర్కిల్ కార్యాలయంను సంప్రదించాలని తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూరు నూతన కార్యవర్గం ఎన్నిక




బెల్లంపల్లి, జులై15 (వుదయం ప్రతినిధి) లయన్స్ క్లబ్ తాండూరు తెలంగాణ లయన్స్ క్లబ్ 2025-26 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గంను మాజీ గవర్నర్ రిక్కల నారాయణ రెడ్డి, మల్టిపుల్ కో ఆర్డినేటర్ కటుకురి సత్యనారాయణ, రీజినల్ చైర్మన్ రాజయ్య, జోన్ చైర్మన్ బాపిరెడ్డి, లియో చైర్మన్ దుద్దిళ్ల నారాయణ రావు, మాజీ జోన్ చైర్మన్ రౌతు వెంకటేశం, పోగ్రాం చైర్మన్ సాల్వాజి మహేందర్రావు, కో చైర్మన్ సిరంగి శంకర్ ఆధ్వర్యంలో సోమవారం ఐబీలో శ్రీ భక్తాంజనేయ ఆలయ ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. లయన్స్ క్లబ్ తాండూరు అధ్యక్షులుగా దేవరకొండ రాజయ్య, కార్యదర్శిగా బాల ప్రసాద్ మారు, కోశాధికారిగా కెశెట్టి సంతోష్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ తాండూరు అధ్యక్షులు రాజయ్య మాట్లాడుతూ.. సమాజ సేవా కార్యక్రమంలో ముందుండి తాండూరు పరిసర గ్రామాల పేద ప్రజలకు సేవా కార్యక్రమాల ద్వారా అన్ని విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ గవర్నర్ నారాయణ రెడ్డి, మల్టిపుల్ కో ఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. సేవ చేయాలనే వారికి లయన్స్ క్లబ్ మంచి వేధికగా ఉంటుందన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తాళ్లపల్లి దిలీప్ గౌడ్, గందే రాజన్న, ఉపాధ్యక్షులుగా ఉమ్ రావ్ సింగ్, మద్దికుంట రామ్ చంద్రర్, రామ్ టెంకి శేఖర్,ఎలుక రామ్ చంద్రర్ తాటిపాముల సాంబమూర్తి, వోగిలి శంకర్, కొడిప్యాక శ్రీనివాస్,తొగరు శ్రీనివాస్ పిడుగు రమేష్ కోట రాజయ్య, దేవరకొండ మొగిలి, కోట నవిన్ కూమార్ బీమా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీవిబి విద్యార్థి బిల్డింగ్ పై నుండి క్రింద పడి ప్రమాదం ఆసుపత్రిలో చికిత్స



(గద్వాల జులై 15 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలంలో నూతనంగా ప్రారంభమైన కేజీవిబి కళాశాలలో మంగళవారం ఉదయం విషాదకర ఘటన చోటుచేసుకుంది మక్తల్ మండలం భూత్పూర్ గ్రామానికి చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని సాయి శృతి (16 స)ప్రమాదవశాత్తు పాఠశాల మొదటి అంతస్తు నుండి కిందపడిపోయింది. ఈ ఘటనలో ఆమె తీవ్రంగా గాయపడింది సమయస్ఫూర్తితో స్పందించిన పాఠశాల సిబ్బంది బాలికను తక్షణమే గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు పరిస్థితి తెలుసుకున్న గద్వాల శాసనసభ్యుడు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆసుపత్రి సిబ్బందికి బాలికకు మెరుగైన వైద్యం కల్పించాలని సూచించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి మీడియాతో మాట్లాడుతూ సాయి శృతి ఓ మంచి అమ్మాయి. కొన్ని రోజులుగా ఇంటి విషయాలతో మానసికంగా నలిగిపోతోంది. భోజనం మానేసి చదువుపై ఆసక్తి చూపడం లేదని తరచూ చెప్పేదని తోటి విద్యార్థులు కూడా చెప్పారు. మంగళవారం ఉదయం నీరసంతో కళ్ళు తిరిగి కిందపడిపోయినట్లు అనిపిస్తోంది అని వివరించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి పై వుదయం తెలుగు డైలీ దినపత్రిక ప్రతినిధి డాక్టర్స్ ను వివరణ కోరగా ఇప్పటికి ఆరోగ్యం నిలకడగా ఉందన లోబిపి ఉండటంతో ట్రీట్ మెంట్ అందిస్తున్నామని సిటీ స్కాన్ పరీక్షలు అనంతరం ఆరోగ్యం పై పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు

# విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించాలి.

-విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి.
-ఎంపీపీఎస్ పాఠశాలల సందర్శన.
-ఎంఈఓ డి శ్రీదేవి.



ఖానాపురం జూలై 15 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించాలని రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖ అధికారిని డి శ్రీదేవి ఉపాధ్యాయులకు తెలిపారు. మండలంలోని నాజీతండా, బుధరావుపేట ఎంపీపీఎస్ పాఠశాలను కాంప్లెక్స్ హెచ్ఎంలతో కలిసి ఎంఈఓ పాఠశాలలను సందర్శించారు. రెండు పాఠశాలలోని ఉపాధ్యాయుల రిజిస్టర్ను విద్యార్థుల హాజరు పార్టీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు తెలుపుతూ విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పించాలని ఉపాధ్యాయులకు తెలుపుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా నూతనంగా పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించినందుకుగాను ఉపాధ్యాయులను ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు ఆరిఫ్ హుస్సేన్, జెతురాం, బద్రు, ఉపాధ్యాయ బృందం మీరన్న, పవన్, సూరయ్య, రామయ్య, నరసింహచారి, సంపూర్ణ, సిఆర్పి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు.

-యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోడెశీ ఎల్లాగౌడ్.



ఖానాపురం జూలై 15 (వుదయం ప్రతినిధి): నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేక నియోజకవర్గ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మోడెశీ ఎల్లాగౌడ్ బిఆర్ఎస్ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గం ప్రజలకు ఎమ్మెల్యే దొంతి అందజేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ గర్వపడాలని తెలిపారు.

# కోయిల్ సాగర్ నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యేలు




దేవరకద్ర మండలం కేంద్ర పరిధిలోని కోయిల్ సాగర్ లెఫ్ట్ కెనాల్ రైట్ కెనాల్ మంగళవారం నీటిని విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మరియు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వర్షాలు లేకున్నా జూరాల ప్రాజెక్టు నుండి కోయిల్ సాగర్ వరకు నీరు సాగర్ రావడంతో రైతుల వ్యవసాయం చేసుకోవడానికి నీటిని విడుదల చేశారు మరియు రైతులకు ఆనందంగా ఉందని వారు అన్నారు ప్రతి ఒక్క రైతు సాగర కింద మరియు చెరువులలో ఉన్న నీటిని ఉన్న నీటిని వాడుకొని పంటలు పండియాలని ఎమ్మెల్యేలు రైతులకు చూపించారు కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# భట్టి విక్రమార్క కృషి తో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు రాయపట్నంలో శంకుస్థాపన



మధిర జూలై 15 (వుదయం ప్రతినిధి) మధిర మండలం రాయపట్నం గ్రామంలో మధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన ఇల్లు లేని నిరుపేదలకు రాయపట్నంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవ్వగా ఆ ఇండ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు ఏఎంసి డైరెక్టర్లు ఆత్మకమిటీ డైరెక్టర్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ ఏఎంసి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ ఆనాడు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రలో అనేకమంది ఇల్లు లేని సమస్యను భట్టి విక్రమార్క కి తెలియజేయగా ఆనాటి హామీల్లో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ఇచ్చిన మాట ప్రకారం నేడు అమలపరుస్తున్న సందర్భంగా చాలా సంతోషంగా ఉందని ఇది నిజంగా పేదలకు పండగ లాంటి వాతావరణం అని మధిర నియోజకవర్గ ప్రజలు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ అక్తార్, గ్రామ పంచాయితీ సెక్రటరీ మరియు మధిర మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, రాయపట్న%శీ% గ్రామం మాజీ సర్పంచ్ బొమ్మకంటి హరిబాబు,ఆత్మ కమిటీ డైరెక్టర్ అల్లాడి గోపాలరావు,మండల కాంగ్రెస్ నాయకులు నిడామనూరి వంశి, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చయ్య, మాజీ సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు,దేశినేనిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల ఝాన్సికిరణ్, అదూరి శ్రీను, బిట్రా ఉద్దండు గ్రామ కాంగ్రెస్ నాయకులు శాసనాల శ్రీను, యాడ్ల సాంబయ్య ,యాడ్ల పూర్ణయ్య, మాజీఎంపీటీసీ ఆవుల శ్రీనివాసరావు,పార్శపు జంగమ్మ , కోట రవిచంద్ర భూపాల్ ,గోళ్ళ ఉద్దండయ్య, మాగంటి జంపయ్య , దూదేకుల జానీ గ్రామ కాంగ్రెస్ అభిమానులు మహిళలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మహేందర్ తల్లి మృతి.



ఖానాపురం జులై 15 వుదయం ప్రతినిధి మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చిలుకలపల్లి మహేందర్ తల్లి చిలకలపల్లి చంద్రకళ(55) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యనిర్వాహణ అధ్యక్షుడు రామాసహాయం ఉపేందర్ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి పిన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, నాయకులు ముద్దంగుల సంపత్, జినాకల సురేష్, దుస్స, పైడి, రమేష్,నరేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం.

-మొక్కలు నాటిన తహసిల్దార్ నంగునూరి రమేష్.




ఖానాపురం జులై 15 (వుదయం ప్రతినిధి): మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమని తాహసిల్దార్ నంగునూరి రమేష్ తెలిపారు. మండలంలోని రాగంపేట గ్రామపంచాయతీ పరిధిలోని వనమహోత్సవంలో భాగంగా ఇన్చార్జ్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్, గ్రామస్తులు ఉపాధ్యాయులు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి తహసిల్దార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి తహసిల్దార్ మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం తెలుపుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడుట ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. అనంతరం గ్రామస్తులకు పలురకాల పూల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్, కార్యదర్శి మాలతి, ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ లో మహిళ ప్రసవం



నారాయణపేట టౌన్ జూలై 15( వుదయం ప్రతినిధి) 108 అంబులెన్స్ లో మహిళ ప్రసవించిన ఘటన ఒకటి మంగళవారం మద్దూరు మండలం చెన్నారెడ్డి పల్లి లో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి 108 సిబ్బంది అందించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన టి.అనితకు తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో 108 కి సమాచారం అందించినట్లు వారు తెలిపారు. సమాచారం అందుకున్న108 సిబ్బంది హుటాహుటిన గ్రామానికి చేరుకొని మహిళను నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ లో మగ బిడ్డకు జన్మనిచ్చినట్లు వారు తెలిపారు. ఈఎంటి మహేష్,పైలెట్ మాణిక్యప్ప సకాలంలో తగిన చర్యలు తీసుకొని తల్లి బిడ్డను నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో పరీక్షించిన డాక్టర్లు బంధువులు108సిబ్బందిని అభినందించారు

# మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎంపీపీ, మాజీ ఏఎంసి చైర్మన్.



ఖానాపురం జులై 15 (వుదయం ప్రతినిధి): మండలంలోని వేపచెట్టుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని రేవతండకు చెందిన జాటోత్ ద్వాలి(80) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, నాయకులు వేజెల్ల కిషన్ రావు, భూక్య వెంకన్న, విజయ్, హరిసింగ్, బాలాజీ, హేమా, రాజు, నునావత్ శంకర్, హేమ, దసరు, వీరన్న, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



ధన్వాడ మండల కేంద్రంలోని మంగళవారం ఏఐటీయూ సి జిల్లా ఉపాధ్యక్షులు పి వెంకటేష్ వెంకటేష్ భగత్ సింగ్ ఆటో యూనియన్ అధ్యక్షులు గువ్వలపల్లి కొండన్న ఆధ్వర్యంలో వెంటనే పరిష్కరించాలని ధన్వాడ తహసిల్దార్ సింధుజకు వినతి పత్రము అందజేశారు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎలక్షన్ హామీలలో సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆటో కార్మికులకు ఇస్తామని దాదాపు 18 నెలలు దాటిన ఇంతవరకు పరిహారం ఇవ్వడం లేదని కార్మికులకు జీవనోపాధి నిరుద్యోగులని వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు ఆటో కార్మికుల గురించి పట్టించుకోవడంలేదని వెంటనే స్పందించి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు మరియు అంగవైకల్యాలకు 5 లక్షల రూపాయలు బీమా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్ ఆటో డ్రైవర్స్ పూజారి శ్రీరామ్ ఎండి మసూద్ రాఘవేందర్ నీరటి ఊసినప్ప డి రాఘవేందర్ ఆంజనేయులు జగదీష్ తోపాటు అధిక సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొన్నారు

# వన మహోత్సవంలో అందరూ భాగావ్వాములు కావాలి

-వన మహోత్సవం విజయవంతానికి సమగ్ర చర్యలు,
-నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, తో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్,




నాగర్ కర్నూల్ జూలై 15(వుదయం ప్రతినిధి) నియోజకవర్గ పరిధిలోని తాడూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తెలంగాణ వన మహోత్సవంలో భాగంగా మంగళవారం నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి లతో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కేజీబీవీ విద్యార్థినీలతో కలిసి మొక్కలు నాటారు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందిస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకర పర్యావరణం అందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. మనమంతా ఒక్కొక్క మొక్క నాటి, మన ప్రకృతిని కాపాడే యజ్ఞంలో ముందడుగు వేయాలి. పచ్చని భూమి మన భవిష్యత్తు భరోసా ఈ మహత్తర కార్యక్రమంలో అందరూ చురుకుగా పాల్గొనాలని ఎంపీ డాక్టర్ మల్లు రవి, పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ%ాా%. వన మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 41 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు నర్సరీల్లో అవసరమైన మొక్కలను ముందుగానే సిద్ధం చేయడం, అనువైన ప్రదేశాల్లో గుంతలు తవ్వడం, నాటే పనుల్లో అధికారులు మరియు సిబ్బందిని సన్నద్ధం చేయడం వంటి చర్యలు చేపట్టాం అని అన్నారు. గత ఏడాది వన మహోత్సవ అమలులో కనిపించిన లోటుపాట్లను గుర్తించామని, ఈసారి అవి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటే పనులు కూడా ఇప్పటికే కొనసాగుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు. నాటిన ప్రతి మొక్క బ్రతికేలా, పకడ్బందీగా సంరక్షణ చర్యలు చేపడుతున్నాం. వన మహోత్సవంలో అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని తమ బాధ్యతగా భావించి మొక్కలు నాటాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో వన మహోత్సవం లక్ష్యాన్ని సంపూర్ణంగా సాధించేందుకు సర్వత్రా చర్యలు కొనసాగుతాయన్నారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, మాట్లాడుతూ మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత గురించి ఎవరికి వారు గుర్తించి, విధిగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల వల్ల పర్యావరణ సమతుల్యం కాపాడబడటంతో పాటు పచ్చదనం పెరిగి సకాలంలో వర్షాలు కురుస్తాయని, జీవ కోటికి స్వచ్ఛమైన ప్రాణ వాయువు లభిస్తుందని గుర్తు చేశారు. ఇది మనకే కాకుండా మన భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మొక్కల పెంపకానికి ప్రాధాన్యతను ఇస్తూ పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగానే కాకుండా, మన అవసరాల రీత్యా కూడా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటి పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, డీఈఓ రమేష్ కుమార్, కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని విజయ, ఉపాధ్యాయులు విద్యార్థులు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



నారాయణపేట టౌన్ జూలై 15( వుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హెల్త్ జాయింట్ డైరెక్టర్ డా.శివ బాలాజీ రెడ్డి అకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో మలేరియా, డెంగు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలని, వర్షాకాల అనుగుణంగా సీజనల్ వ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని డాక్టర్లకు సూచించారు. డాక్టర్ శివ బాలాజీ రెడ్డి లో రికార్డులన్నీ పరిశీలించి డాక్టర్ నరసింహారావుకి సలహాలు సూచనలు అందించి వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డెంగు మలేరియా వ్యాధు లు సోకకుండా దోమలు లేకుండా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకొని ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే గా పట్టణంలో జరుపుకోవాలని జాయింట్ డైరెక్టర్ వారికి సూచించారు.మలేరియా కోఆర్డినేటర్ అశోక్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహారావు సగరి, సూపర్వైజర్ తబితా రాణి, ల్యాబ్ టెక్నీషియన్ సత్యనారాయణ, ఫార్మసిస్ట్ ప్రకాష్ గౌడ్, ఏఎన్ఎం వైద్య సిబ్బంది ఉన్నారు.

# మరికల్ కస్తూర్బా గాంధీ పాఠశాల సందర్శించిన కలెక్టర్



మరికల్ మండలజులై 15 (వుదయం ప్రతినిధి): కేంద్రంలోని పసుపుల గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మంగళవారం జిల్లా కలెక్టర్ సందర్శించారు పాఠశాల తరగతి గదులు పరిశీలించారు విద్యార్థులకు సరిపడే మరుగుదొడ్లు స్నానపు గదులు ఉన్నాయా లేవని ఎస్ఓని అడిగి తెలుసుకున్నారు మెనోబోడు సూచించిన క్రమం తప్పకుండా విద్యార్థులకు అమలు చేస్తున్నారా లేదని తెలుసుకున్నారు చదువుతోపాటు పాఠశాలల్లో కరటి ఇతర కల్చరల్ కార్యక్రమాలు నిర్వహించాలని హెచ్ఎం కు తెలిపారు డీఈవో గోవిందరాజులు విద్యాశాఖ అధికారులు తాసిల్దార్ రామకోటి ఎంపీడీవో కొండన్న ఎస్ ఓ తో అర్ధగంట పాటు విద్యార్థుల గురించి చర్చించారు ఈ కార్యక్రమంలో ఏ ఎం ఓ విద్యాసాగర్ సెక్టారల్ అధికారి శ్రీనివాసులు ఎంపీ ఓ పావని తదితరులు పాల్గొన్నారు

# సర్వేయర్ల పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

**-నారాయణపేట అదనపు కలెక్టర్**



నారాయణపేట టౌన్ జూలై 15( వుదయం ప్రతినిధి) జి. పి. ఓ. లైసెన్స్ సర్వేయర్ల పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిపిఓ లైసెన్స్ సర్వేయర్ల పరీక్షల కోఆర్డినేషన్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 27న ఉదయం 10 గంటలనుండి ఒంటిగంట వరకు మళ్లీ రెండు గంటల నుండి 5 గంటల వరకు జరిగే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. చిట్టెం నర్సి రెడ్డి మెమోరియల్ డిగ్రీ కాలేజీలో 150 మంది పరీక్షలు రాస్తారని తెలిపారు. సీసీటీవీ కెమెరా నిగా లో పరీక్ష నిర్వహించాలన్నారు. పట్టణంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. విద్యుత్ నిరంతరం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో మెడికల్, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పీ లింగయ్య, డి ఎం హెచ్ ఓ, డిఐఈఓ, ఏడి సర్వే, మున్సిపల్ కమిషనర్, టి జి ఆర్ టి సి, ట్రాన్స్కో, తాసిల్దారు, ఎ. ఓ. జయసుధ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జెడ్పిటిసి కాశపోగు రాజు 39జన్మదిన వేడుకలు



గద్వాల జులై 15 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మాజీ జెడ్పిటిసి కాశ పోగురాజు జన్మదిన వేడుకలు అల్లంపూర్ చౌరస్తాలోని టోల్గేట్ దగ్గర తన కార్యాలయంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాశ పోగు జాన్ మాట్లాడుతూ ఎప్పుడు ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందించే హృదయం ఉన్నవాడని అలాగే ప్రజా సమస్యలపై పోరాడేవాడని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో ఒక ఉన్నతమైన పదవిలో ఉండాలని మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కురుమన్న, ఆంజనేయులు, మతిన్, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ తరగతికి ఒక ఉ పాధ్యాయుడు ఉండాలి

**-పెండింగులో ఉన్న బిల్లులు వెంటనే మంజూరు చేయాలి**

**-తపస్ ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్ రావు**

ధర్మపురి జులై 15(వుదయం విలేకరి): ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యా యుడు ఉండాలని,పెండింగులో ఉన్న బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ,తపస్ ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలం లోని వివిధ పాఠశాలలోని ఉపాధ్యాయు లను కలుస్తూ తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా బోయినపల్లి ప్రసాద్ రావు మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని ఇవ్వాలని, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రత కార్డులు అందించాలని కోరారు. తపస్ రాష్ట్ర బాధ్యులు రొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, రిటైర్మెంట్ బెనిఫిట్లతో పాటు పెండింగ్ లో ఉన్న బిల్లులను,నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. తపస్ రాష్ట్ర బాధ్యులు గుడిసె పూర్ణచందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను ఎమ్మెల్సీ ల ద్వారా



ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి పరిష్కార మార్గం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాశెట్టి రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజేష్ ,మండల అధ్యక్షులు కాశెట్టి శ్రీనివాస్ ,ప్రధాన కార్యదర్శి కనపర్తి సంతోష్, మండల బాధ్యులు బక్క శెట్టి రవీందర్, మారంపల్లి రాజేష్, బి .శ్రీనివాస రావు,చల్ల కృష్ణ,విష్ణు,గడి పెల్లి కిరణ్ ,కాశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# రైతులు ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొనాలి

**-మండల వ్యవసాయ అధికారి జనార్ధన్**



అలంపూర్ జూలై 15 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని రైతు వేదిక లో ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొనాలని రైతులను మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ కోరారు. ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ శాస్త్రవేత్తలు వరి నారు మళ్లు గురించి, రైతులకు వ్యవసాయ సాగులో పంటల గురించి వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ మాట్లాడుతూ మండలంలోని పొలాలు కలిగి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూధార్ కార్డు యొక్క రిజిస్ట్రేషన్ తప్పక చేసుకోవాలని, ఏ ఓ. జనార్ధన్ అన్నారు. మీరు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకొని యెడల పిఎమ్ కిసాన్ లో వచ్చే సంవత్సరానికి 6000 రూపాయల సహాయాన్ని పొందలేరు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ ఇతర పథకాలు కూడా పొందలేరు. కాబట్టి ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా అయిజ రైతువేదిక నందు నమోదు చేయబడునని అయిజ మండల వ్యవసాయ అధికారి జనార్ధన్ తెలిపారు. పొలం కలిగిన రైతు ఆధార్ కార్డు, పొలం పాసుపుస్తకంతో పాటు ఆధార్ కార్డుతో లింక్ అయిన ఫోన్ తీసుకుని స్వయంగా రైతు తప్పని సరిగా రావాలని తెలిపారు. అలాగే రైతులకు సబ్సిడీపై కందులు, మినుములు, వడ్లు దొరుకునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు యువరాజ్, లోకరాజ్, అరవింద్, నిఖిత, హన్సిక, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ చేతులమీదుగా సహోద్యోగికి ఆర్థిక సహాయాన్ని అందించిన పోలీసులు



గద్వాల జూలై 15 (వుదయం ప్రతినిధి) జిల్లా ఎ.ఆర్ హెడ్క్వార్టర్స్ లో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది తమ సహోద్యోగి రాజశేఖర్ కు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఇటీవల రాజశేఖర్ కి పుట్టిన శిశువు గర్భంలో ఉన్న ఉమ్మ నీటిని ( వుంబ్ వాటర్) మింగిన కారణంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిన వెంటనే, ఎ.ఆర్ హెడ్క్వార్టర్స్ సిబ్బంది మనస్ఫూర్తిగా డబ్బు సేకరించారు. సేకరించిన 80,000 రూపాయలను మంగళవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు చేతుల మీదుగా రాజశేఖర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సహుద్యోగి ఆపద సమయంలో అందరం కలిసి ఆదుకోవడం పోలీస్ కుటుంబ పరస్పర సహకారానికి అద్భుత ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సతీష్, ఆర్ఎస్ఐ విజయభాస్కర్, తోటి పోలీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం.

**-కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.**

కుత్బుల్లాపూర్, జులై 15,(వుదయం ప్రతినిధి),పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 125 డివిజన్ గాజులరామారం వాసులు ఉంగరాల వెంకటేశ్వర్ రావు, రూ 42,500/-, సిరా కేదార్నాథ్, రూ 60,000/-, గోమారం జయ లక్ష్మి, రూ. 47500/- ,127 డివిజన్ గిరి నగర్ వాసులు తసీన్ బేగమ్, రూ. 33,500/-, 128 డివిజన్ వల్లభాయ్ పటేల్ నగర్ వాసులు నల్ల అరుణ్ కుమార్ గౌడ్, రూ. 42,500/-, 131 డివిజన్ కుత్బుల్లాపూర్ వాసులు పున్న



రఘునాథ్, రూ. 60,000/- , పరిపటి అజిత రూ. 35,000/-, 132 డివిజన్ జీడిమెట్ల వాసులు నారెడ్ల కార్తీక్ రెడ్డి, రూ. 40,000/-, ఖతీజ బీ, రూ. 30,000/-, సత్యనారాయణ రూ. 60,000/-, ప్రగతి నగర్ వాసులు కె .శ్రీదేవి, రూ. 60,000/-, బౌరంపేట్ మొహమ్మద్ బీబి, రూ. 50,000/-, అఖీనబోయిన మాణెమ్మ, రూ. 60,000/-, మడి ప్రేమలత, రూ. 60,000/-, దూలపల్లి వాసులు సురుకొంటి శివ రాణి, రూ. 49,000/-, అడల ప్రకాష్ గారికి రూ. 60,000/-, బాచుపల్లి వాసులు జెర్మయ్య రామనాథుల, రూ. 60,000/-, సయ్యద్ అహ్మద్ అలీ, రూ. 60,000/-, కర్రీ ప్రసన్న కుమార్, రూ. 30,000/- ల మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో పిల్లలకు అన్ని వసతులు కల్పించాలి

**-నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్**



నారాయణపేట టౌన్ జూలై 15( వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం ఆవరణలో గల భవిత కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మొత్తం ఎంతమంది ఉన్నారని, వారికి విద్యా బోధన ఎలా చేస్తున్నారని ఆమె అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. విద్యా బోధన పరికరాలను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. పిల్లలకు రవాణా ఛార్జీలు ఎలా చెల్లిస్తునారని ఆరా తీశారు. కేంద్రంలో వాష్ బేసిన్, మరుగు దొడ్లు లేకపోవండపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పక్కనే మరుగుదొడ్లు ఉన్నాయని, కానీ నీటి వసతి లేక నిరుపయోగంగా మారాయని ఎంఈవో బాలాజీ కలెక్టర్ కు తెలపడంతో స్పందించిన కలెక్టర్ ఒక్కరోజులో మరుగుదొడ్లకు నీటి వసతి కల్పించి మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని మున్సిపాలిటీ కమిషనర్, ఎంపీడీఓను ఆదేశించారు. ఎమ్మార్సీ భవనాన్ని కూడా ఆమె పరిశీలించారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

**-రెండు లక్షల సీఎంఆర్ అఫ్ చెక్కు అందజేత**

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



కల్వకుర్తి జూలై 15 (వు దయం ప్రతినిధి) రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా కల్పిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు నివాసంలో ఆయన చేతుల మీదుగా నియోజకవర్గ పరిధిలోని రావిచేడ్ కి చెందిన వెలిజర్ల శివానందకు మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేయించిన 2,00,000/- రూపాయల LOC చెక్కును అందజేశారు అనంతరం వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు CM సహాయ నిధి చెక్కులను వివిధ మండలాల ముఖ్య నాయకుల మధ్య అందించారు

# కెనాల్ రద్దు పై రైతుల అభిప్రాయ సేకరణ

జయశంకర్ భూపాలపల్లి జులై 15(వుదయం ప్రతినిధి) చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కాల్వ రద్దు చేయాలని అంశంపై పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి అధ్యక్షతన రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయ ఆవరణలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో భాగంగా మహాదేవపూర్ కొత్తపేట్ బ్రాహ్మణపల్లి శివారులలోని పంట చేన్లో నుండి కాల్వ నిర్మాణ పనులు చేపట్టాలా వద్దా అనే అంశంపై రైతులతో అభిప్రాయ సేకరణ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మహాదేవపూర్ కొత్తపేట బ్రాహ్మణపల్లి గ్రామాలలోని శివారులలోని వ్యవసాయ భూమి వాణిజ్య పంటకు సంబంధించినది అని అన్నారు అదే కాక గోదావరి పరివాహక ప్రాంతానికి వ్యవసాయ భూమి ఆనుకుని ఉండడంతో 50 నుండి 60 ఫీట్ల భూమి లోతులో భూగర్భ జలాలు ఉండడంవల్ల ఈ ప్రాంతంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా నిర్వహించే కెనాల్ నిర్మాణం వల్ల ఉపయోగముండదని రైతులకు అధిక లాభాలను చేకూర్చే పంట చేన్లు కెనాల్ నిర్మాణం తర్వాత పంట పొలాలుగా మారుతాయని దానివల్ల ఈ ప్రాంత రైతులు నష్టపోయే అవకాశం ఉంటుందని పలువురు రైతులు తమ అభిప్రాయాలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచే విధంగా అహర్నిశలు శ్రమిస్తున్నారని దానిలో భాగంగానే కాటారం సబ్ డివిజన్లోని మండలాలకు సాగునీరు తాగునీరు అందించేందుకు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడుతున్నారని ఈ ప్రాజెక్టు అద్భుతమైన ప్రాజెక్టు అని ఈ ప్రాజెక్టు వల్ల మహాదేవపూర్ ప్రాంత రైతులకు తప్ప మండలాల రైతులకు ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని ప్రాజెక్టు నిర్మాణం అనంతరం ఆయా మండలాల రైతుల నీటి సమస్య పరిష్కరింప పడుతుందని అదే కాక మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎర్ర చెరువులో మందర చెరువులో నిత్యం నీరు నిల్వ ఉండడం వల్ల భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని అదే కాక ఆయా చెరువుల ఆయకట్టు కింద ఉన్న పంట పొలాలలో సంవత్సరానికి రెండు పంటలు



రైతులు సాగు చేస్తారని చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు చేపడుతున్నందుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు రైతుల రైతుల అభిప్రాయ సేకరణ అనంతరం పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మహాదేవపూర్ శివారులో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కెనాల్ నిర్మాణ పనులు నిలిపివేయాలని ఈ ప్రాంత రైతులు మంత్రి శ్రీధర్ బాబుకు విన్నవించుకోవడంతో రైతుల అభిప్రాయ సేకరణతో పాటు నష్టం వాటిల్లే రైతుల వివరాలను సేకరించాలని ఆదేశించడంతో మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నేడు రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రైతుల పేర్లు భూ సర్వే నెంబర్లు ఆధార్ నెంబర్ సెల్ నెంబర్ లను రైతుల వద్ద నుండి సేకరించి రైతుల అభిప్రాయాల సేకరణకు సంబంధించి తీర్మానం చేయడం జరిగిందని ఈ నివేదికను మంత్రి శ్రీధర్ బాబుకు అందించడం జరుగుతుందని అన్నారు రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రాంత రైతుల ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని దానిలో భాగంగానే రైతులకు నష్టం వాటిల్లకుండా చర్యలు చేపడతారని అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు పోత వెంకటస్వామి, కవ్వాల శేఖర్, తడకల జగదీష్, వెంకటస్వామి, సలీం ఖాన్, ఆన్కారి ప్రభాకర్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ ఖాన్, కట్కూ0 అశోక్, ఎర్రవెల్లి విలాస్ రావు, రైతులు నాయకులు పాల్గొన్నారు.


# పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న ప్రైవేట్ స్కూలు బస్సులను తక్షణమే సీజ్ చేయాలి

**-బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య**




అలంపూర్ జూలై 15 (వుదయం ప్రతినిధి) అలంపూర్ నియోజక వర్గం అయిజ పట్టణంలోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్ యాజమాన్యం మంగళవారం సాయంత్రం బస్సులో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అన్నారు. గత వారంలో తూముకుంట గ్రామంలో రెండు బస్సులు ఎదురెదురుగా వచ్చి ప్రమాదానికి, నిన్నటికి నిన్న మరొక స్కూల్ బ్రేకులు ఫెయిల్ అయి ద్విచక్ర వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఇన్ని ప్రమాదాలు జరుగుతున్నా శ్రీ కృష్ణవేణి హై స్కూల్ యాజమాన్యం పరిమితికి మించి విద్యార్థులను పంపితే జరుగరానిది ఏదయినా జరిగితే బాధ్యత ఎవరిది. స్కూల్ యాజమాన్యానిదా లేక వాటికి అనుమతులు ఇచ్చిన ఆర్టీవో అధికారులదా, లేక మా పిల్లలు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిలో చూడాలనుకున్న తల్లిదండ్రులదా. కావున పరిమితికి మించి విద్యార్థులను పంపిన శ్రీ కృష్ణవేణి హై స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో మొత్తం ప్రైవేట్ స్కూల్ బస్సులలో పరిమితికి మించి ఎక్కించుకొని వస్తున్నటువంటి బస్సులను సీజ్ చేసి యజమానుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ని డిమాండ్ చేశారు.

# శ్రీ చర్ల ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించిన కె ఎస్ అర్.



కుత్బుల్లాపూర్, జులై 15,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మాజీ సర్పంచ్, ఎన్ ఎం సి మాజీ కార్పొరేటర్, ఆలయ ధర్మకర్త కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ గ్రామం జర్నలిస్ట్ కాలనీ చెరువులో వెలసిన అతి పురాతన శ్రీ చర్ల ఎల్లమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజాంపేట్ ప్రజలు ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగమ్మ, మహేష్ యాదవ్, శ్రీ వీణ, నాగరాజు యాదవ్, నిజాంపేట్ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 16న మంత్రి వర్గ సభ్యుల పర్యటనకు సిద్ధం అవుతున్న పెద్దపల్లి సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా:జూలై,15 (వుదయం) ప్రతినిధి:పెద్దపల్లి పట్టణంలో జూలై 16న జరిగే ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమానికి తెలంగాణ మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సభ విజయవంతం కావాలన్నదే అందరి ఆకాంక్షగా నేతలు తెలిపారు.

# కేటిదొడ్డి కేజీబీవీ ఎస్ఓ పద్మావతిని తక్షణమే సస్పెండ్ చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కి ఫిర్యాదు చేసిన
-విద్యార్థి సంఘాల నాయకులు




గద్వాల జూలై 15 (వుదయం ప్రతినిధి) అమ్మాయి బిల్డింగ్ మీద నుంచి దూకి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలంలోని కేజీబీవీ ఎస్ఓ పద్మావతి మీద సమగ్ర దర్యాప్తు చేసి సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కేజీవీబీలలో ఎస్వోలు ముడుపులు తీసుకొని వాళ్లకు కావాల్సిన వాళ్లకు సీట్లు అమ్ముకుంటున్నారు. లోకల్ వాళ్ళు ఎవరడిగినా సీట్లు లేవని చేతులెత్తేస్తున్నారు. మరి వేరే జిల్లా వాళ్లకు ఎట్లా సీట్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ రోజు కేటీ దొడ్డి కేజీబీవీ లో జరిగిన సంఘటన దురదృష్టకరం దీనికి అంతటి కారణం ఆ కేజీబీవీ ఎస్ఓ. ఆమె విద్యార్థులను సరిగా పట్టించుకోకపోవడం వల్లనే ఈ సంఘటన జరిగిందని తెలిపారు. కేజీబీవీ లలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. వాటిని బయటకు రాకుండా అక్కడ ఉన్నటువంటి ఎస్వోలు మేనేజ్ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను గాని వసతులు గాని కల్పించ లేకుండా కప్పిపుచ్చుతున్నారు. కొన్ని కేజీబీవీలలో త్రాగడానికి ఫిల్టర్ వాటర్ కూడా లేని పరిస్థితి ఉన్నదని అన్నారు. కేజీవీబీల పైన పరివేక్షణ చేయలేనటువంటి అధికారి పైన కూడా చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. బిల్డింగ్ మీద నుంచి దూకి కిందపడిన అమ్మాయిని గద్వాల జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చిన సందర్భంగా అక్కడికి విద్యార్థి సంఘాలు చేరుకొని ఆమెకు మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారు. ఆ ఎస్ ఓ అక్రమంగా తల్లిదండ్రులను బ్లాక్మెయిల్ చేసి మాకు సంబంధం లేదని వారి తల్లిదండ్రుల నుంచి లెటర్ రాయించుకోవడం దుర్మార్గం మరొకటి లేదని అన్నారు. ఈ రోజు జరిగిన సంఘటనలో ఆ అమ్మాయికి స్పైనల్ కార్డ్ దెబ్బతినిందని ఆర్థోపెటిక్ డాక్టర్ నాగేశ్వరరావు తెలిపిన వెంటనే హైదరాబాద్కు రిఫర్ చేయడం వల్ల ఆమెను హైదరాబాదుకు హుటాహుటిన తరలించారు. ఆమె వైద్యమునకు అవసరమయ్యే ఖర్చులన్నీ కూడా ప్రభుత్వంమే భరించి ఆమెకు మెరుగైన వైద్యాన్ని అందించాలని విద్యార్థుల సంఘాలు డిమాండ్ చేశారు. వెంటనే ఆమె మెరుగైన వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఐదు లక్షలు ఆర్థిక సహాయం చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు బీఆర్ఎస్వీ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు హాలీమ్ పాషా, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు దానయ్య, యుఎస్ఎఫ్ఐ రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో దౌదర్పల్లి ఏడవ వార్డు



గద్వాల జూలై 15 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్పల్లి ఏడవ వార్డు పరిధిలోని వసతులు లేని పిలిగుండ్ల కాలని పట్టణానికి తప్పింది పల్లెకు తప్పిందని ప్రజలు అన్నారు. ఈ కాలనీ అభివృద్ధి శూన్యం 2002వ సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సమయంలో టిడిపి ప్రభుత్వం నందు పేద ప్రజలకు పిల్లి గుండ్ల కాలనీలో భూమిని కేటాయించారు. 2004వ సంవత్సరంలో ఎలక్షన్లు రావడంతో ప్రభుత్వము మారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది, అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆ భూమిని పేద ప్రజలకు అందేలా గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే డీకే అరుణ ఆధ్వర్యంలో ప్లాట్లను చేసి పేద ప్రజలకు అందేలా చేశారు. 2004వ సంవత్సరము నుండి 2025 వ సంవత్సరం వరకు ఏ అభివృద్ధికి నోచుకోలేదు. కనీసం ఈ కాలనీలో ప్రజలు త్రాగటానికి నీళ్లు కూడా అందడం లేదు, గత బిఆర్ఎస్ గవర్నమెంట్ లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏడవ వార్డు కౌన్సిలర్ విష్ణు ప్రియ దౌలు మిషన్ భగీరథ వాటర్ ను ప్రజలకు అందేలా చేశారు. కాని ప్రజలకు త్రాగునీరు గత మూడు నాలుగు రోజులుగా రావట్లేదు మిషన్ భగీరథ దౌదర్పల్లి లైన్మెన్ మౌలాలిని అడగగా నీళ్లు రానిది మేము ఏమి చేయలేము కదా నీళ్లు వస్తే మేము ట్యాంకుకు ఎక్కించి నీళ్లు వదులుతాము అంతే అని అంటున్నారు. మున్సిపల్ ఏఈ గోపాల్ ను అడగగా మా పరిధిలో లేదు రేవులపల్లి దగ్గర మోటర్ లు చెడిపోయాయి చేయడానికి సంబంధించిన సామాన్లు దొరకకపోవడంతో పని నిలబడిపోయింది అని అందుకొరకే నీళ్లు రావట్లేదని మీరు ఏమైనా సంప్రదించాలంటే అక్కడ సంబంధిత అధికారులను అడిగి కనుక్కోగలరని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ దశరథ ఈ విషయంపై ఏమి సమాధానం ఇస్తారో అని ప్రజలు కోరుతున్నారు.

# కోటకొండ రోడ్డు పనులు పూర్తి చేయాలి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి సిపిఐ ఎంఎల్ వినతి




నారాయణపేట టౌన్ జూలై 15( వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీసులో అసంపూర్తిగా ఉన్న కోటకొండ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డికి, అడిషనల్ కలెక్టర్ కి, తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ యూనియన్, సిపిఐఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో వినతి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి బి. నర్సింహా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు, మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ కోయిలకొండ నుండి అపక్ పల్లి వరకు అసంపూర్తిగా ఉన్న కోటకొండ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు . రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో ఆటోలు బైకులు, పోవడానికి ఇబ్బందిగా ఉంది అని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ రోడ్డు కాంట్రాక్టర్ తన పనిలో భాగంగా పాత రోడ్డును ఏడాది క్రితం ద్వంసం చేసి నేటికీ రోడ్డు నిర్మాణం చేయలేదన్నారు. రోడ్డు గుంతల మయం అయ్యిందని ఈ రోడ్డు పరిస్థితి చూసి ఆర్టీసీ అధికారులు ఈ ప్రాంతాలకు బస్సులు రద్దు చేసినట్లు ఆయన అన్నారు. ఈ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు.ఆటో కార్మికులు ఎవరూ కూడా ఆటో ఈ ప్రాంతానికి నడపాలి అంటే వచ్చే డబ్బులు రిపేర్ కు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని ఈ ప్రాంత ప్రజలు ఆటో కార్మికులు కోరుతున్నారు. దీనికి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి స్పందించి రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో టీయూసీఐ నాయకులు, జి వెంకట్ రాములు, హాజీమలాంగ్ సాబీర్,రమేష్, నాగప్ప, చంద్రు, అంజి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కెనాల్ రద్దు పై రైతుల అభిప్రాయ సేకరణ



జయశంకర్ భూపాలపల్లి జులై 15(వుదయం ప్రతినిధి) చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మహాదేవపూర్ శివారులో డి1,డి2,డి3, కాల్వల నిర్మాణ పనులు రద్దు చేయాలనే అంశంపై పిఏసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి అధ్యక్షతన రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు మంగళవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయ ఆవరణలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో భాగంగా మహాదేవపూర్ కొత్తపేట్ బ్రాహ్మణపల్లి శివారులలోని పంట చేన్లో నుండి కాల్వ నిర్మాణ పనులు చేపట్టాలా వద్దా అనే అంశంపై రైతులతో అభిప్రాయ సేకరణ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ మహాదేవపూర్ కొత్తపేట బ్రాహ్మణపల్లి గ్రామాలలోని శివారులలోని వ్యవసాయ భూమి వాణిజ్య పంటకు సంబంధించినది అని అన్నారు అదే కాక గోదావరి పరివాహక ప్రాంతానికి వ్యవసాయ భూమి ఆనుకుని ఉండడంతో 50 నుండి 60 ఫీట్ల భూమి లోతులో భూగర్భ జలాలు ఉండడంవల్ల ఈ ప్రాంతంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా నిర్వహించే కెనాల్ నిర్మాణం వల్ల ఉపయోగముండదని రైతులకు అధిక లాభాలను చేకూర్చే పంట చేన్లు కెనాల్ నిర్మాణం తర్వాత పంట పొలాలుగా మారుతాయని దానివల్ల ఈ ప్రాంత రైతులు నష్టపోయే అవకాశం ఉంటుందని పలువురు రైతులు తమ అభిప్రాయాలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచే విధంగా అహర్నిశలు శ్రమిస్తున్నారని దానిలో భాగంగానే కాటారం సబ్ డివిజన్లోని మండలాలకు సాగునీరు తాగునీరు అందించేందుకు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడుతున్నారని ఈ ప్రాజెక్టు అద్భుతమైన ప్రాజెక్టు అని ఈ ప్రాజెక్టు వల్ల మహాదేవపూర్ ప్రాంత రైతులకు తప్ప మండలాల రైతులకు ప్రజలకు చాలా ఉపయోగపడుతుందని ప్రాజెక్టు నిర్మాణం అనంతరం ఆయా మండలాల రైతుల నీటి సమస్య పరిష్కరింప పడుతుందని అదే కాక మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎర్ర చెరువులో మందర చెరువులో నిత్యం నీరు నిల్వ ఉండడం వల్ల భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని అదే కాక ఆయా చెరువుల ఆయకట్టు కింద ఉన్న పంట పొలాలలో సంవత్సరానికి రెండు పంటలు రైతులు సాగు చేస్తారని చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు చేపడుతున్నందుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు రైతుల రైతుల అభిప్రాయ సేకరణ అనంతరం పిఏసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మహాదేవపూర్ శివారులో చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు కెనాల్ నిర్మాణ పనులు నిలిపివేయాలని ఈ ప్రాంత రైతులు మంత్రి శ్రీధర్ బాబుకు విన్నవించుకోవడంతో రైతుల అభిప్రాయ సేకరణతో పాటు నష్టం వాటిల్లే రైతుల వివరాలను సేకరించాలని ఆదేశించడంతో మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నేడు రైతుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రైతుల పేర్లు భూ సర్వే నెంబర్లు ఆధార్ నెంబర్ సెల్ నెంబర్ లను రైతుల వద్ద నుండి సేకరించి రైతుల అభిప్రాయాల సేకరణకు సంబందించి వివరాల నివేదికను మంత్రి శ్రీధర్ బాబుకు అందించడం జరుగుతుందని అన్నారు రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని మంత్రి శ్రీధర్ బాబు ఈ ప్రాంత రైతుల ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని దానిలో భాగంగానే రైతులకు నష్టం వాటిల్లకుండా చర్యలు చేపడతారని అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు పోత వెంకటస్వామి, కవ్వాల శేఖర్, తడకల జగదీష్, వెంకటస్వామి, సలీం ఖాన్, ఆన్కారి ప్రభాకర్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ ఖాన్, కట్కూ0 అశోక్, ఎర్రవెల్లి విలాస్ రావు, రైతులు నాయకులు పాల్గొన్నారు.

# వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ జ్వరం సర్వే, హెల్త్ క్యాంపుల పరిశీలన.

ధర్మసాగర్ జూలై 15 (వుదయం ప్రతినిధి) హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం గ్రామపంచాయతీ జానకిపురం యందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య గ్రామంలో జరుగుతున్నటువంటి డ్రైడే కార్యక్రమం ,ఫీవర్ సర్వే హెల్త్ క్యాంపులను పరిశీలించడం జరిగినది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి హనుమకొండ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని మరియు ఎవరైనా జ్వరంతో బాధపడుతున్నట్లయితే హెల్త్ క్యాంప్ వద్దకు వచ్చి చికిత్స చేయించుకోవాలని ప్రతి మంగళ, శుక్రవారం రోజు డ్రై డే కార్యక్రమం (పొడి దినం)కార్యక్రమం ప్రతి ఒక్కరూ గ్రామంలో నిర్వహించుకోవాలని, ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని సూచించడం జరిగినది. జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి మదన్ మోహన్ రావు మాట్లాడుతూ, జ్వరంతో బాధపడుతున్నటువంటి వారికి మలేరియా, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు హెల్త్ క్యాంప్లో చేస్తున్నారని ప్రజలు ఆందోళన చెందవద్దని మరియు దోమల పుట్టకుండా కుట్టకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో ,గ్రామంలోని పలు వీధుల్లో ప్రజలకు దోమల వలన నీటి వలన వచ్చే వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు . హెల్త్ క్యాంపులో ఓపి 72 మలేరియా:11 , అన్ని పరీక్షలు నెగిటివ్ డెంగ్యూ



ఆర్డి టీ పరీక్షలు:11 అన్ని పరీక్షలు నెగిటివ్గ్రా మంలో యాంటీ లార్వా ఆపరేషన్ మరియు ఫాగింగ్ ఆపరేషన్, హౌస్ టు హౌస్ ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ధర్మసాగర్ వైద్యాధికారి డాక్టర్ బి అరుణ ,పల్లెదావకాన వైద్య అధికారి డాక్టర్ భారతి, సబ్ యూనిట్ ఆఫీసర్లు ఖాదర్ అబ్బాస్ ,పరంజ్యోతి గార్లు హెల్త్ సూపర్వైజర్లు రమేష్, రామ్మోహన్ రావు, హెల్త్ అసిస్టెంట్లు కరుణాకర్ ,సుమన్, శిరీష్ రెడ్డి, సిస్టర్లు , ల్యాబ్ టెక్నీషియన్ రాజేశ్వరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

-జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, జూలై 15(వుదయం జిల్లా ప్రతినిధి) : కమలాపూర్ లోని సిహెచ్ సి, పీహెచ్సీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమకొండ: కమలాపూర్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం రోజున హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, ఐపి, లేబరేటరీ, ఫార్మసీ, ఎక్స్ రే యూనిట్, పేషంట్లకు అందించే ఆహారం కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాలలోని ఆయా విభాగాలను సందర్శించి వాటి వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు కావలసినటువంటి ఫిలిమ్స్, రి ఏజెంట్స్ గురించి ఇండెంట్ చేయాలన్నారు. కమలాపూర్ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రసూతి సేవల వివరాలను తెలుసుకొని గర్భిణీల చెక్ అప్, స్కాన్స్ సంఖ్య పెంచాలని అలాగే మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సాధారణ ప్రసవాలు అక్కడే జరిగేలా ప్రోత్సహించాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎం లతో ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకు సూచించారు. ఆరోగ్య కేంద్రానికి కావలసినటువంటి మందులు సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుండి ఏ విధంగా అందుతున్నాయి, ఎలా రికార్డులు మెయింటైన్ చేస్తున్నారు స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు. వార్డులో అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్స్ ను పలకరించి వారికి సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.



వార్డులో ఇద్దరు డయేరియాతో అడ్మిట్ అయిన పేషెంట్స్ ఉండడంతో వారికి అందుతున్న తాగునీటిని పరిశీలించాలని ఎంపీడీవోని ఆదేశించారు. కమలాపూర్ లో ఏఏ రకముల టెస్టులు చేయడం జరుగుతున్నది అలాగే తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ కి ఏఏ పరీక్షల నిమిత్తం శాంపుల్స్ పంపిస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న శానిటేషన్ సిబ్బంది వివరాలను తెలుసుకొని ఆస్పత్రిని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ గౌతమ్ చౌహన్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, సిహెచ్సి సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, హెచ్ ఈ ఓ రవీందర్, పి హెచ్ ఎన్ లీలావతి, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకురాలు అమృతమ్మ, ఆరోగ్య మిత్ర రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.

చంద్రుగొండ,జులై 15 ( వుదయం ప్రతినిధి ): అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో గల గ్రామలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. మంగళవారం చంద్రుగొండ మండలంలోని పలు గ్రామాల్లో రూ. 11.70కోట్ల అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు చేశారు. మద్దుకూరు, దామరచర్ల, అయ్యన్నపాలెం, చంద్రుగొండ, బెండాలపాడు, రావికంపాడు, పోకలగూడెం, గానుగపాడు, రేపల్లెవాడ గ్రామాల్లో పర్యటించి సీసీ రోడ్ల ప్రారంభోత్సవాలు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఆయా గ్రామాల్లో రూ. 26 లక్షల కళ్యాణలక్ష్మీ చెక్కులు, రూ 8లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రుగొండ లో షాదీఖానా మంజూరు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. మండలానికి ఎస్టీ కోటా ద్వారా అదనంగా 128 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో జిల్లాలో చంద్రుగొండ ప్రథమ స్థానం లో ఉందన్నారు. రూ100కోట్ల తో దమ్మపేట లో మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించి మహిళల ను అన్ని రంగాల్లో భాగస్వాములను



చేసి ఆర్థికంగా స్థిర పడేలా ప్లాన్ చేయనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపట్టిన సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరించి చైతన్య పర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సంధ్యారాణి, ఎంపీడీఓ అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాలలో రాణించే విధంగా తీర్చిదిద్దాలి

-జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
-కమలాపూర్ మండల కేంద్రంలోని ఎంజెపి పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

హనుమకొండ, జూలై 15(వుదయం జిల్లా ప్రతినిధి) : విద్యార్థులను చదువుతోపాటు క్రీడలు, ఆసక్తి ఉన్న ఇతర రంగాల్లో రాణించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం రోజున హనుమకొండ జిల్లా కమలాపూర్ లోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పాఠశాలలోని పలు తరగతుల విద్యార్థులతో జిల్లా కలెక్టర్ సంభాషించారు. విద్యార్థుల అభ్యసన విధానం, పాఠశాల విద్యావిషయాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్, బెల్టులు, టైలు, బ్యాగులు అందరికీ అందాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో పాల్గొంటున్నారా అని విద్యార్థులను కలెక్టర్ అడిగారు. ఐదో తరగతిలో చేరిన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల వాతావరణం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. భోజనం, ఆహార పదార్థాలు బాగుంటున్నాయా అని, పాఠశాల టైం టేబుల్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ సదుపాయాలు, బోధనా విధానాల గురించి కూడా వివరంగా తెలుసుకున్నారు. సంగీతానికి సంబంధించి పాఠశాలలో ఉన్న ఇన్స్ట్రుమెంట్స్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్న తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, ఆర్.ఓ ప్లాంట్, పాఠశాల పరిసరాల్లోని పరిశుభ్రతను పరిశీలించారు. కూరగాయలు ఎన్ని రోజులకు ఒకసారి తీసుకువస్తారని, రైస్ ఇండెంట్ ఎలా చేస్తున్నారని కలెక్టర్ అడిగి



తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మెనూ ను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సైన్స్ ల్యాబ్ ను పరిశీలించి ల్యాబ్ లోని పరికరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, ఆహార పదార్థాలను అందించాలన్నారు. పాఠశాలలో ఎల్లప్పుడూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పరిశుభ్రత, విద్యార్థుల అభ్యసన ప్రగతి, విద్యార్థుల ఆసక్తి అభిరుచిని గురించి కలెక్టర్ ప్రశంసించారు. పాఠశాలను సందర్శించిన సందర్భంగా ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ మొక్కను నాటి నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంజెపి వరంగల్ ఆర్సీవో రాజ్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ తాడూరి రవీందర్, స్థానిక తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని మంత్రికి వినతి



జయశంకర్ భూపాలపల్లి జులై 15(వుదయం ప్రతినిధి) గత 50 ఏళ్లుగా ఇండ్లు నిర్మాణం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నామని ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని బ్రాహ్మణపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందించినట్లు కాలనీ ప్రజలు తెలిపారు సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబును బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీ ప్రజలు కలసి మాదిగ కులానికి చెందిన పలు కుటుంబాలకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో దివంగత నేత మాజీ స్పీకర్ శ్రీపాదరావు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇందిర్మ ఇండ్లు మంజూరు చేయడంతో బ్రాహ్మణపల్లి గ్రామ పరిధిలో ఇల్లు నిర్మాణం చేసుకొని గత 50 సంవత్సరాలుగా ఉంటున్నాం కానీ అప్పటి నుండి నిర్మించుకున్న ఇండ్లకు ఇండ్ల స్థలకు ఎలాంటి పట్టా కాగితాలు లేవు అని నిరుపేదలైన మాకు ఎలాంటి భూమి లేదు అని బీద ప్రజలను దృష్టిలో పెట్టుకొని నివాసం ఉంటున్న ఇండ్లకు పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని వినతిపత్రంలో మంత్రి ని కోరినట్లు ఎస్సీ కాలనీ తెలిపారు

# విద్యార్థులు క్రీడల పై ఆసక్తి చూపడం అభినందనీయం



జయశంకర్ భూపాలపల్లి జులై 15(వుదయం ప్రతినిధి) విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపే విధంగా వ్యాయామ ఉపాధ్యాయురాలు పూర్ణిమ కార్యచరణ చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు మహాదేవపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు క్రీడలలో రాణించిన విద్యార్థిని విద్యార్థులకు మెమంటోలను ప్రశంస పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న గురుసింగ పూర్ణిమ విజయాలపై ప్రత్యేకంగా ప్రస్తావించారు ఫిజికల్ డైరెక్టర్ పూర్ణిమ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎన్నో కష్టాలకు ఓర్చుకొని నేడు మంచి వ్యాయామ ఉపాధ్యాయురాలు గా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి విద్యార్థులు విద్యతోపాటు క్రీడలో రాణించాలని ప్రోత్సహిస్తూ విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపే విధంగా కార్యచరణ చేపట్టడం అభినందనీయం అని అన్నారు ఇలా ఉంటే ఈ విషయంపై మంగళవారం పి ఆర్ టి యు తెలంగాణ జయశంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ నేత మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయురాలు పూర్ణిమ భవిష్యత్తులో ఇంకా ఎన్నో ప్రశంసలు అందుకోవాలని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు అదేకకా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరిత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యావేత్తలు విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడా కారులు క్రీడా అభిమానులు గురుసింగ పూర్ణిమ ను అభినందించారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుబుక్కులు అందజేత

- సైంటిస్ట్ డా.మన్నె ఉపేందర్ సేవలు అభినందనీయం
- మెదక్ డీఈఓ డా. రాధాకిషన్



పాపన్నపేట, జులై 15(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న విద్యార్థుల పట్ల ప్రముఖ సైంటిస్ట్, డా. మన్నె ఉపేందర్ సేవలు అభినందనీయమని మెదక్ డీఈఓ డా. రాధాకిషన్ కొనియాడారు. మంగళవారం పాపన్నపేట మండల కేంద్రంలో ఉన్న మూడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మన్నె ఈశ్వరయ్య శాంతమ్మ ల పేరు మీదుగా వారి తనయుడు డా. ఉపేందర్ విద్యార్థులకు అవసరమైన స్కూల్ బ్యాగులు, నోటి పుస్తకాలు, వాటర్ బాటిల్లు ప్రింటర్ లను ట్రస్టు ప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాధికారి ఆయన సేవలను అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాలలో పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయడం సంతోషకరమన్నారు. అమెరికా మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా వైద్య సలహాదారుడుగా పనిచేసిన యుగంధర్ ప్రస్తుతం అమెరికాలో క్యాన్సర్ వ్యాధిపై పరిశోధన చేయడంతో పాటు అదే అంశములో బోధన చేస్తున్నారు. ఆయన సేవలు పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి, ఏఎస్ఓ నవీన్ కుమార్, పాపన్నపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, కుర్తివాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ భవాని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యశోద, మాజీ చైర్ పర్సన్ వెంకటలక్ష్మి దుర్గా గౌడ్, ట్రస్టు ప్రతినిధి రాజేష్ కైలాస తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు

-బిఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు




లక్షెట్టిపేట, జూలై 15 (వుదయం ప్రతినిధి): అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజే స్తామని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రజలందరూ నష్టపోయారన్నారు. రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల రాయితీ గ్యాస్ సిలిండర్ కొరకు మండల పరిషత్ కార్యాలయం, కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్, జిల్లా ఆర్టిఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం, మాజీ కోఆప్షన్ మెంబర్ షాహిద్ అలీ, మైనార్టీ పట్టణ అధ్యక్షులు నవాబ్ ఖాన్, ఎస్సీ సెల్ సెక్రెటరీ గుత్తికొండ శ్రీధర్, బియ్యాల తిరుపతి, అమీర్ ఖాన్, సయ్యద్ హాజీ, ఫెరోజ్, హజార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజీపీ శ్రీనివాసును సన్మానించిన పెండల కొమరయ్య, మెరుగు శివ



పరకాల, జూలై 15(వుదయం ప్రతినిధి) : అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ మెరుగు శ్రీనివాస్ ను రిటైర్డ్ టీచర్ పెండల కొమురయ్య, శ్రీ హర్ష హై స్కూల్ డైరెక్టర్ మెరుగు శివ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ మధ్య కాలంలో ప్రభుత్వ సహాయ న్యాయవాది గా నియామకం అయిన సందర్భముగా మంగళవారం రోజున పరకాల లోని మెరుగు శ్రీనివాస్ స్వగృహంలో డి జి టి యు రాష్ట్ర అధ్యక్షులు కొమురయ్య పెండ్యాల, శ్రీహర్ష హైస్కూల్ డైరెక్టర్ మెరుగు శివ సంయుక్తంగా శ్రీనివాస్ ను శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ భవిషత్ లో ఇంకా ఉన్నత మైన పదవులు పొందాలని ఆశిస్తున్నామని వారు తెలిపారు.

# ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే



వరంగల్/రాయపర్తి జులై 15(వుదయం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలు కలలు కన్నా కలను నిజం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మంత్రులు, నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసిన నిరుపేదలను ఆదుకున్నామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగమణి, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్, ఏవో గుమ్మడి వీరభద్రం,ఎంపీఓ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శిలు, బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

-లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



హనుమకొండ, జూలై 15(వుదయం జిల్లా ప్రతినిధి) : నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం హనుమకొండలోని కనకదుర్గ కాలనీలోని ఎంపీ గారి క్యాంప్ కార్యాలయంలో 7 మంది లబ్ది దారులకు 6లక్షల 20 వేల రూపాయల సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారుకు ఎంపీ డా. కడియం కావ్య అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహా య నిధి పథకం నిరుపేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. పేదల కోసం నిరంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పని చేస్తున్నారని తెలిపారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. పార్టీలకతీతంగా సీఎంఆర్ఎఫ్ పథకం ఇవ్వడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు నిధులు విడుదల చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి అండగా ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



వరంగల్/రాయపర్తి, జూలై 15(వుదయం ప్రతినిధి) : రాయపర్తి మండలం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గిద్దె రాజు ఇటీవల మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్' ఆధ్వర్యంలో 100 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులుఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, ఐత రామ్ చందర్, నాగపూరి సోమన్న, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, తాజా మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జగన్, మండల పార్టీ నాయకులు పసునూరి యకూబ్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సీమాద్రి చెడుపాక యాకయ్య, వీరాస్వామి, రవి, యాకయ్య, అనిల్, గారే ప్రశాంత్, పవన్, విజయ్, నిఖిల్, వెంకటాచారి గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దౌలత్ నగర్ గ్రామకంఠం భూమి కబ్జా నిరాధారం

-కోర్టు తీర్పు అనుసరించ సర్వహక్కులు వేణుగోపాల్ కుటుంబ సభ్యులకే





వరంగల్ ,జూలై 15 ( వుదయం ప్రతినిధి ): పర్వతగిరి మండల పరిధిలోని దౌలత్ నగర్ గ్రామంలోని గ్రామకంఠం భూమిని కబ్జా చేశారని నిరాధారమైనటువంటి ఆరోపణలు చేయడం సభబు కాదని చిదురాల వేణుగోపాల్ అన్నారు. ఈసందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ 2018లో ఈ భూమి గ్రామకంఠం అయినప్పటికీ 1970లోనే ఖరీదు చేయబడినట్టుగా నిరూపితం కావడం వలన జిల్లా కోర్టు దీనిపైన సదరు భూమిపై సర్వహక్కులు చిదురాల వేణుగోపాల్ కుటుంబ సభ్యులకి ఉందని కోర్టు తీర్పునివ్వడం జరిగిందని తెలిపారు. కోర్టు తీర్పు డాక్యుమెంట్స్, కోర్టు తీర్పును ఆధారంగా 2019లో జారీ చేయబడిన పోలీస్ ప్రొటెక్షన్ కాఫీ అందజేయడం జరిగింది గ్రామ కంఠం పేరుతో ఉన్నంత మాత్రాన అది ప్రభుత్వ భూమి కాదు అని 1993లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ ఆధ్వర్యంలో తహసిల్దారు ఇచ్చిన నివేదికను ఆధారంగా కోర్టులో సరైన తీర్పు ఇవ్వబడిందని తెలియజేసారు. 40 సంవత్సరాలుగా చెల్లిస్తున్న భూమి శిస్తు రసీదులు మరియు 1970లో కాంపౌండ్ వాల్ తో కాంపౌండ్ వాల్ తో సహా ఖరీదు చేసిన ఖరీదు పత్రం మరియు 1993లో తహశీల్దార్ నివేదిక , భూమిశిస్తూ రసీదులు ఆధారంగా చేసుకుని అట్టి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ చేయడానికి ఎటువంటి అభ్యంతరాలు ఉండవని కోర్టు తీర్పులో స్పష్టంగా పొందుపరచబడింది .అనుగుణంగానే మా కుటుంబ సభ్యుల అందరి ఆమోదంతో, మండల పరిధిలోని కల్లెడ వాస్తవ్యుడైన సంపెల్లి వెంకటేశ్వరరావు కొనుగోలు చేయగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లో కూడా కోర్టు తీర్పును అనుసరించి ఆ భూమి గ్రామ కంఠం భూమిగానే స్పష్టం చేయడం జరిగిందన్నారు. గ్రామకంఠం పేరుతో ఉన్నంత మాత్రాన అది ప్రభుత్వ భూమి కాదని వాటిని దశాబ్దాల కాలంగా న్యాయబద్ధంగా ఖరీదు చేసినట్లయితే దానిని చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ప్రభుత్వ జీవో ని అనుసరించే కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని తెలియజేసారు. అదేవిధంగా భూమి శిస్తు రసీదులలో కూడా సర్వే నంబర్ స్థానంలో 1993లో తాసిల్దార్ గారి నివేదికను అనుసరించి గ్రామకంఠం అని పేర్కొనడం జరిగింది. సదరు భూమి మొత్తము మూడు ఎకరాల ఏడు గంటలు కాగా, అందులో మూడు ఎకరాల మూడు గుంటలు గ్రామకంఠం పేరుతో రెవెన్యూ రికార్డుల్లో ఉందని మిగతా నాలుగు గంటల భూమి సర్వే నెంబర్ 424లో ఉందని తెలిపారు. పూర్తి విషయాలు తెలియకుండా తప్పుదోవ పట్టించడం కోర్టు తీర్పుని అతిక్రమించడం అవుతుందన్నారు.నిరాధారమైన ఆరోపణలతో స్థానిక అధికార పార్టీ నాయకుల ప్రోద్భలంతో అందులోని ప్లాట్లు కొన్నవారికి ఆందోళన కలిగించే విధంగా ప్రవర్తించడం దుర్మార్గమని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

# దరువు ఎల్లన్నను వరించిన సలహాదారు పదవి



న్యూస్ కొండపాక జూలై 15 (వుదయం ప్రతినిధి): మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసి పడేలాగా విద్యార్థులతో పాటు తెలంగాణ ప్రజలను మేలుకొలుపుతూ, ఆ ఉద్యమ నాయకుడిగా సరైన దారిలో నడిపించిన దరువు ఎల్లన్న ఉద్యమ నేపథ్యాన్ని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పర్యాటక, భాషా సాంస్కృతిక సలహారలుగా ఎల్లన్నను నియమించిన సందర్భంగా మంగళవారం రోజు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ హైదరాబాద్ మర్యాదపూర్వకంగా కల్సి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నియామకం తో ఉద్యమకారునికి దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు విజకుమార్ పేర్కొన్నారు.అలాగే తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు ఉస్మానియా యూనివర్సిటీ నేత దుర్గం భాస్కర్ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించిన సందర్భంగా ఆయనను కూడా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ పబ్బోజు వీరబ్రహ్మం , ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు బ్రహ్మము, నాగరాజులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల సమావేశం.



పరకాల జులై 15 (వుదయం ప్రతినిధి ): ఎనుమాముల మార్కెట్ వరంగల్ లో ఉమ్మడి వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సమావేశం కావడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 18 నెలల్లో చేసినటువంటి అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే కార్యాచరణ మరియు రైతాంగానికి రైతులకు రైతుకులీల కు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేసినటువంటి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన పెంచే అంశాలు మరియు వ్యవసాయ మార్కెట్ ల్లో చేసిన మరియు చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమం నర్సంపేట చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ పరకాల చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ములుగు చైర్మన్ రేగ కళ్యాణి జనగాం చైర్మన్ బనుక శివరాజ్ ఘనపురం చైర్మన్ జె లావణ్య కేసముద్రం చైర్మన్ గంట సంజీవ రెడ్డి నెక్కొండ చైర్మన్ రావుల హరీశ్ రెడ్డి చేర్యాల చైర్మన్ నల్ల నాగుల శ్వేత వర్ధన్నపేట చైర్మన్ వెంకన్న పాల్గొనటం జరిగింది.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీపీ, మాజీ ఏఎంసి చైర్మన్.



ఖానాపురం జులై 15 వుదయం ప్రతినిధి మండలంలోని దబ్బీర్ పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ ఆకారపు కృష్ణయ్య, తండ్రి గ్రామ మాజీ సర్పంచ్ ఆకారపు మల్లయ్య అనారోగ్యంతో మృతిచెందిగా మృతుని కుటుంబ సభ్యులను మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ పరామర్శించి సానుభూతి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యనిర్వాహణ అధ్యక్షుడు రామసాహాయం ఉపేందర్ రెడ్డి, బీసి సెల్ మండల అధ్యక్షుడు కోరే సుధాకర్, సొసైటీ పర్సన్ మెంబర్ అన్నంనేని రవీందర్ రావు, మాజీ సర్పంచ్ బానోత్ రాజునాయక్, మండల నాయకుడు వేజెల్లా కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్





## తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన బంగారం ధరలు..?




బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక త్వరలో శ్రావణమాసం రానుంది ఈ సమయంలో చాలా మంది త మ ఇంట శుభ కార్యాలు నిర్వహించుకుంటారు. దీంతో చాలా మంది బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తికనబరుస్తారు. కానీ వారికి గోల్డ్ రేట్స్ పెరుగుతూ షాకిస్తున్నాయనే చెప్పాలి. కాగా, నేడు మంగళ వారం అంతర్జాతీయ మార్కెట్ లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.బంగారం ప్రియులకు షాకింగ్ న్యూస్ నేడు బంగారం ధరలు పెరిగాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ దేనికి లేదు. ఏ శుభకార్యం అయినా సరే ముందుగా కొనుగోలు చేసేది బంగారమే, అయితే ఈ మధ్య గోల్డ్ రేట్స్ విపరీతంగా పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇక త్వరలో శ్రావణమాసం రానుంది ఈ సమయంలో చాలా మంది త మ ఇంట శుభ కార్యాలు నిర్వహించుకుంటారు. దీంతో చాలా మంది బంగారం కొనుగోలు చేయడానికి ఆసక్తికనబరుస్తారు. కానీ వారికి గోల్డ్ రేట్స్ పెరుగుతూ షాకిస్తున్నాయనే చెప్పాలి. కాగా, నేడు మంగళ వారం అంతర్జాతీయ మార్కెట్ లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. జూలై 15, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,890 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.91,560గా ఉంది. జూలై 14, 2025 శుక్రవారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.99,880గా ఉండగా,నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.99,890గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.92,550గా ఉండగా, నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.91,560గా ఉంది. ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,890 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.91,560 లుగా ఉంది. ఇక వెండి కొనుగోలు చేసే వారికి మాత్రం గుడ్ న్యూస్ అని చెప్పాలి. నేడు సిల్వర్ ధర స్వల్పంగా తగ్గింది. కిలో వెండి పై రూ.100 తగ్గడంతో కేజీ వెండి రూ.124,900గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,890 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,560లుగా ఉంది. కిలో వెండి ధర రూ.124,900 లుగా ఉంది.వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,890. 22 క్యారెట్ల ధర రూ.91,560లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.124,900లుగా ఉంది.

## JioPC వచ్చేస్తోంది.. ఇక ప్రతి టీవీ ఒక కంప్యూటరే!




రిలయన్స్ జియో ప్లాట్‌ఫామ్స్ భారతదేశంలో కొత్త వర్చువల్ డెస్క్‌టాప్ సేవను, జియోపీసీని ప్రారంభించింది. ఇది జియో సెట్-టాప్ బాక్స్ ద్వారా నడుస్తుంది, టీవీని పూర్తిస్థాయి పిసిగా మారుస్తుంది. క్లౌడ్-ఆధారిత సేవ కావడంతో, ఇది వెబ్ బ్రౌజింగ్, డాక్యుమెంట్ ఎడిటింగ్ వంటి పనులను చేయడానికి అనువైనది. రిలయన్స్ ఇండస్ట్రీస్ విభాగమైన జియో ప్లాట్‌ఫామ్స్ భారతదేశంలో వర్చువల్ డెస్క్‌టాప్ సేవలు ప్రారంభించింది. ఈ డెస్క్ టాప్‌తో ఒక CPU కొనాల్సిన పని ఉండదు. ఇది క్లౌడ్-ఆధారిత వర్చువల్ డెస్క్‌టాప్, సెట్-టాప్ బాక్స్ ద్వారా నడుస్తుంది. జియో సెట్-టాప్ బాక్స్‌కు కనెక్ట్ చేసిన ఏ టీవీ అయినా పూర్తి స్థాయి వ్యక్తిగత కంప్యూటర్‌గా మార్చుకోవచ్చు. అయితే ఈ PCని ఉపయోగించడానికి వినియోగదారులకు కీబోర్డ్, మౌస్ అవసరం. ఈ సేవ ప్రస్తుతం ఉచిత ట్రయల్ దశలో ఉంది. జియో సెట్-టాప్ బాక్స్ ద్వారా యాక్సెస్ చేయవచ్చు.

జియో ప్లాట్‌ఫామ్ ప్రవేశపెట్టిన కొత్త వర్చువల్ డెస్క్‌టాప్ సేవ జియోపీసీ. ఇది జియో సెట్ టాప్ బాక్స్‌కు కనెక్ట్ చేయబడిన ఏదైనా టీవీని క్లౌడ్-పవర్డ్ పర్సనల్ కంప్యూటర్‌గా మారుస్తుంది. ఇంట్లో పర్సనల్ యూసేజ్ కోసం, ముఖ్యంగా కంప్యూటర్లు తక్కువగా ఉండే ప్రాంతాలలో సరసమైన కంప్యూటింగ్‌ను తీసుకురావడానికి రూపొందించబడిన జియోపీసీ, వెబ్ బ్రౌజింగ్, డాక్యుమెంట్ ఎడిటింగ్, వర్చువల్ లెర్నింగ్ వంటి ముఖ్యమైన డెస్క్‌టాప్ పనుల కోసం దీన్ని ఉపయోగించుకోవచ్చు. ఈ చర్యతో ఇండియా డిజిటల్ అంతరాన్ని తగ్గించడానికి జియో తన బ్రాడ్‌బ్యాండ్ పరిధిని, పెరుగుతున్న టీవీ వినియోగదారుల స్థావరాన్ని ఉపయోగించుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. JioPC పూర్తిగా క్లౌడ్ ద్వారా పనిచేస్తుంది. Jio సెట్ టాప్ బాక్స్‌పై నడుస్తుంది. ఇది JioFiber ప్లాన్‌లతో వస్తుంది లేదా విడిగా కొనుగోలు చేయవచ్చు. యాక్టివేట్ చేసిన తర్వాత, వినియోగదారులు కీబోర్డ్, మౌస్‌ని ఉపయోగించి వారి టీవీలో వర్చువల్ డెస్క్‌టాప్ ఇంటర్‌ఫేస్‌ను యాక్సెస్ చేయవచ్చు. ఈ సిస్టమ్ LibreOfficeతో ప్రీలోడెడ్‌గా వస్తుంది. వెబ్ బ్రౌజర్ ద్వారా Microsoft Officeకి యాక్సెస్‌కు మద్దతు ఇస్తుంది. కెమెరాలు, ప్రింటర్లు వంటి అధునాతన పరికరాలకు ప్రస్తుతం మద్దతు లేనప్పటికీ, ఈ ప్లాట్‌ఫామ్ ప్రాథమిక కంప్యూటింగ్ పనుల కోసం ఆప్టిమైజ్ చేయబడింది. ఇది విద్యార్థులు, సాధారణ వినియోగదారులు, సాంప్రదాయ PC సెటప్ లేని ఎవరికి మంచి ఎంపిక అవుతుంది.

ముఖ్యంగా PC పనిచేయడానికి వినియోగదారులకు ఎల్లప్పుడూ యాక్టివ్ ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం.

## పెరుగుతున్న చైనా ఎగుమతులు



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పెద్ద ఎత్తున సుంకాలు విధించబోతున్నారన్న అంచనాలతో బెంబేలెత్తిపోతున్న అనేక కంపెనీలు చైనాకు క్యూ కడుతున్నాయి. వాటి నుండి వెల్లువలా వచ్చి పడుతున్న ఆర్డర్లతో ఎగుమతులు గణనీయంగా పెరుగుతున్నాయి. సోమవారం విడుదలైన కస్టమ్స్ డేటా ప్రకారం జూన్‌లో చైనా ఎగుమతులు 5.8 శాతం పెరిగాయి. మేలో 4.8 శాతం మేర ఎగుమతులలో వృద్ధి కన్పించింది. ఇక దిగుమతులు కూడా ఈ ఏడాది మొదటిసారిగా 1.1 శాతం పెరిగాయి. చర్చలు తిరిగి ప్రారంభించేందుకు ట్రంప్, చైనా అధికారులు అంగీకరించడంతో అమెరికా సుంకాల విషయంలో తాత్కాలిక ఊరట లభించింది. దీంతో కంపెనీల నుండి భారీగా ఆర్డర్లు వస్తున్నాయి. అయితే గత సంవత్సరంతో పోలిస్తే ఎగుమతులు ఇప్పటికీ 16 శాతం తక్కువగానే ఉన్నాయి. మేలో పడిపోయిన 34.5 శాతం ఎగుమతులతో పోలిస్తే ఇది తక్కువే. వాణిజ్యంలో పెరుగుదల కారణంగా ఏప్రిల్-జూన్ మధ్యకాలంలో చైనా ఆర్థిక వృద్ధి వేగం పుంజుకుంది. అమెరికాతో వాణిజ్య యుద్ధం కొనసాగుతున్నప్పటికీ చైనా వాణిజ్య కార్యకలాపాలు విస్తృతమవుతూనే ఉన్నాయి. ఈ ఏడాది మొదటి ఆరు నెలల కాలంలో వాణిజ్యం 2.8 ట్రిలియన్ డాలర్లు దాటింది. దీంతో 586 బిలియన్ డాలర్ల వాణిజ్య మిగులు కన్పిస్తోంది. దక్షిణాసియాకు ఎగుమతులు 13 శాతం పెరిగాయి. థాయిలాండ్‌కు 22 శాతం, వియత్నాంకు 20 శాతం, భారత్‌కు 18 శాతం మేర ఎగుమతులలో వృద్ధి కన్పించింది. యూరోపియన్ యూనియన్‌తో కూడా వాణిజ్యం 6.6 శాతం వృద్ధి చెందింది. మేతో పోలిస్తే జూన్‌లో రేర్ ఎర్త్ మెటల్స్ ఎగుమతులు ఏకంగా 32 శాతం పెరగడం గమనార్హం. చైనాపై మరోసారి సుంకాలు విధిస్తామని, అవి 30 శాతం వరకూ ఉంటాయని అమెరికా బెదిరించింది. అయితే ఇరు దేశాల మధ్య చర్చలు కొనసాగుతుండడంతో వాటి అమలును ఆగస్ట్ 12వ తేదీ వరకూ వాయిదా వేసింది. అప్పటి వరకూ ఎగుమతులు పెరుగుతూనే ఉంటాయని నిపుణులు తెలిపారు.

## ఆరేళ్ల కనిష్ఠానికి ద్రవ్యోల్బణం




వరుసగా కొన్ని నెలలుగా తగ్గుతూ వస్తున్న రిటైల్ ద్రవ్యోల్బణం జూన్‌లో మరింతగా తగ్గి 2.1 శాతానికి దిగొచ్చింది. ఇది ఆరేళ్ల కనిష్ఠ స్థాయి. 2019 జనవరిలో నమోదైన 1.97% తర్వాత ద్రవ్యోల్బణం ఇంత దిగువకు రావడం ఇదే ప్రథమం. అలాగే రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గడం వరుసగా ఇది ఎనిమిదో నెల. రుతుపవనాలు సకాలంలో రావడం, విస్తృతంగా వ్యాపించడం కారణంగా ఆహార వస్తువుల ధరలు.. పత్యేకించి కూరగాయల ధరలు -19 శాతం ప్రతికూల వృద్ధిని నమోదు చేశాయి. ఇవి కాకుండా పప్పులు, పప్పు ఉత్పత్తులు (-11.76%), మాంసం, చేపలు (-1.62%), తృణ ధాన్యాలు, అనుబంధ ఉత్పత్తులుబీ చక్కెర, కన్ఫెక్షనరీ, పాలు, పాల ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాల (-3.03%) ధరలు కూడా జూన్‌లో గణనీయం గా తగ్గాయని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) తెలిపింది. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం మే నెలలో 2.82 శాతం ఉండగా గత ఏడాది జూన్‌లో 5.08 శాతంగా ఉంది. గత నవంబరు నుంచి ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం అది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు (ఆర్‌బీఐ) ప్రభుత్వం నిర్దేశించిన ద్రవ్యోల్బణం కట్టడి కనిష్ఠ పరిమితి 2 శాతానికి (ఎగువకు లేదా దిగువకు 2% సర్దుబాటుతో 4% స్థాయికి కట్టడి) అతి చేరువకు వచ్చింది. ఈ కారణంగా వచ్చే నెల మొదటి వారంలో జరుగనున్న ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశంలో వడ్డీ రేటు మరింతగా తగ్గించవచ్చని అంటున్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గిన నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఆర్‌బీఐ రెపో రేటును 1 శాతం మేరకు తగ్గించింది.

ఆగస్టులో మరో 0.25 శాతం తగ్గించవచ్చని భావిస్తున్నట్టు ఇక్రా చీఫ్ ఎకనామిస్ట్ అదితి నాయర్ అన్నారు.




## స్టాక్ మార్కెట్లకు లాభాలు..

కనిష్టాల వద్ద మదుపర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో మార్కెట్లు సానుకూలంగా స్పందిస్తున్నాయి. త్రైమాసిక ఫలితాల సీజన్ కావడం కూడా మార్కెట్లకు కలిసి వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతున్నాయి. గత కొన్ని రోజులుగా నిరాశాజనకంగా కదలాడుతున్న దేశీయ సూచీలు ఎట్టకేలకు లాభాల బాట పట్టాయి. కనిష్టాల వద్ద మదుపర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో మార్కెట్లు సానుకూలంగా స్పందిస్తున్నాయి. త్రైమాసిక ఫలితాల సీజన్ కావడం కూడా మార్కెట్లకు కలిసి వస్తోంది.

ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతున్నాయి. ఐటీ, ఫార్మా రంగాలు నష్టాల్లో కొనసాగుతుండగా, బ్యాంకింగ్ రంగం లాభాలను ఆర్జిస్తోంది సోమవారం ముగింపు (82, 253)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల బాట పట్టింది. ఒక దశలో దాదాపు 250 పాయింట్లు లాభపడి 82, 495 వద్ద గరిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 208 పాయింట్ల లాభంతో 82, 462 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 77 పాయింట్ల లాభంతో 25, 159 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో పిరామిల్ ఎంటర్‌ప్రైజెస్, బంధన్ బ్యాంక్, హీరోమోటోకార్ప్, పీజీ ఎలక్ట్రోఫాస్ట్, ఫోర్టిస్ హెల్త్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. హెచ్‌సీఎల్ టెక్, ఐనాక్స్ విండ్, మ్యాన్‌కైండ్ ఫార్మా, గ్లెన్‌మార్క్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 236 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 295 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.93గా ఉంది.

## భారత్‌పై 20 శాతం సుంకాలు..!

భారత్‌పై అమెరికా 20 శాతం సుంకాలు విధించే అవకాశం ఉందని సమాచారం. ఇతర దేశాల మాదిరి భారత్‌కు సుంకం డిమాండ్ లేఖ రాకపోవచ్చని ఈ వ్యవహారంతో సంబంధం కలిగిన వారు పేర్కొన్నట్టు రిపోర్టులు వస్తున్నాయి. అమెరికా, భారత్ మధ్య చర్చలు గోప్యంగా ఉన్నందున పూర్తి వివరాలను వెల్లడించలేమని ఆయా వర్గాలు పేర్కొన్నాయి. అమెరికా భారతదేశం నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను 20 శాతం కంటే తక్కువకు తగ్గించే ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతం, భారత్‌పై బేస్‌లైన్ 10 శాతం, అదనపు సుంకం 16 శాతం కలుపుకుంటే మొత్తంగా 26 శాతం టారిఫ్ అమలవుతోంది. ముఖ్యంగా వ్యవసాయం, ఫార్మాస్యూటికల్స్, సెమీకండక్టర్స్ వంటి రంగాల్లోని టారిఫ్ సమస్యలపై ఇరుదేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నట్టు సమాచారం

# జాతీయం – అంతర్జాతీయం

## విద్వేష ప్రసంగాల పైచర్యలు తీసుకోండి



న్యూఢిల్లీ: దేశంలో ద్వేషపూరిత ప్రసంగాలపై చర్యలు తీసుకోవాలని కేంద్రం, రాష్ట్రాలను సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అలాగే ఆ ప్రసంగాల నియంత్రణకు చర్యలు కూడా చేపట్టాలని సూచించింది. అలా అని పౌరుల భావ ప్రకటనా స్వేచ్ఛ పవిత్రతను హరించకూడదని స్పష్టం చేసింది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ శర్మిష్ఠా పనోలీపై ఫిర్యాదు చేసిన వజాహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ద్వేషపూరిత ప్రసంగం అదుపు లేకుండా వ్యాప్తి చెందడంపై ఆందోళన వ్యక్తం చేసింది. వాక్ స్వాతంత్ర్యాన్ని, సోషల్ మీడియాలో స్వీయ నియంత్రణ అవసరాన్ని నొక్కి చెప్పింది. పౌరులలో ఎక్కువ సోదరభావం ద్వేషాన్ని తగ్గిస్తుందని స్పష్టం చేసింది. పౌరుల భావ ప్రకటనా స్వేచ్ఛ అనే రాజ్యాంగ హక్కులను కాపాడుతూ, అటువంటి కంటెంట్‌ను నియంత్రించడానికి మార్గాలను కనుగొనాలని కేంద్రం, రాష్ట్రాలను కోరింది. 'విద్వేష ప్రసంగాలు చేసే వారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావట్లేదు? ఇలాంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని కట్టడి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రజలు కూడా ఇలాంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలి. మేం ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడట్లేదు. కానీ ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజలు అలాంటి ప్రసంగాలను ఎందుకు అసభ్యకరంగా, సరికానిదిగా భావించడం లేదు? పౌరుల మధ్య సోదరభావం ఉండాలి. అప్పుడే ద్వేషమంతా తొలగిపోతుంది. సామాజిక మాధ్యమాల్లో ఈ విభజన ధోరణిని అడ్డుకోవాల్సిందే' అని ధర్మాసనం పేర్కొంది. 'ఇలాంటి కేసుల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. కానీ, భావ ప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుత ఆంక్షలు సరైనవే. వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ విలువలను ప్రజలు అర్థం చేసుకోవాలి' అని ధర్మాసనం అభిప్రాయపడింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా, విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలను సుప్రీంకోర్టు కోరింది. వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాథమిక హక్కు అని, కానీ అది దుర్వినియోగం కావడం పెరుగుతోందని ధర్మాసనం పేర్కొంది. ప్రజల వాక్, వ్యక్తీకరణ ప్రాథమిక హక్కును ఆస్వాదించాలనుకుంటే, అది సహేతుకమైన పరిమితులతో ఉండాలని జస్టిస్ నాగరత్న అన్నారు. దాంతో పాటు విలువైన స్వేచ్ఛను ఆస్వాదించడానికి స్వీయ నియంత్రణ కూడా ఉండాలని పేర్కొన్నారు. పౌరులు తమను తాము ఎందుకు నియంత్రించుకోలేరని ప్రశ్నించారు.

## భారత్‌లో పరుగులు పెట్టనున్న బుల్లెట్ రైలు ఇదే..



భారత్‌లో బుల్లెట్ రైలు రయ్ రయ్ మంటూ పరుగులు పెట్టబోతుందా అంటే.. వచ్చే ఏడాది ఇది నిజం కాబోతుంది అంటుంది కేంద్రం. దేశంలో తొలి బుల్లెట్ ట్రైన్ ట్రాక్ పనులు ఎక్కడి వరకు వచ్చాయి?. మన దగ్గర ఎటువంటి బుల్లెట్ ట్రైన్స్ వినియోగించబోతున్నారో.. చూద్దాం. వచ్చే ఏడాది భారత్‌లో బుల్లెట్ ట్రైన్ ట్రయల్ రన్ నిర్వహించేలా వాయువేగంతో పనులు చేస్తుంది రైల్వేశాఖ. బుల్లెట్ ట్రైన్ ముంబై–అహ్మదాబాద్ కారిడార్ పొడవు 508 కిలోమీటర్లు. ఇందులో 310 కిలోమీటర్ల వయాడక్ట్‌ల నిర్మాణం పూర్తయింది. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో కీలకంగా మారిన 21 కిలోమీటర్ల అండర్ వాటర్ టన్నెల్ కూడా పూర్తి చేశారు అధికారులు. దీంతో ఈ ప్రాజెక్టులో మేజర్ మైల్ స్టోన్ సాధించినట్లైంది. ఇక ట్రాక్ నిర్మాణం, ఎలక్ట్రికల్ వర్క్, స్టేషన్స్, బ్రిడ్జిల నిర్మాణం వేగంగా పూర్తి చేస్తున్నారు. 15 రివర్ బ్రిడ్జిల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందన్నారు అధికారులు. మరో 4 పూర్తి దశలో ఉన్నాయని తెలిపారు. మొత్తం 12 స్టేషన్లలో 5 కంప్లీట్ అవ్వగా.. మరో మూడు పూర్తి దశకు చేరుకున్నాయి. బాంద్రా కుర్లా కాంప్లెక్స్ దగ్గర నిర్మించే స్టేషన్ ఇంజినీరింగ్ మార్వెల్‌గా చెబుతున్నారు. భూమికి 32మీటర్ల లోతులో ఈ స్టేషన్ నిర్మాణం ఉండబోతుందని అధికారులు చెబుతున్నారు. జపాన్ నుంచి బుల్లెట్ ట్రైన్స్ తీసుకురానుంది భారత్. వ్యూహాత్మక భాగస్వామ్యం కింద జపాన్ భారత్‌కు రెండు షింకన్‌సెన్ రైళ్లయిన E5, E3 సిరీస్‌లను బహుమతిగా ఇవ్వనుంది. ఇవి 2026 ప్రారంభంలో డెలివరీ చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ రైళ్లలో అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు అమర్చబడి ఉంటాయి.


ఇవి ట్రాక్ స్థితి, ఉష్ణోగ్రత, దుమ్ము నిరోధకత లాంటి సమాచారాన్ని నమోదు చేస్తాయి. ఈ డేటాను భవిష్యత్తులో మేక్ ఇన్ ఇండియా కింద రూపొందించే నెక్ట్స్ జనరేషన్ ట్రైన్స్.. E10 సిరీస్ బుల్లెట్ రైళ్ల తయారీలో ఉపయోగిస్తారు. బుల్లెట్ రైలు గంటకు 320 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించనుంది. ఈ 508 కి.మీ. పొడవైన కారిడార్‌లో ముంబై నుండి అహ్మదాబాద్ వరకు ప్రయాణం కేవలం 2 గంటల 7 నిమిషాల్లో పూర్తవుతుంది. ఈ మార్గంలో థానే విరార్, వాపి, సూరత్, వడోదర వంటి నగరాలు సహా 12 స్టేషన్లు ఉంటాయి. ఈ ప్రాజెక్ట్ కోసం 2016లో భారతదేశం–జపాన్ మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా ఆరు బుల్లెట్ రైళ్ల కారిడార్ల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది కేంద్రం.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిటిషన్లు వేయాలి



ప్రజా పాలనలో క్రమశిక్షణ ఉండేలా చూడడం కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేసులు పెట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. ఒక విధంగా ప్రభుత్వం చేయలేని పనులను కోర్టు ఉత్తర్వులు చేస్తాయని ఆయన అన్నారు. సోమవారం ఇక్కడ దివంగత ప్రకాశ్ దేశ్‌పాండే స్మృతి కుశల్ సంఘటక్ పురస్కార్ ప్రదాన కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.' ప్రభుత్వంపై పిటిషన్లు దాఖలు చేసే కొంత మంది వ్యక్తులు సమాజంలో ఉండాలి. ఇది రాజకీయవేత్తలను క్రమశిక్షణలో ఉంచుతుంది. ఎందుకంటే ప్రభుత్వంలో మంత్రి సైతం చేయలేని పనిని ఒక కోర్టు ఉత్తర్వు చేస్తుంది. ప్రచార రాజకీయాల కారణంగా మంత్రులు, రాజకీయవేత్తలు కొన్ని పనులు చేయలేకపోతున్నారు' అని గడ్కరీ అన్నారు. కార్యక్రమంలో 'కుశల్ సంఘటక్'లుగా సత్కరించబడిన వారంతా కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా అలాంటి న్యాయపోరాటాలు చేసిన వారేనని కూడా ఆయన గుర్తు చేశారు. విద్యారంగంలో ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు వ్యతిరేకంగా కుశల్ సంఘటక్‌లు చాలా కోర్టు కేసులు దాఖలు చేశారని, చాలా సందర్భాల్లో ప్రభుత్వం ఆ నిర్ణయాలు వెనక్కి తీసుకునేలా చేశారని ఆయన అన్నారు.

## దేశ నేర రాజధానిగా బీహార్.. రాహుల్ సంచలన కామెంట్స్..



బీహార్‌లో వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. 11 రోజుల్లో 31 హత్యలు జరగడం ఆందోళన కలిగిస్తున్నాయి. శాంతిభద్రతల వైఫల్యానికి ఈ ఘటనలే నిదర్శనమని రాహుల్ విమర్శించారు. దేశ నేర రాజధానిగా బీహార్ మారిందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలు ఓటెయ్యాలని సూచించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు దగ్గరపడుతుండడంతో బీహార్‌లో రాజకీయాలు వేడెక్కాయి. అధికార, ప్రతిపక్ష నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నారు. బీహార్ ఓటర్ల లిస్ట్‌లో అత్యధికంగా బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్ దేశస్థులు ఉండడం కలకలం రేపింది. ఎన్నికలకు నాలుగు నెలల ముందు ఈసీ చేపట్టిన ఓటర్ల సర్వేపై విపక్షాలు భగ్గుమన్నాయి. ఈసీ చర్యను వ్యతిరేకిస్తూ సుప్రీంను ఆశ్రయించాయి. అయితే అత్యున్నత న్యాయస్థానం ఈసీ చర్యను సమర్థించింది. ఇది విపక్షాలకు షాక్ ఇచ్చిందని చెప్పొచ్చు. ఈ క్రమంలో నితీశ్ కుమార్ సర్కార్‌పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. నితీశ్ పాలనలో దేశ నేరాల రాజధానిగా బీహార్ మారిందని విమర్శించారు. నితీశ్ సీఎం కుర్చీని కాపాడుకునే పనిలో ఉంటే.. బీజేపీ మంత్రులు కమీషన్లు దండుకునే పనిలో ఉన్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలు ఓటెయ్యాలని సూచించారు. బీహార్ లో 11 రోజుల్లో 31 హత్యలు జరగడం.. అక్కడి శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమని రాహుల్ విమర్శించారు. "బీహార్.. దేశ నేర రాజధానిగా మారింది. రాష్ట్రంలోని ప్రతి గల్లీలో భయం, ప్రతి ఇంట్లో అశాంతి నెలకొంది. నిరుద్యోగ యువతను 'గుండా రాజ్' హంతకులుగా మారుస్తోంది. సీఎం తన సీటును కాపాడుకోవడంలో బిజీగా ఉన్నారు. బీజేపీ మంత్రులు కమిషన్లు వసూలు చేస్తున్నారు. ఈసారి ఓటు ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాదు.. బీహార్‌ను కాపాడటానికి అని ప్రజలు గుర్తుంచుకోవాలి" అని రాహుల్ గాంధీ అన్నారు. ఈ నెల మొదట్లో.. ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కాను పాట్నాలోని తన నివాసం బయట కాల్చి చంపిన తర్వాత శాంత్రిభద్రతల విషయంలో రాహుల్ ప్రభుత్వాన్ని విమర్శించారు.

## భాగస్వామి ఫోన్ సీక్రెట్ రికార్డింగ్స్.. సాక్షాలే

భార్యాభర్తల విడాకుల కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి కేసుల్లో భాగస్వామి ఫోన్ సీక్రెట్ రికార్డింగ్‌లను సాక్షాలుగా పరిగణించవచ్చని వెల్లడించింది. వారి మధ్య వివాహ బంధం బలంగా లేదనే విషయాన్ని ఆ రికార్డింగ్స్ స్పష్టం చేస్తాయని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై పంజాబ్, హర్యానా హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును కోర్టు పక్కన పెట్టింది. పంజాబ్ లోని బఠిండాకు చెందిన ఓ వ్యక్తి తన భార్య నుంచి విడాకులు కోరుతూ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. తన పట్ల భార్య క్రూరంగా ప్రవర్తిస్తోందని ఆరోపించిన ఆయన , అందుకు సాక్షంగా వారి మధ్య జరిగిన ఫోన్ సంభాషణల రికార్డులను సమర్పించారు. దీన్ని పరిగణన లోకి తీసుకున్న ఫ్యామిలీ కోర్టు విడాకుల కేసు విచారణను ప్రారంభించింది. అయితే దీన్ని సవాల్ చేస్తూ ఆమె పంజాబ్, హర్యానా హైకోర్టును ఆశ్రయించారు. తన సమ్మతి లేకుండా , తనకు తెలియకుండా ఆ సంభాషణలను రికార్డ్ చేశారని, వాటిని సాక్షంగా పరిగణిస్తే తన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లేనని వాదించారు. ఆమె అభ్యర్థనను అంగీకరించిన హైకోర్టు, ఫ్యామిలీ కోర్టు ఉత్తర్వులను పక్కన బెట్టింది. దీంతో ఆ భర్త సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ బివి నాగరత్న నేతృత్వం లోని ధర్మాసనం విచారణ జరిపి కీలక వ్యాఖ్యలు చేసింది. " భార్యాభర్తల మధ్య సంభాషణకు సంబంధించిన సీక్రెట్ రికార్డింగ్‌లను సాక్షాలుగా పరిగణిస్తే వైవాహిక బంధాలు ప్రమాదంలో పడతాయని, భాగస్వాములపై నిఘా పెట్టడాన్ని ప్రోత్సహించినట్టు అవుతుందని కొందరు వాదిస్తున్నారు. కానీ ఆ వాదన సమర్థనీయమైనదని మేం భావించడం లేదు. ఒకరిపై ఒకరు నిఘా పెట్టే పరిస్థితికి వచ్చారంటే వారి మధ్య వైవాహిక బంధం ఎంతగా బీటలు వారిందో అర్థం చేసుకోవచ్చు. పరస్పర విశ్వాసం లేదని స్పష్టమవుతోంది. అందుకే ఆ రికార్డింగ్స్‌ను సాక్షాలుగా పరిగణించవచ్చు " అని ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేసిన అత్యున్నత న్యాయస్థానం , ఈ విడాకుల కేసులో ట్రయల్ కోర్టు తమ విచారణ కొనసాగించవచ్చని తెలిపింది.



## ఐదు రాష్ట్రాలకు కొత్త సీజేలు..

దేశంలోని ఐదు హైకోర్టులకు కొత్త చీఫ్ జస్టిస్‌లను నియమించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. మధ్యప్రదేశ్, జార?ండ్, కర్ణాటక, గువాహతి, పట్నాల్లో కొత్త సీజేలను నియమించిన కేంద్రం.. నలుగురు సిట్టింగ్ జడ్జిలను వేరే ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్ చేసింది. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా సలహాతో ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము ఈ నియామకాలు చేపట్టారు. మధ్యప్రదేశ్ హైకోర్టులో తాత్కాలిక సీజేగా ఉన్న జస్టిస్ సంజీవ్ సచ్‌దేవాను అక్కడే శాశ్వత సీజేగా నియమించారు. హిమాచల్ ప్రదేశ్ హైకోర్టులో జడ్జిగా ఉన్న జస్టిస్ తార్లోక్ సింగ్ చౌహాన్‌కు జార?ండ్ హైకోర్టు సీజేగా పదోన్నతి లభించింది. ఢిల్లీ హైకోర్టు జడ్జి విభు బాఖ్రూను కర్ణాటక హైకోర్టు సీజేగా నియమించారు. పట్నా హైకోర్టు తాత్కాలిక సీజేగా ఉన్న జస్టిస్ ఆశుతోష్ కుమార్‌ను గువాహతి హైకోర్టు సీజేగా నియమించినట్లు కేంద్రం వెల్లడించింది. అలాగే పట్నా హైకోర్టులో జడ్జిగా ఉన్న జస్టిస్ విపుల్ మనుభాయ్ పంచోలికి అదే కోర్టులో సీజేగా పదోన్నతి లభించింది. దేశవ్యాప్తంగా నాలుగు హైకోర్టుల్లో చీఫ్ జస్టిస్‌లను బదిలీ చేశారు. రాజస్థాన్ హైకోర్టు చీఫ్ జస్టిస్ మనీంద్ర మోహన్ శ్రీవాస్తవను మద్రాస్ హైకోర్టుకు పంపించారు. అలాగే త్రిపుర సీజే జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్‌ను

### కుండపోత వర్షాలు..
### న్యూయార్క్, న్యూజెర్సీలను ముంచెత్తిన వరదలు

ఈశాన్య, మధ్య–అట్లాంటిక్ ప్రాంతాల్లో కురిసిన కుండపోత వర్షాల కారణంగా న్యూయార్క్, ఉత్తర న్యూజెర్సీలలో ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. దీంతో న్యూజెర్సీ గవర్నర్ ఫిల్ మర్ఫీ సోమవారం రాత్రి రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. "రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, అధిక వర్షపాతం కారణంగా అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తున్నాను. దయచేసి ఇళ్లలోనే ఉండండి, అనవసర ప్రయాణాలు మానుకోండి. న్యూజెర్సీవాసులు సురక్షితంగా ఉండండి" అని ఎక్స్‌లో పేర్కొన్నారు. నేషనల్ వెదర్ సర్వీస్ (ఎన్‌డబ్ల్యూఎస్) న్యూయార్క్ సిటీలోని మాన్‌హటన్, బ్రూక్లిన్, క్వీన్స్, బ్రాంక్స్, స్టేటెన్ ఐలాండ్‌లకు ఆకస్మిక వరద హెచ్చరికలు జారీ చేసింది. నేటి సాయంత్రం నాటికి స్టేటెన్ ఐలాండ్‌లో 1.7 అంగుళాలు, మాన్‌హటన్‌లోని చెల్సియా పరిసరాల్లో 1.5 అంగుళాల వర్షం కురిసినట్టు నమోదైంది. రాత్రి వరకు వర్షం కొనసాగే అవకాశం ఉందని ఎన్‌డబ్ల్యూఎస్ హెచ్చరించింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు న్యూయార్క్ సిటీ మెట్రో వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయి. మన్‌హటన్‌లోని 28వ స్ట్రీట్ సబ్‌వే స్టేషన్‌లో వరద నీరు టికెట్ టర్న్‌స్టైల్‌ల వద్దకు చేరింది. కొన్ని సబ్‌వే లైన్లలో సర్వీసు నిలిచిపోయింది. క్వీన్స్‌లోని రిచ్‌మండ్ హిల్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా అంతరాయం కారణంగా దాదాపు 1,000 మంది ప్రభావితమయ్యారు. లాగ్వార్డియా, నెవార్క్ లిబర్టీ విమానాశ్రయాలలో విమానాలు ఆలస్యమయ్యాయి. జాన్ ఎఫ్. కెన్నెడీ విమానాశ్రయంలో కూడా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. న్యూజెర్సీలోని స్కాచ్ ప్లెయిన్స్, యూనియన్ కౌంటీలలో వాహనాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. రెస్క్యూ టీంలు ఫ్రంట్‌లోడర్‌లను ఉపయోగించి ప్రయాణికులను సురక్షితంగా తరలించాయి.

## ఓటర్ల నమోదు పేరుతో పౌరసత్వ గుర్తింపు



బీహార్‌లో ఓటర్ల నమోదు పేరుతో ఎన్నికల కమిషన్ దొడ్డిదారిన పౌరసత్వ గుర్తింపు ప్రక్రియను చేపట్టిందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు విజయవాడ బాలోత్సవ భవన్లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని అన్నారు. సుప్రీం కోర్టులో కేసు ఉండగానే ఇతర రాష్ట్రాలకు బీహార్ తరహా ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టాలని లేఖలు పంపించిన విషయాన్ని ఆయన పేర్కొన్నారు. తక్షణం ఇటువంటి చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బీహార్లో తాము చేపట్టిన ఎస్ఐఆర్‌లో నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ ప్రజలు ఉన్నట్టు తేలిందని ఎన్నికల కమిషన్ ప్రకటించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఓటర్ల నమోదు ప్రక్రియకు పరిమితం కాకుండా పౌరసత్వ గుర్తింపు చేపట్టినట్టు ప్రకటనలు చేయడం సరికాదని తెలిపారు. సుప్రీం కోర్టు సూచనలకు అనుగుణంగా ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టాలని అన్నారు 28వ తేదీ నాటి విచారణ ఏమవుతుందో తేలకముందే బీహార్ తరహా ఎస్ఐఆర్ చేపట్టాలని అన్ని రాష్ట్రాలకు ఎన్నికల కమిషన్ సూచించడం బీజేపీ అనుకూల చర్య తప్ప మరొకటి కాదని చెప్పారు.. ఎన్నికల కమిషన్ హడావుడి రాజ్యాంగ వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం లేకుండా చేసే విధంగా ఉందని పేర్కొన్నారు.

## విదర్భ రీజియన్‌లో వరదలు..8 మంది మృతి

ఈనెల 8, 9 తేదీల్లో ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురియడంతో వరదలు సంభవించి విదర్భ రీజియన్‌లో ఎనిమిది మంది మృతి చెందారు. తూర్పు ప్రాంతం నాగపూర్, అమరావతి డివిజన్లలో ఎడతెరిపి లేని వానలతో ఇళ్లు ఆస్తులు ధ్వంసమై పంటలు దెబ్బతిని అపారనష్టం సంభవించింది. నాగపూర్, వార్ధా, గోండియా, భాండ్రా, గడ్చిరోలి, చంద్రాపూర్ జిల్లాల్లో వరదలు ముంచెత్తాయి. బాధితులకు తక్షణం సహాయం అందేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ సహాయ కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర వైపరీత్యాల నివారణ నిర్వహణ మంత్రి గిరీష్ మహాజన్ సోమవారం అసెంబ్లీలో ప్రకటించారు. మే 30 తీర్మానం ప్రకారం ఇళ్లు కూలిపోయిన బాధితులకు ఆర్థిక సహాయం అందించడమైందని, ఇంకా 2023 జులై 28 తీర్మానం ప్రకారం బాధితులైన షాపుల యజమానులకు, వ్యాపారులకు, వంటపాత్రలు, దుస్తులు తదితర నిత్యావసరాలు అందించడానికి గడువు పొడిగించినట్టు చెప్పారు. వర్షాలు, వరదల కారణంగా 20,854 హెక్టార్ల పంటభూములు దెబ్బతిన్నాయని, 29,920 మంది రైతులు బాధితులయ్యారని తెలిపారు. " నాగపూర్ డివిజన్‌లో ఏడుగురు మృతి చెందారు. నలుగురు గాయపడ్డారు. 1927 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. 40 ఇళ్లు పూర్తిగా కూలిపోయాయి.,209 పశువుల పాకలు దెబ్బతిన్నాయి. 715 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించడమైంది.

## బాలీవుడ్ సింగర్ పై హత్యాయత్నం

హర్యానాలోని గురుగ్రామ్‌లో బాలీవుడ్ గాయకుడు రాహుల్ ఫజిల్పూరియాపై హత్యాయత్నం జరిగింది. స్థానిక ఎస్‌పిఆర్ రోడ్డులో సోమవారం సాయంత్రం జరిగిన ఘటనలో సింగర్ సురక్షితంగా తప్పించుకున్నారు. ఆయన ప్రయాణిస్తున్న వాహనంపై ఓ గుర్తు తెలియని వ్యక్తి రెండు మూడు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఘటనలో ఎవరికీ ఏమీ కాలేదు. 2024 లోక్‌సభ ఎన్నికలలో రాహుల్ ఇక్కడి నుంచి జననాయక్ జనతా పార్టీ (జెజెపి) అభ్యర్థిగా పోటీ చేసి బిజెపికి చెందిన ముఖేష్ శర్మ చేతిలో ఘోరంగా ఓడారు. తన పలురకాల పాటలతో ఫజిల్పూరియాకు ఇన్‌స్టాగ్రామ్‌లో పది లక్షలకు పైగా .మంది ఫాలోయర్స్ ఉన్నారు. బిగ్‌బాస్ ఓటిటి 2 విజేత ఎల్విష్ యాదవ్‌కు ఈ గాయకుడు సన్నిహితుడు. ఎల్విష్ యాదవ్ రేవ్ పార్టీల్లో పాము విషం వాడుతున్నాడని 2o23లో ప్రచారం జరిగింది. ఈ కేసులో విచారణ దశలో ఎల్విష్ తనకు స్నేక్ విషం ఈ సింగర్ నుంచి అందిందని వెల్లడించాడు. ఇప్పటి కాల్పుల ఘటనకు ఈ కేసుకు సంబంధం ఉందా లేదా అనేది తేలాల్సి ఉంది.

# చక్కని ఆరోగ్యం



## జామపండ్లు మీకూ ఇష్టమా? వీరికి విషంతో సమానం

కొద్దిగా వగరు, మరికాస్త పులుపు, ఇంకాస్త తీపి.. రుచులతో జామ పండ్లు తినేందుకు భలేగా ఉంటాయి. జూలై మొదలు సెప్టెంబర్ వరకు మార్కెట్లలో జామపండ్లు దర్శనమిస్తాయి. జామపండ్ల సీజన్ వచ్చేసింది. కొద్దిగా వగరు, మరికాస్త పులుపు, ఇంకాస్త తీపి.. రుచులతో జామ పండ్లు తినేందుకు భలేగా ఉంటాయి. జూలై మొదలు సెప్టెంబర్ వరకు మార్కెట్లలో జామపండ్లు దర్శనమిస్తాయి. అందుకే వీటిని పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఎంతో ఇష్టంగా తింటారు. రుచి మాత్రమే కాదు దాని ఆరోగ్య ప్రయోజనాలు, సరసమైన ధర కారణంగా ఈ పండును పేదవాడి ఆపిల్ అని పిలుస్తారు. ఈ పండు పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఆపిల్ మాదిరి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అయితే కొన్ని రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు జామపండును ఎక్కువగా తినకూడదని అంటున్నారు . ఎందుకో తెలుసా? జామపండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. నారింజ కంటే నాలుగు రెట్లు ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వాటిలోని విటమిన్ ఎ కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వీటిలో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. జామపండ్లలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. కణాలను రక్షిస్తాయి. క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడతాయి. అయితే, కొన్ని రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు జామపండ్లను తినకూడదు. ఇటీవలి కాలంలో కిడ్నీ సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయి. కాబట్టి జామపండ్లను తినేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. జామపండ్లలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. కిడ్నీ సమస్యలతో బాధపడేవారు అదనపు పొటాషియాన్ని సమర్థవంతంగా ఫిల్టర్ చేయలేరు. కాబట్టి కిడ్నీ సమస్యలు ఉన్నవారు జామపండ్ల తినడానికి ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. జామపండ్లలో ఫ్రక్టోజ్ తో పాటు విటమిన్ సి కూడా ఎక్కువగా ఉంటుంది. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలతో బాధపడేవారికి సమస్యలు వస్తాయి. వీటిని తినడం వల్ల ఉబ్బరం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలు పెరుగుతాయి. ముఖ్యంగా రాత్రిపూట వీటిని తీసుకోవడం వల్ల సమస్యలు మరింత పెరుగుతాయి. జామపండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మంచిది. ఇప్పటికే కడుపు నొప్పి, విరేచనాలు, తీవ్రమైన మలబద్ధకం ఉన్నవారు వీటిని ఎక్కువగా తినడం వల్ల జీర్ణవ్యవస్థపై ప్రభావం

## కాకర ఆరోగ్యానికి మంచిదే.. కానీ వీరికి మాత్రం విషంతో సమానం!

కాకర ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. ముఖ్యంగా డయాబెటిస్ తో బాధపడేవారికి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అందుకే దీనిని తరచుగా ఆహారంలో భాగంగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. ఇందులో అనేక రకాల పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కేలరీలు, ప్రోటీన్, కొవ్వు, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, అలాగే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. కాకరకాయ విటమిన్ సికి అద్భుతమైన మూలం.ఒక కప్పు కాకరలో విటమిన్ సి దాదాపు 41.5 గ్రాములు ఉంటుంది. ఇందులో మంచి మొత్తంలో ఫోలేట్ కూడా ఉంటుంది. ఇది విటమిన్ B9 సహజ రూపం. ఇది కణాల పెరుగుదల, అభివృద్ధికి అవసరం. అంతేకాకుండా కాకరకాయలో సోడియం ఎక్కువగా ఉంటుంది. ఇందులో పాలకూర కంటే రెండు రెట్లు ఎక్కువ కాల్షియం, అరటిపండ్ల కంటే రెండు రెట్లు ఎక్కువ పొటాషియం ఉంటుంది. కాకరకాయలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అవి కణాలను మంట, ఆక్సీకరణ నష్టం నుంచి రక్షిస్తాయి. కానీ కొంతమంది కాకరకాయ తినడం వల్ల మేలు కంటే హాని ఎక్కువగా జరుగుతుంది. ఇందులోని అధిక పోషకాలు కారణం. జీర్ణ సమస్యలు, వాంతులు, విరేచనాలతో బాధపడేవారు కాకరకాయ తినకుండా



ఉండాలి. ఎందుకంటే ఇది అటువంటి సమస్యలను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది. అలాగే, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారు కాకరకాయకు దూరంగా ఉండాలి.శారీరకంగా బలహీనంగా ఉన్నవారు ఎక్కువ కాలం ఉపవాసం ఉన్నవారు, శస్త్రచికిత్సల కారణంగా రక్తం కోల్పోయిన వారు కూడా కాకరకాయ తినకూడదు. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తీవ్రంగా తగ్గిస్తుంది. ఫలితంగా తలతిరగడం, మూర్ఛపోవడం వంటి సమస్యలు సంభవించవచ్చు.ఇన్సులిన్, డయాబెటిస్, ఇతర మందులు తీసుకునే వ్యక్తులు కాకరను మితంగా తీసుకోవాలి. లేకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా తగ్గవచ్చు. కొన్ని మందులు తీసుకునే వారికి కాకరకాయ తినడం వల్ల జీవక్రియ ప్రక్రియ దెబ్బతింటాయి. అందువల్ల ఏవైనా సమస్యలకు మందులు తీసుకునేటప్పుడు వైద్యుడిని సంప్రదించిన తర్వాతే కాకర తీసుకోవడం మంచిది. మూత్రపిండాలు, కాలేయ సమస్యలతో బాధపడేవారు కాకర అధికంగా తినకూడదు.

## వర్షకాలంలో ఈ పండ్లు తిన్నారో రోగాలకు రెడ్ కార్పెట్ పరిచినట్లే..



వర్షాకాలంలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి, వైరల్ జ్వరం వంటి సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. నిజానికి వర్షాకాలంలో, తేమ, దుమ్ము, బ్యాక్టీరియా, వైరస్‌ల వేగవంతమైన పెరుగుదలకు దారితీస్తుంది. ఇది ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే ఈ సీజన్‌లో మనం తీసుకునే ఆహారం గురించి కొంచెం జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్యానికి మంచి పండ్లను తింటాము. వర్షాకాలం ప్రారంభమైంది. ఈ సమయంలో పిల్లలు, వృద్ధుల ఉన్న ఇళ్లలో చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే ఈ సీజన్‌లో వ్యాధులు దాడి చేసే అవకాశం ఉంది. వాటిలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి, వైరల్ జ్వరం వంటి సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. నిజానికి వర్షాకాలంలో, తేమ, దుమ్ము, బ్యాక్టీరియా, వైరస్‌ల వేగవంతమైన పెరుగుదలకు దారితీస్తుంది. ఇది ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే ఈ సీజన్‌లో మనం తీసుకునే ఆహారం గురించి కొంచెం జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్యానికి మంచి పండ్లను తింటాము. కానీ వర్షాకాలంలో కొన్ని పండ్లను తినకూడదని నిపుణులు అంటున్నారు. ఈ పండ్లు తినడం ఆరోగ్యానికి మరింత హానికరమట. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు అధికంగా ఉండే పండ్లను ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తాయి. పుచ్చకాయ: ఈ పండ్లు వేసవిలో ఎక్కువగా లభిస్తాయి. వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందుకే వర్షాకాలంలో తేమతో కూడిన వాతావరణానికి ఇవి మంచివి కావు. ఇవి సులభంగా బ్యాక్టీరియాతో కలిసిపోయి కడుపు సంబంధిత సమస్యల ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ పండును ఎక్కువగా ఇష్టపడితే, అవి తాజాగా ఉన్నప్పుడు మాత్రమే తినండి. వాటిని కోసి రోజంతా తినకండి. లేదా ఫ్రిజ్‌లో ఉంచవద్దు. ఇది ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతుంది. మామిడి పండ్లు: సాధారణంగా మామిడి పండ్లు వేసవిలో రారాజు. కానీ అవి వర్షాకాలంలో కూడా మనకు తినడానికి అందుబాటులో ఉంటాయి. కానీ మామిడి పండ్లు తినే వారి సంఖ్య ఏ కాలంలోనూ తగ్గదు. కాబట్టి గుర్తుంచుకోండి, వర్షాకాలంలో వచ్చే మామిడి పండ్లలో అధిక స్థాయిలో బ్యాక్టీరియా, శిలీంధ్రాలు ఉంటాయి. ఈ కారణంగా మామిడి పండ్లను తినడం సురక్షితం కాదు. అందుకే వర్షాకాలంలో మామిడి పండ్లను నివారించాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.లిచీ: లీచీలను చాలా మంది ఇష్టంగా తింటారు. కానీ వర్షాకాలంలో వాటిని తినడం మంచిది కాదు. ఎందుకంటే వాటిలో బ్యాక్టీరియా, ఇతర వ్యాధికారకాలు ఉండవచ్చు. అవి వర్షాకాలంలో ఆహార సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. వర్షాకాలంలో వాటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి.

## బీట్ రూట్‌ను ఎలా తింటే ఆరోగ్యానికి మంచిది..?




బీట్‌రూట్ తినడం వల్ల శరీరానికి ఎన్నో పోషకాలు అందుతాయి. రక్తహీనతతో బాధపడేవారు బీట్‌రూట్ తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనాలు ఉన్నాయి. బీట్‌రూట్‌ను చాలా మంది రకరకాలుగా తీసుకుంటారు. బీట్‌రూట్.. శరీరానికి అవసరమైన పోషకాలను అందించే కూరగాయ. చాలా మంది దీనిని లైట్ తీసుకుంటారు. కానీ దీంతో ఎన్నో ఆరోగ్య ప్రయోనాలు ఉన్నాయి. ఫోలేట్, ఐరన్, పొటాషియం, విటమిన్ సి పుష్కలంగా ఉన్న ఈ కూరగాయను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. 100 గ్రాముల బీట్‌రూట్‌లో 43 కేలరీలు, 9.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 2.8 గ్రాముల ఫైబర్, 6.8 గ్రాముల చక్కెర, 1.6 గ్రాముల ప్రోటీన్ మరియు 0.2 గ్రాముల కొవ్వు ఉంటాయి. కానీ బీట్ రూట్ ఎలా తింటే మంచిది..? అనే డౌట్స్ చాలా మందిలో ఉన్నాయి. అంటే బీట్ రూట్ ఉడికించి తింటే మంచిదా..? లేక వండుకుని తింటే మంచిదా..? అనే సందేహాలు వస్తుంటాయి. దీనికి సంబంధించిన ఆరోగ్య నిపుణులు ఆసక్తికర విషయాలు చెప్పారు. ఉడికించిన బీట్‌రూట్‌ను ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బీట్‌రూట్ ఉడికించినప్పుడు దానిలోని ఫైబర్ మృదువుగా మారుతుంది. అందువల్ల అది త్వరగా జీర్ణమవుతుంది. గుండె ఆరోగ్యం, ఆక్సిజన్, కండరాల పనితీరును మెరుగుపరిచే పొటాషియం, ఐరన్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన మినరల్స్ నిలుపుకోవడానికి బీట్‌రూట్‌ను ఉడికించడం మంచిది. ఉడికించిన బీట్‌రూట్ తినడం వల్ల శరీరానికి అవసరమైన నైట్రేట్లు లభిస్తాయి. ఇది రక్తపోటును తగ్గించడంతో పాటు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం. దీనిలోని ఫోలేట్ కణాల పెరుగుదలకు, గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. బీట్‌రూట్‌ను పచ్చిగా తినడం వల్ల వాపు తగ్గుతుంది. దానిలోని యాంటీఆక్సిడెంట్లు, బీటాలైన్‌ల కారణంగా ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రిలీఫ్‌ను ఇస్తుంది. పచ్చిగా తినడం వల్ల శరీరానికి ఎక్కువ విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. పచ్చి బీట్‌రూట్ చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఆరోగ్యానికి ఉడికించిన లేదా పచ్చి బీట్‌రూట్.. రెండింటిలో ఏది మంచిది..? అని అంటే.. రెండూ ఆరోగ్యానికి మంచివి అని నిపుణులు చెబుతున్నారు. కానీ దీనిని పచ్చిగా తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని సూచిస్తున్నారు. పచ్చి బీట్‌రూట్ శరీరానికి విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లతో సహా మరిన్ని పోషకాలను అందిస్తుంది. ఉడికించిన బీట్‌రూట్‌లో ఫైబర్ మృదువుగా ఉంటుంది. త్వరగా జీర్ణం అవుతుంది.

## టీ ఎక్కువగా తాగుతున్నారా..

టీ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా టీ తాగుతుంటారు. మరీ ముఖ్యంగా ఆఫీసుల్లో పని చేసే వారు రోజుకు రెండు లేదా మూడు సార్లు టీ తాగుతుంటారు. అయితే నిపుణులు మాత్రం ఎక్కువగా టీ తాగకూడదని చెబుతుంటారు. ఉదయం అయ్యిందంటే చాలు చాలా మంది టీ తాగడానికి ఎక్కువ ఆసక్తి కనబరుస్తారు. కొంత మంది అయితే టీ తాగనిదే రోజుగడవ నట్లు ఉంటుందని చెబుతుంటారు. ఇంకొందరు తప్పకుండా ప్రతి రోజూ ఉదయం కప్పు కాఫీతాగినిదే తల నొప్పిగా ఉంటుందంటారు. అలా చాలా మంది టీకి అలవాటు పడిపోయారు. అయితే టీ తాగడం మంచిదే అయినప్పటికీ అతిగా తాగడం వలన అనేక రకాలైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నదంట. ప్రస్తుతం వర్షకాలం. ఈ సీజన్‌లో ఎక్కువ తేమగా ఉంటుంది. అంతే కాకుండా వాతావరణం కూడా చాలా చల్లగా ఉండటంతో చాలా మంది ఎక్కువగా టీ తాగడానికి ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. కానీ టీ ఎక్కువగా తాగకూడదంట. కనీసం రోజుకు రెండు లేదా మూడు కప్పుల టీ తాగడం ఆరోగ్యానికి ప్రమాదకరం కాదు, కానీ అంతకు మించి తాగడం వలన ఐరన్ లోపం, నిద్రలేమి, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయంట. అదే విధంగా ఎక్కువగా టీ తాగడం వలన కొందరిలో తల తిరగం, రక్తపోటు పెరగడం వంటి సమస్యలు ఎక్కువవుతాయని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. కొందరు ఎక్కువ మోతాదులో బ్లాక్ టీ లేదా టీ తీసుకుంటుంటారు. కానీ దీని వలన ఇది గుండెపై తీవ్ర ప్రభావం చూపుతుందంట. అధికంగా టీ తాగడం వలన కొన్ని సార్లు ఇది శరీరంలోని అనేక సమస్యలకు కారణం అవుతుంది. మరీ ముఖ్యంగా చేతులు వణకడం, ఆందోళన వంటి సమస్యలు తలెత్తుతాయంట. అంతే కాకుండా పరగడుపున టీ తాగడం వలన ఇది జీర్ణక్రియ సమస్యలను తీసుకొస్తుంది.అలాగే టీ అధికంగా తాగడం వలన ఎముకలు బలహీన పడుతాయంట. టీ అధికంగా తాగితే కాల్షియం లోపం ఏర్పడుతుందంట. దీని వలన ఎముకలు బలహీన పడటమే కాకుండా ఎముకలు విరిగే ప్రమాదం కూడా లేకపోలేదంటున్నారు నిపుణులు. అలాగే ఎక్కువగా టీ తాగడం వలన ఆందోళన పెరగడం, గుండె వేగంగా కొట్టుకోవడం, రక్త పోటు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయంట. అంతే కొంత మంది బరువు తగ్గిపోతారంట. అందువలన వీలైనంత వరకు టీని తక్కువ మోతాదులో తీసుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.

## ప్రాణాలు తీసే ప్లేట్‌లెట్స్ లోపం..




ఆరోగ్యమే మహాభాగ్యం. మన శరీరం ఇచ్చే సూచనలను చాలా సార్లు నిర్లక్ష్యం చేస్తుంటాం. ఇది భవిష్యత్తులో తీవ్ర ఆరోగ్య ప్రమాదాలకు దారి తీయవచ్చు. అలాంటి ఒక పరిస్థితే రక్తంలో ప్లేట్‌లెట్ సంఖ్య తగ్గడం. రక్తంలో ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలు, ప్లేట్‌లెట్స్ అనే మూడు రకాల కణాలు ఉంటాయి. ఇవి ప్లాస్మా ద్రవంలో తేలుతూ ఉంటాయి. శరీరానికి గాయం అయినప్పుడు ప్లేట్‌లెట్స్ రక్తాన్ని గడ్డలుగా మారుస్తాయి. దీంతో, రక్తస్రావం ఆగుతుంది. ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గితే రక్తం గడ్డకట్టదు. ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రక్తంలో ప్లేట్‌లెట్స్ తక్కువగా ఉన్న ఈ పరిస్థితిని థ్రోంబోసైటోపెనియా అంటారు. ప్లేట్‌లెట్ సంఖ్య తగ్గినప్పుడు శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వీటిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్లేట్‌లెట్ కౌంట్ అంటే రక్తంలో రక్త ఫలకాల సంఖ్యను కొలిచే పరీక్ష. ఆరోగ్యకరమైన పెద్దవారిలో సాధారణంగా ప్రతి మైక్రోలీటర్ రక్తానికి 1,50,000 నుంచి 4,50,000 ప్లేట్‌లెట్స్ ఉండాలి. స్త్రీలలో: సుమారు 1,50,000 నుంచి 3,50,000 వరకు ఉండాలి. వయసు, లింగాన్ని బట్టి ఈ సంఖ్యలో స్వల్ప తేడాలు కనిపిస్తాయి. 64 ఏళ్లు పైబడిన వారిలో సగటు సాధారణ విలువ 1,50,000 కంటే కాస్త తక్కువగా ఉండవచ్చు. చాలా మంది డెంగ్యూ వస్తేనే ప్లేట్‌లెట్ సంఖ్య తగ్గుతుందని భావిస్తారు. అయితే, డెంగ్యూ మాత్రమే కాదు ప్లేట్‌లెట్ సంఖ్య తగ్గడానికి అనేక ఇతర కారణాలు సైతం ఉంటాయి. విటమిన్ బి12, ఫోలేట్, ఐరన్ వంటి పోషకాలు తక్కువ అవ్వడం కూడా ప్లేట్‌లెట్ సంఖ్య తగ్గడానికి ఒక కారణం నిపుణులు చెబుతున్నారు. తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్ ఉన్నప్పుడు కనిపించే లక్షణాలు శరీరంలో ప్లేట్‌లెట్స్ తక్కువ ఉన్నప్పుడు కొన్ని స్పష్టమైన లక్షణాలు కనిపిస్తాయి. చిన్న గాయాలు సైతం తీవ్ర రక్తస్రావం కలిగిస్తాయి.చర్మంపై చిన్న నీలం, ఎరుపు, ఊదా రంగు గుర్తులు (చిన్న చిన్న రక్తస్రావాల వల్ల) కనిపిస్తాయి.ముక్కు నుంచి లేదా చిగుళ్ళ నుంచి ఎక్కువగా రక్తం కారుతుంది.మలం నల్లగా మారడం లేదా రక్తం కనిపించడం.ఎరుపు లేదా గులాబీ రంగు మూత్రం.రక్తంతో వాంతులు అవ్వడం.స్త్రీలకు పీరియడ్స్ సమయంలో అసాధారణంగా రక్తస్రావం పెరగడం.తీవ్రమైన తలనొప్పి. కండరాలు లేదా కీళ్లలో నిరంతర నొప్పి. బలహీనంగా, తల తిరుగుతున్నట్లు అనిపించడం. ప్లేట్‌లెట్స్ సంఖ్య పెరగాలంటే ఏం చేయాలి? శరీరంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య పెంచడానికి కొన్ని ఆహారాలు సహాయపడతాయి: పోషకాలు: ఫోలేట్, విటమిన్-బి12, విటమిన్-సి, విటమిన్-డి, విటమిన్-కె సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి.

బొప్పాయి:

ప్లేట్‌లెట్స్ పరిమాణం పెంచడానికి బొప్పాయిని ఆహారంలో చేర్చుకోవచ్చు. అధ్యయనాల ప్రకారం, బొప్పాయి ఆకులు ప్లేట్‌లెట్స్ సంఖ్య, ఎర్ర రక్త కణాలు పెంచడానికి సహాయపడతాయి. ఈ ఆకులను మరిగించి రసం తాగడం ప్రయోజనకరంగా ఉంటుంది.

# సినిమా

## ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రంపై స్టే.. పిటీషన్ విచారణకు సుప్రీంకోర్టు ఆమోదం




న్యూఢిల్లీ: ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రం రిలీజ్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ స్టేను సవాల్ చేస్తూ ఇవాళ చిత్ర నిర్మాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అత్యవసరంగా తమ పిటీషన్‌పై విచారణ చేపట్టాలని కోరారు. అయితే ఆ సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది. బుధవారం లేదా మరుసటి రోజు.. ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రం స్టేపై విచారణ జరపనున్నట్లు జస్టిస్ సూర్య కాంత్, జోయ్‌మల్యా బగ్చీతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది. ఉదయ్‌పూర్ ఫైల్స్:కన్నయ్య లాల్ టేలర్ మర్డర్ టైటిల్‌తో ఈనెల 11వ తేదీన సినిమాను రిలీజ్ చేయాలని భావించారు. వాస్తవానికి ఆ సినిమాకు సీబీఎఫ్‌సీ సర్టిఫికేట్ వచ్చింది. కానీ ఆ ఫిల్మ్‌ను ప్రదర్శించరాదు అని ఢిల్లీ హైకోర్టు రిలీజ్‌పై స్టే ఇచ్చింది. సినిమాను పర్మనెంట్‌గా బ్యాన్ చేయాలని కోరుతూ కొందరు అభ్యరిస్తున్నారని, దీనిపై కేంద్రం నిర్ణయం తీసుకోవాలని, అప్పటి వరకు ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రాన్ని రిలీజ్ చేయకుండా స్టే ఇస్తున్నామని ఢిల్లీ హైకోర్టు జూలై 10వ తేదీన కోర్టులో పేర్కొన్నది. సమాజంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ ఫిల్మ్‌ను బ్యాన్ చేయాలని హైకోర్టు అభిప్రాయపడింది. జామియత్ ఉలామా ఇ హింద్ అద్యక్షుడు, దారుల్ ఉలూమ్ దియోబాండ్ ప్రిన్సిపాల్ మౌలానా అర్షద్ మదాని ఫిల్మ్‌పై బ్యాన్ విధించాలని తన పిటీషన్‌లో కోరాడు. జూన్ 26వ తేదీన రిలీజైన ట్రైలర్‌లో అభ్యంతరకరమైన డైలాగ్‌లు ఉన్నాయని పిటీషన్‌లో పేర్కొన్నాడు. పిటీషనర్ల కోసం జూలై 9న చిత్రాన్ని ప్రదర్శించాలని హైకోర్టు తన తీర్పులో నిర్మాతలను ఆదేశించింది. ఉదయ్‌పూర్‌కు చెందిన టేలర్ కన్నయ్య లాల్‌ను 2022 జూన్‌లో మర్డర్ చేశారు. మొహమ్మద్ రియాజ్, మొహమ్మద్ గౌస్ ఆ హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మహమ్మద్ ప్రవక్తపై బీజేపీ నేత నుపుర్ శర్మ చేసిన వ్యాఖ్యలకు చెందిన అంశాన్ని కన్నయ్య లాల్ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన నేపథ్యంలో అతన్ని హతమార్చారు. ఎన్ఐఏ పోలీసులు ఈ కేసు విచారిస్తున్నారు. యూఏపీఏ కింద నిందితులపై కేసు పెట్టారు. జైపూర్‌లోని ఎన్ఐఏ కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉన్నది.



## కిరణ్ అబ్బవరం బర్త్ డే స్పెషల్ .. అంచనాలు పెంచిన గ్లింప్స్

టాలీవుడ్‌లో హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా వైవిధ్యమైన సినిమాలు చేస్తున్న హీరో కిరణ్ అబ్బవరం. రాజావారు రాణిగారు సినిమాతో తెలుగుతెరకు పరిచయం అయిన ఈ కుర్ర హీరో మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్నాడు. ఇక ఆ తరువాత ఏడాదికి నాలుగైదు సినిమాలు రిలీజ్ చేయడం మొదలుపెట్టాడు. అయితే కిరణ్ సినిమాల్లో కొత్తదనం లేదని ప్రేక్షకులు పలు విమర్శలు చేశారు. దాంతో తాను చేసిన తప్పేంటో తెలుసుకున్న కిరణ్ ఒక ఏడాది గ్యాప్ తీసుకొని.. లుక్, కథ అన్ని మార్చి క సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా భారీ విజయాన్ని అందుకోవడంతో కిరణ్ వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులని అలరించే ప్రయత్నం చేస్తున్నాడు. ఇప్పటికే – ర్యాంప్ సినిమా సెట్స్ మీద ఉండగా.. ఇటీవల మరో సినిమాను ప్రకటించాడు. . రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు బేబీ డైరెక్టర్ సాయి రాజేష్ కథను అందిస్తున్నాడు. ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాకు చెన్నై లవ్ స్టోరీ అనే టైటిల్ ను ఖరారు చేశారు. ఇందులో గౌరీ ప్రియ హీరోయిన్ గా నటిస్తుంది. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన ఒక చిన్న గ్లింప్స్ విడుదల కాగా, ఆ గ్లింప్స్ తోనే మణిశర్మ సినిమాపై అంచనాలు పెంచాడు. ఇక ఈ రోజు కిరణ్ అబ్బవరం బర్త్ డే సందర్భంగా కె ర్యాంప్ సినిమాకి సంబంధించి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇందులో కిరణ్ బాడీ లాంగ్వేజ్, స్టైల్ చూస్తుంటే మూవీ మంచి హిట్ సాధించడం ఖాయం అంటున్నారు. గ్లింప్స్ ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది.

## సినీ ఇండస్ట్రీలో మరో విషాదం..! అలనాటి నటీమణి సరోజాదేవి కన్నుమూశారు..





వెండితెరను ఏలిన అలనాటి నటీమణి సరోజాదేవి కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో సరోజాదేవి తుదిశ్వాస విడిచారు. ఎన్టీఆర్, ఎంజీఆర్, ఏఎన్నార్‌తో నటించారామె.. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళం, హిందీ భాషల్లో 200 సినిమాలకుపైగా సరోజాదేవి నటించి మెప్పించారు. 1938 జనవరి 7న సరోజాదేవి జన్మించారు. సరోజా దేవి 1955లో 'మహాకవి కాళిదాస' చిత్రం ద్వారా నటనా రంగ ప్రవేశం చేసింది. ఆ సమయంలో ఆమెకు 17 సంవత్సరాలు. పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాలు సరోజాదేవిని వరించాయి. బడిపంతులు, భూకైలాస్, సీతారామ కల్యాణం, కష్టసుఖాలు వంటి సూపర్‌హిట్ సినిమాల్లో ఆమె నటించారు. జగదేకవీరుని కథ, ఇంటికి దీపం ఇల్లాలే, పవిత్ర ప్రేమ, శ్రీకృష్ణార్జున యుద్ధము, దానవీర శూర కర్ణ, ఆత్మబలం వంటి సినిమాలతో ఆమె ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయారు. సరోజాదేవి మరణం పై టాలీవుడ్ సెలబ్రెటీలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. సరోజాదేవి 1967లో హర్షను వివాహం చేసుకుంది. ఆమె భర్త 1986లో మరణించారు. ఇప్పుడు సరోజాదేవి అంత్యక్రియలు ఆమె భర్త హర్ష సమాధి పక్కనే జరగనున్నాయి.సరోజాదేవికు 87 సంవత్సరాలు. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సరోజా దేవి కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత వ్యాధులతో బాధపడుతోంది. ఆమె ఆరున్నర దశాబ్దాలుగా చిత్ర పరిశ్రమలో ఉన్నారు.



## ఆ సినిమా కోసం కేవలం పది రోజుల్లో పది కిలోల బరువు తగ్గిన శింబు

తమిళ సినీ పరిశ్రమలో తన టాలెంట్‌తో ఎంతగానో ఆకట్టుకుంటున్న నటుడు శిలంబరసన్ అలియాస్ శింబు. కొన్నేళ్ల క్రితం వరకూ వ్యక్తిగత వివాదాలతో, కెరీర్ లో అంతగా ఎదగలేకపోయాడు. ఇప్పుడు మాత్రం తన దృష్టి అంతా సినిమాలపై ఉంచుతూ చాలా డెడికేషన్‌తో వైవిధ్యమైన సినిమాలు చేస్తున్నాడు. తాజాగా శింబు, పేరున్న దర్శకుడు వెట్రిమారన్ దర్శకత్వంలో ఓ భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నాడు. గతంలో ధనుష్‌తో కలిసి వడ చెన్నై వంటి కల్ట్ క్లాసిక్‌ను తెరకెక్కించిన వెట్రిమారన్, అదే బ్యాక్‌డ్రాప్‌తో శింబు కోసం కొత్త కథను సిద్ధం చేశాడు. ఈ సినిమా కోసం వెట్రిమారన్, వడ చెన్నై రైట్స్‌ను కూడా ధనుష్ నుంచి అధికారికంగా తీసుకున్నట్లు సమాచారం. ఇందులో ఆసక్తికర అంశం ఏంటంటే, ఈ సినిమాలోని పాత్ర కోసం శింబు కేవలం 10 రోజుల్లో 10 కిలోల బరువు తగ్గాడు! ఇప్పటికే 'థగ్ లైఫ్'లో నాజూకు లుక్‌లో కనిపించిన శింబు, ఇప్పుడు వెట్రిమారన్ సినిమాలో మరింత బక్కగా కనిపించనున్నాడట. పాత్ర డిమాండ్ చేయడంతో శింబు కష్టపడి బరువు తగ్గాడు. శింబు బరువు సినిమాలోని పాత్రల కోసం తరచుగా మారుతూనే ఉంటుంది. కొన్ని పాత్రల కోసం బరువు పెరిగితే, మరికొన్నింటి కోసం బరువు తగ్గుతాడు. ఉదాహరణకు, 'మానాడు' సినిమా కోసం దాదాపు 30 కేజీల బరువు తగ్గాడు. మరొక సినిమా కోసం 13 కేజీలు తగ్గినట్టు సమాచారం.. అయితే, కొన్ని పాత్రల కోసం బరువు పెరిగే అవసరం కూడా ఉంటుంది, ఉదాహరణకు, 'అన్బానవన్ అసరాదవన్ అడంగదవన్' సినిమాలో ఒక వృద్ధుడి పాత్ర కోసం బరువు పెరిగారు. ఇప్పుడు వెట్రిమారన్ సినిమా కోసం ఏకంగా 10 కేజీల బరువు తగ్గాడు. చిత్రంలో శింబు పాత్ర అత్యంత నేచురల్‌గా ఉంటుందట. ఇంతకుముందు 'వడ చెన్నై 2' ధనుష్‌తో చేయాలని భావించిన వెట్రిమారన్, అది కుదరకపోవడంతో కొత్త కథను తీసుకుని, శింబుతో సినిమాను తెరకెక్కించబోతున్నాడు. ఇందులో మరో విశేషం ఏంటంటే, 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కూడా ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర పోషించనున్నాడు. ఈ సినిమాకు సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే రానుండగా, సెట్స్‌పైకి ఈ నెలాఖరులోపే వెళ్లే అవకాశం ఉంది. వచ్చే ఏడాది వేసవిలో సినిమాను విడుదల చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.



## కుందనపు బొమ్మలా రెజీనా..

అందాల ముద్దుగుమ్మ రెజీనా కసాండ్రా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే, పిల్లా నువ్వు లేని జీవితం సినిమాతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఈ బ్యూటీ తాజాగా, నులక మంచంతో బ్రౌన్ కలర్ లంగావోనీలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఇవి అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. బ్యూటీ రెజీనా కసాండ్రా గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. 2012లో శివ మనసులో శృతి సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుని, సైమా ఉత్తమ తొలి చిత్ర నటిగా అవార్డు అందుకుంది. ఇక ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరు ఫిదా అయిపోయారు. అంతలా తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఈ సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకు చాలా సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. దీంతో రెజీనా, రోటీన్ లవ్ స్టోరీ, పిల్లానువ్వు లేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్, పవర్, వంటి చాలా సినిమాల్లో నటించింది. ముఖ్యంగా పిల్లా నువ్వు లేని జీవితం మూవీతో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇక తెలుగులో సందీప్ కిషన్‌తో పలు సినిమాలు చేసింది. అయితే ఈ క్రమంలోనే ఈ బ్యూటీ ఈ హీరోతో ప్రేమలో ఉన్నట్లు అనేక వార్తలు వచ్చాయి. కానీ వీటన్నింటిని సందీప్ కిషన్ కొట్టిపారేస్తూ.. తాము మంచి స్నేహితులం అంటూ క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయినప్పటికీ రూమర్స్ మాత్రం ఆగడం లేదు. రెజీనా కసాండ్రా ప్రస్తుతం తెలుగులో ఎక్కువ సినిమాలు చేయకపోయినప్పటికీ, కోలీవుడ్‌లో మాత్రం వరసగా ఆఫర్స్ అందుకుంటూ బిజీగా గడుపుతున్నట్లు సమాచారం. అంతే కాకుండా ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బుల్లితెర డ్యాన్స్ షో ఢీలో జడ్జీగా వ్యవహరిస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా, బ్రౌన్ కలర్ లంగావోనీలో, నులక మంచం వద్ద అందంగా పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. ఇవి నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.

# ఏదో ఒకటి చేయాల్సిందే..

సోషల్ మీడియాలో కొందరు యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పోస్టుల కట్టడికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. సోషల్ మీడియాలో ఏం చేసినా.. ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయని మండిపడింది. ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కార్టూనిస్టు హేమంత్ మాలవీయ వేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దని హెచ్చరిస్తూ.. కార్టూనిస్టు హేమంత్ మాలవీయకు అరెస్టు నుంచి సుప్రీం కోర్టు రక్షణ కల్పించింది. అయితే ఇదే విధంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులను షేర్ చేస్తే..చట్టంప్రకారం అతడిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉందని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది.



ప్రధాని నరేంద్రమోదీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూనిస్టు హేమంత్ మాలవీయపై న్యాయవాది, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త వినయ్ జోషి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదయ్యింది. మాలవీయ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన విషయాలను అప్‌లోడ్ చేయడం ద్వారా హిందువుల మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని జోషి ఆరోపించారు. ఈ కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ.. హేమంత్ మాలవీయ మధ్యప్రదేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానం దానిని తోసిపుచ్చడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు.

# భూమిపైకి శుభాంశు శుక్లా

**వాషింగ్టన్:** అంతరిక్షంలో భారత కీర్తిపతాకను సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా నింగి నుంచి సగర్వంగా నేలకు తిరిగొచ్చాడు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో అడుగుపెట్టిన తొలి భారతీయునిగా చెరిగిపోని రికార్డును తన పేరిట లిఖించుకున్న శుభాంశు.. మరో ముగ్గురు సహచర వ్యోమగాములతో కలిసి సురక్షితంగా భూపైకి చేరుకున్నారు యాక్సియం-4 మిషన్ లో భాగంగా... అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు భూమిపైకి చేరుకున్నారు. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 2.50 నిమిషాలకు కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాల్లో ల్యాండింగ్ అయ్యారు. డ్రాగన్ స్పేస్ క్యాప్స్‌లో భూమి మీదకు చేరుకున్నారు. వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించేందుకు స్పేస్ ఎక్స్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఐఎస్ఎస్ నుంచి ఘనంగా వీడ్కోలు

ఐఎస్ఎస్‌లోని ఏడుగురు సహచర వ్యోమగాములు శుభాంశు బృందానికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఆ సందర్భంగా పరస్పర కౌగిలింతలు, కరచాలనాలు ముగిసిన అనంతరం వాతావరణం ఉద్వేగపూరితంగా మారింది. 18 రోజుల పాటు కలిసి గడిపిన క్షణాలను అందరూ ఆనందంగా నెమరేసుకున్నారు. ముఖ్యంగా శుభాంశు రుచి చూపిన క్యారెట్, పెసరపప్పు హల్వాను ఎన్నటికీ మర్చిపోలేమని సహచరులు చెప్పుకొచ్చారు.

### జూన్ 25న శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర ప్రారంభం

శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర జూన్ 25, 2025న ప్రారంభమైంది. అమెరికాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా శుక్లా బృందం అంతరిక్షంలోకి వెళ్లింది. 28 గంటల ప్రయాణం తర్వాత



అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు. అక్కడ పైలట్ శుక్లా నేతృత్వంలోని గ్రూప్ మొత్తం 60 రకాల శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించింది. ఇందులో శుక్లా ఒక్కరే స్వయంగా 7 ప్రయోగాలు నిర్వహించారు.

### ఐఎస్ఎస్‌లో 60కి పైగా ప్రయోగాలు

శుభాంశు బృందం ఐఎస్ఎస్‌లో 18 రోజులు గడిపింది. ఆ క్రమంలో 60 కీలక ప్రయోగాలు చేపట్టింది. అంతరిక్షంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై శుక్లా అధ్యయనం చేశారు. మానవ జీర్ణవ్యవస్థ ఖగోళంలో ఎలా పని చేస్తుందనే అంశంపై భారత విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఒక వీడియోను ఆయన రూపొందించారు.

దాంతోపాటు నలుగురు వ్యోమగాముల బృందం తమ మానసిక స్థితిగతులపైనా ప్రయోగాలు చేసి చూసింది. ఆ క్రమంలో ఫ్లోటింగ్ వాటర్ బబుల్ తయారు చేసి అందులో గడిపింది. అది అద్భుతమైన అనుభవమని శుభాంశు గుర్తు చేసుకున్నారు. "ఐఎస్ఎస్‌లో ప్రతి క్షణాన్నీ పూర్తిగా ఆస్వాదించా. ముఖ్యంగా కిటికీ పక్కన కూచుని కిందకు చూడటాన్ని. బహుశా నా జీవితంలోకెల్లా అత్యంత అద్భుతమైన అనుభూతి అది" అని చెప్పారు. అంతరిక్షంలో వ్యవసాయం దిశగా కూడా వ్యోమగాములు పలు కీలక పరీక్షలు జరిపారు.

### 76 లక్షల మైళ్లు..288 భూ ప్రదక్షిణలు


శుభాంశు బృందం ఐఎస్ఎస్‌లో గడిపిన 18 రోజుల్లో భూమి చుట్టూ ఏకంగా 76 లక్షల మైళ్లకు పైగా ప్రయాణించింది. ఆ క్రమంలో 288 సార్లు భూప్రదక్షిణలు చేసింది.

### నవభారత శకమిది శుభాంశు భావోద్వేగం

భూమికి తిరుగు ప్రయాణమయ్యే ముందు శుభాంశు ఐఎస్ఎస్‌లో వీడ్కోలు ప్రసంగం చేశారు. 41 ఏళ్ల ముందు రాకేశ్ శర్మ రూపంలో తొలి భారతీయుడు అంతరిక్షంలో కాలు పెట్టిన క్షణాలను, అక్కడినుంచి భారత్ కనిపించిన తీరును వర్ణించిన వైనాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. "మా తిరుగు ప్రయాణం సందర్భంగా ఈ రోజు ఆకాశం నుంచి భారత్ ఎలా కనిపిస్తుందో చూడాలని మా బృందమంతా ఉత్సాహపడుతోంది. నేటి భారత్ ఘనమైన ఆకాంక్షల భారత్. నిర్భయ భారత్. సగర్వంగా తలెత్తుకుని సాగుతున్న భారత్. అందుకే నేడు కూడా నా దేశం మిగతా ప్రపంచమంతటి కంటే మిన్నగా (సారే జహా సే అచ్ఛా) కనిపిస్తోందని చెప్పగలను" అంటూ నాడు రాకేశ్ శర్మ చేసిన వ్యాఖ్యలను శుభాంశు పునరుద్ఘాటించారు. అక్కడి సహచరులపై శుభాంశు ఈ సందర్భంగా ప్రశంసల జల్లు కురిపించారు. "ఈ యాత్ర ఇంత అద్భుతంగా సాగుతుందని జూన్ 25న ఫాల్కన్%-%9 రాకెట్ ద్వారా అంతరిక్షానికి పయనమయ్యే క్షణాల్లో నేనస్సలు ఊహించలేదు! ఇదంతా ఇదుగో, ఇక్కడ నా వెనక నుంచున్న ఈ అద్భుతమైన వ్యక్తుల వల్లే సాధ్యమైంది. ఈ యాత్రను మా నలుగురికీ అత్యంత ప్రత్యేకమైనదిగా మార్చింది వీళ్లే. అంకితభావంతో కూడిన ఇలాంటి అద్భుతమైన వృత్తి నిపుణులతో కలిసి పని చేయడం నిజంగా మరచి పోలేని అనుభూతి" అంటూ హర్షం వెలిబుచ్చారు.

# కుయ్యో..మొర్రో అంటున్న కెనడా, బ్రెజిల్

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తునన విధానాలు ఇటు అమెరికన్లతోపాటు అటు ప్రపంచ దేశాలకు నచ్చడం లేదు. అమెరికా ఫస్ట్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. తీసుకుంటన్న నిర్ణయాలు వివాదాస్పదమవుతున్నాయి. వాణిజ్యం విషయం లో విధిస్తున్న టారిఫ్‌లతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపుతోంది. తమకు అనుకూలంగా లేని, తమ మాట వినని దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలు విధిస్తున్నారు. తాజాగా బ్రెజిల్, కెనడాపై టారిఫ్ మోత మోగించాడు. కెనడాపై 35 శాతం సుంకం, ఇతర వాణిజ్య భాగస్వాములపై 15-20 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ నిర్ణయం కెనడాతో వాణిజ్య ఒత్తిడిని పెంచింది. ఇక బ్రిక్స్ సమావేశం, ప్రత్యేక కూటమి నేపథ్యంలో బ్రెజిల్‌పైనా 50 శాతం సుంకాలు విధించారు. దీంతో బ్రెజిల్‌లో అమెరికాకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.డొనాల్డ్ ట్రంప్ కెనడా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 35 శాతం సుంకం విధించనున్నట్లు ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌లో ప్రకటించారు. ఇది ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ సుంకం గతంలో విధించిన 25 శాతం సుంకం కంటే అధికం. కెనడా ప్రతీకార సుంకాలు విధిస్తే ఈ రేటు మరింత పెరుగుతుందని ట్రంప్ హెచ్చరించారు. ఫెంటనిల్ డ్రగ్ దిగుమతులను నియంత్రించడంలో కెనడా విఫలమైందని, అమెరికా వాణిజ్య లోటును పెంచే వాణిజ్య విధానాలను అనుసరిస్తోందని ట్రంప్ ఆరోపించారు. ఈ సుంకం కెనడా ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనుంది. కెనడా ఎగుమతులలో 75 శాతం అమెరికాకు వెళ్తుంది. ట్రంప్ ఈ చర్య వాణిజ్య ఒప్పందాలను ఒత్తిడి చేయడానికి, ఫెంటనిల్ వంటి సమస్యలపై కెనడా నుంచి సహకారం రాబట్టడానికి ఒక వ్యూహంగా కనిపిస్తుంది.ఇక బ్రెజిల్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం సుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించారు. దీంతో సావో పాలోలోని పాలిస్టా అవెన్యూలో వేలాది మంది




నిరసనకారులు ట్రంప్ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ, నినాదాలతో ఆందోళనలు నిర్వహించారు. ట్రంప్ విధానాలను ప్రజల శత్రుత్వంగా అభివర్ణించిన నిరసనకారులు, బ్రెజిల్ మాజీ అధ్యక్షుడు బోల్సోనారో విచారణకు సంబంధించి ట్రంప్ టారిఫ్‌లను రాజకీయ ఒత్తిడిగా భావిస్తున్నారు. 50 శాతం సుంకం బ్రెజిల్ ఎగుమతులను, ముఖ్యంగా ఉక్కు, అల్యూమినియం, వ్యవసాయ ఉత్పత్తులను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ నిరసనలు ట్రంప్ వాణిజ్య విధానాలు కేవలం ఆర్థిక చర్యలు మాత్రమే కాక, రాజకీయ ఒత్తిడి సాధనంగా కూడా పనిచేస్తున్నాయని భావిస్తున్నారు.కెనడా ఇప్పటికే అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలను విధించింది. ట్రంప్ హెచ్చరికల ప్రకారం, కెనడా మరిన్ని సుంకాలు విధిస్తే, అమెరికా టారిఫ్‌లు మరింత పెరుగుతాయి. బ్రెజిల్ కూడా ప్రతీకార సుంకాలను పరిశీలిస్తోంది. ఇది గ్లోబల్ వాణిజ్యంలో అస్థిరతను పెంచనుంది. ఈ టారిఫ్‌లతో అమెరికా వినియోగదారులకు వస్తువుల ధరలు పెరగడం, ఆటోమొబైల్, ఉక్కు, అల్యూమినియం వంటి పరిశ్రమలపై ప్రభావం పడనుంది. ఇది వాణిజ్య యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది.గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో అనిశ్చితిని సృష్టిస్తుంది.

## రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు



**ఢిల్లీ:** భారత్ జోడోయాత్రలో నమోదైన కేసులో భాగంగా ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరైంది. భారత్ జోడోయాత్రలో ఇండియన్ ఆర్మీని కించపరిచే విధంగా రాహుల్ వ్యాఖ్యలు చేశారనే పరువు నష్టం కేసులో ఆయనక లక్నో కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీనిలోభాగంగా రూ. 20 వేల పూచీకత్తు, రెండు బాండ్లు సమర్పించారు రాహుల్ గాంధీ న్యాయవాదులు. ఈ కేసు తదుపరి విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది కోర్టు. 2022, డిసెంబర్ 16వ తేదీన భారత్ జోడో యాత్రలో భాగంగా భారత్ ఆర్మీ సైనికుల్ని రాహుల్ కించ పరిచారంటూ పరువు నష్టం కేసు దాఖలైంది. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ ఉదయ్ శంక్ శ్రీవాస్తవ తరఫను వివేక్ తివారీ అనే న్యాయవాది రాహుల్ వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. ఇండియన్ ఆర్మీని రాహల్ కించపరిచారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో భారత సైనికులను చైనా ఆర్మీ కొడుతున్నా భారత్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రాహుల్ జోడోయాత్రలో ప్రశ్నించారు. ఎల్‌వోసీ వెంబడి చైనా చర్యలకు భారత్ ఎందుకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని నిలదీశారు. ఈ వ్యాఖ్యలపైనే రాహుల్‌పై కేసు నమోదైంది. భారత్ ఆర్మీని కించపరిచారంటూ పరువు నష్టం కేసు దాఖలైంది. అదే సమయంలో దేశంలోని పలు చోట్ల రాహుల్ గాంధీపై ప్రత్యర్థి పార్టీలు రాజకీయ పిటిషన్లు దాఖలు చేశాయి. మరొకవైపు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై అభ్యంతరకర వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఈ జనవరిలో ఊరట లభించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సుప్రీంకోర్టు స్టే విధించింది. 2019లో లోక్‌సభ ఎన్నికల సమయంలో జార?ండ్‌లోని చైబాసా పట్టణంలో బహిరంగ సభలో రాహుల్ మాట్లాడుతూ అమిత్ షాపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన హంతకుడు అని మండిపడ్డారు. రాహుల్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకుడు నవీన్ ఝా 2019లో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఆమెది ఆత్మహత్య కాదు..

## భాజపా వ్యవస్థ చేసిన హత్య

**ఇంటర్నెట్‌డెస్క్:** లెక్చరర్ వేధింపులు భరించలేక కాలేజీ ప్రాంగణంలో నిప్పంటించుకొన్న యువతి మూడు రోజులు మృత్యువుతో పోరాడి మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది ఆత్మహత్య కాదు.. వ్యవస్థీకృత హత్య అని భాజపాపై మండిపడ్డారు. బాధితురాలిని



రక్షించడంలో ఒడిశాలోని భాజపా ప్రభుత్వం విఫలమైందంటూ రాహుల్ మంగళవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'ఒడిశాలో న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుక వినిపించింది. అందుకు, ఆమెకు న్యాయం చేయడానికి బదులు.. బెదిరించి, హింసించారు. పదేపదే అవమానించారు. ఎప్పటిలాగే భాజపా వ్యవస్థ నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. ఒక అమాయకురాలైన విద్యార్థిని తనకు తాను నిప్పంటించుకునేలా చేసింది. ఇది ఆత్మహత్య కాదు.. వ్యవస్థీకృత హత్య. మోదీజీ ఒడిశా లేదా మణిపుర్‌లో అయినా.. దేశంలో కుమార్తెలు కాలిపోతున్నారు, ప్రాణాలు కోల్పోతున్నారు. మీరు ఇంకా మౌనంగానే ఉంటారా?. దేశానికి మీ మౌనం అవసరం లేదు. వీటన్నింటికీ సమాధానాలు కావాలి. భారతదేశ మహిళలకు భద్రత, న్యాయం కావాలి' అని రాహుల్ రాసుకొచ్చారు. బాలేశ్వర్‌లోని ఫకీర్ మోహన్ కాలేజీలో ఇంటిగ్రేటెడ్ బీఈడీ రెండో సంవత్సరం చదువుతున్న బాధిత విద్యార్థిని విభాగాధిపతి సమీర్‌సాహు కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. తన మాట వినకుంటే భవిష్యత్తు నాశనం చేస్తానని బెదిరించసాగాడు. ఇవి భరించలేని ఆ విద్యార్థిని జూన్ 30న కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికీ ఎలాంటి పురోగతి కన్పించలేదు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన బాధిత విద్యార్థిని కాలేజీ క్యాంపస్‌లోనే నిరసన చేపట్టింది. ఈక్రమంలోనే జూన్ 12న ఒక్కసారిగా ప్రిన్సిపల్ కార్యాలయానికి పరుగెత్తిన ఆమె.. అక్కడే ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. తోటి విద్యార్థులు ఆమెను రక్షించే ప్రయత్నం చేశారు. అనంతరం బాధితురాలిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా సోమవారం అర్ధరాత్రి ప్రాణాలు కోల్పోయింది.

## వారి ఆదేశాలతోనే ఉగ్రదాడి..



**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి పాకిస్తాన్‌కు చెందిన రాజకీయ నేతలు, సైనిక అధికారుల ఆదేశాల మేరకే జరిగిందని, ఇది పాక్ ఐఎస్ఐ, ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ)చేసిన కుట్ర అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. కాగా ఈ ఉగ్రదాడి అనంతరం మే 7న పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత్ 'ఆపరేషన్ సింధూర్'పేరుతో ప్రతీకార దాడులు చేపట్టింది. పహల్గామ్ దాడికి విదేశీ ఉగ్రవాదులను మాత్రమే మోహరించాలని, పూర్తి గోప్యతను పాటించాలని, కశ్మీరీ ఉగ్రవాదులను తీసుకోవద్దని ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ .. లష్కర్ కమాండర్ సాజిద్ జట్‌కు నిర్దిష్ట ఆదేశాలు ఇచ్చిందని భద్రతా వర్గాలు తెలిపాయి. కొంతకాలంగా జమ్మూకశ్మీర్ ఉంటున్న విదేశీ ఉగ్రవాదుల ప్రమేయంతో ఈ దాడులకు పాల్పడాలని కూడా వారు సూచించారని సమాచారం. స్థానిక ఉగ్రవాదులు ఈ ఘటనలో పాల్గొనలేదని ఒక సీనియర్ అధికారి టైమ్స్ ఆఫ్ ఇండియాకు తెలిపారు. నిషేధిత లష్కరే తోయిబా సంస్థకు ప్రాక్సీ గ్రూప్ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ పహల్గామ్ దాడికి బాధ్యత వహించింది. దాడి చేసిన ఇద్దరూ పాకిస్తాన్ జాతీయులుగా భద్రతా దళాలు గుర్తించాయి. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారనే ఆరోపణలతో ఇద్దరు స్థానికులను అరెస్ట్ చేశారు. మే 7న 'ఆపరేషన్ సిందూర్'తో భారత్ ఈ ఉగ్ర దాడికి ప్రతిస్పందించింది. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై బాంబు దాడులు చేసి, వందమంది ఉగ్రవాదులను అంతమొందించింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.